

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

మంగళవారం 23-5-2025 పేజీలు: 24


## కనకమహాలక్ష్మి దేవస్థానంలో


## శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం



● తొలిరోజు స్వర్ణ కవచ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

(విశాఖపట్నం, మేజర్‌న్యూస్)

కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం అయ్యాయి. (తరువాయి 2వ పేజీలో)



# ఐటీ సంస్కరణలతో రాష్ట్రాభివృద్ధి

2వ పేజీలో

## 28వ జాతీయ ఈ-గవర్నెన్సు సదస్సులో సీఎం చంద్రబాబునాయుడు


➤ 28 వ జాతీయ ఈ-గవర్నెన్సు సదస్సులో ముఖ్య అతిథిగా సీఎం ➤ ఈ - గవర్నెన్సు అంశాలతో పాలన లో చాలా మార్పులు వచ్చాయి ➤ కమ్యూనికేషన్ సంస్కరణల ద్వారా ప్రజా జీవనంలోనూ విప్లవాత్మక మార్పులు ➤ జాతీయ అభివృద్ధిలో ఏపీ కూడా భాగస్వామి ➤ వచ్చే 10 ఏళ్లు మన దేశానికి అత్యంత కీలకం ➤ వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ నినాదం తో ఏపీ




## గాజువాక లో గోయాజ్

## సిల్వర్ జ్యువెలరీ స్టోర్ ప్రారంభం..





● హీరోయిన్ మిరాయ్ రీతికా నాయక్,ప్రియాంక చేతుల మీదగా ప్రారంభం

● గాజువాక లో సందడి చేసిన స్టార్ హీరోయిన్ మిరాయ్ రీతికా నాయక్

2వ పేజీలో


# రోడ్డున పడ్డ బతుకులు





➪ వ్యాపారుల జీవితాలను రోడ్కెక్కిడ్చిన అధికారులు ➪ ఫుట్ పాత్ తొలగింపులో రాజకీయాల ప్రమేయం ➪ అధికారుల ఏకపక్ష నిర్ణయం పై విమర్శలు ➪ జీవీఎంసీ తీరుపై ఎమ్మెల్యే అసహనం ➪ ఎన్నో కుటుంబాల పై కక్షసాధింపు..! ➪ బాధితుల కు తోడుగా నిలిచిన వామపక్షాలు, ప్రతిపక్షాలు ➪ మా బతుకులు అదుకోవలంటూ ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి

6వ పేజీలో

# ప్రజల నుండి చాలా నేర్చుకోవాలి

## - ఎం. పి. భరత్



విశాఖ సిటీ, సెప్టెంబరు 22, మేజర్ న్యూస్: ప్రజల నుండి చాలా నేర్చుకోవాల్సి ఉందని విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం సభ్యులు శ్రీ భరత్ పేర్కొన్నారు. విశాఖ నావోటల్‌లో

(తరువాయి 2వ పేజీలో)

## కనకమహాలక్ష్మి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

ఉత్సవాల తొలిరోజు కనక మహా లక్ష్మీ అమ్మవారు స్వర్ణ కవచ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి పట్టు చీరలను లక్కీ షాపింగ్ మాల్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వారు అందజేశారు. నగరానికి చెందిన కిరణ్ కుమార్ కుటుంబ సభ్యులు 45 వేల రూపాయులు చెల్లించి స్వర్ణ పుష్పార్చన ప్రత్యేక పూజను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యల భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. కాగా ఉత్సవాల్లో భాగంగా కనక మహాలక్ష్మి అమ్మవారు బుధవారం ఆదిలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తారని ఆలయవర్గాలు తెలిపాయి.

## ప్రజల నుండి చాలా నేర్చుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం ప్రారంభమైన ఈ గవర్నెన్స్ సదస్సులో భరత్ పాల్గొని ఉపన్యశించారు. ప్రజా జీవితంలోకి వచ్చిన తర్వాత ప్రజల నుండి అనేక అర్జీలు, వినతులు వస్తున్నాయని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించడం ప్రజాప్రతినిధిగా తన ప్రధాన బాధ్యతగా భావిస్తున్నానని ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్ సాంకేతికతలో ఎల్లప్పుడూ ముందంజలో ఉండేలా కృషి చేస్తున్నామని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. ప్రజల దగ్గర నుంచి ఆలోచనలు, పద్ధతులు మంచివి ఉంటే వాటిని స్వీకరించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని, అలాగే దేశంలో ఎక్కడ మంచి సాంకేతిక పరిజ్ఞానం ఉన్నా దాన్ని రాష్ట్రంలో అమలు చేయడానికి ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. గ్రీవెన్స్ పరిష్కారం కోసం కొత్త ప్రణాళికలు రూపొందించడం, సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి కొత్త ఇన్నోవేషన్లు తీసుకురావడం చాలా అవసరమని ఎంపీ అన్నారు. ఈ దిశగా నిరంతరం కొత్త మార్గాలను అన్వేషించేందుకు కృషి చేస్తామని చెప్పారు. సాంకేతికతను వినియోగించి ప్రజలకు సేవలను చేరవేయడంలో ఆంధ్రప్రదేశ్ ఎప్పటికప్పుడు ముందే ఉందని, గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ప్రారంభించిన ఈ-సేవ, మీ-సేవ పద్ధతుల ద్వారా పౌరసేవలను ప్రజల గడప దాకా చేర్చిన విషయాన్ని ఎంపీ గుర్తు చేశారు.

## డిజిటల్ ఇండియా పరివర్తన కొనసాగుతుంది

**విశాఖ సిటీ, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** డిజిటల్ ఇండియా దార్శనికత కింద భారతదేశం యొక్క అద్భుతమైన డిజిటల్ పరివర్తన కొనసాగుతుందని భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి మరియు నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్ పేర్కొన్నారు. విశాఖపట్నం నోవాటెల్ లో సోమవారం జరిగిన 28వ జాతీయ ఈ-గవర్నెన్స్ కాన్ఫరెన్స్ 2025లో అయన మాట్లాడారు. గత దశాబ్దంలో, ఆధార్-ఆధారిత ప్లాట్‌ఫారమ్‌లు, యు పి ఐ డిజిలాకర్, ఈ-ఆఫీస్ వంటి చొరవలు ప్రభుత్వ సేవలకు కచ్చితమైన గమ్యాన్ని నిర్ధారించాయని ఆయన పేర్కొన్నారు. ఈ చర్యలు పారదర్శకత మరియు సామర్థ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, ప్రతి పౌరుడికి పాలనను దగ్గర చేశాయి, సుపరిపాలన కలను నెరవేర్చాయి" అని ఆయన అన్నారు. పాలన కోసం డిజిటల్ టెక్నాలజీలను స్వీకరించడంలో ఆంధ్రప్రదేశ్ ఒక నాయకుడిగా ట్రెండ్‌సెట్టర్‌గా ఉందని సింగ్ పేర్కొన్నారు. సుపరిపాలన కోసం ఆవిష్కరణలను ఎలా ఉపయోగించుకోవచ్చో రాష్ట్రం నిరంతరం ప్రదర్శించింది. ఇ-ఆఫీస్ కోసం అభివృద్ధి చేయబడిన మొబైల్ యాప్ పాలనను వేగవంతం చేస్తుందన్నారు. ఈ మొబైల్ యాప్ త్వరలో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు విస్తరించబడుతుంది. భారతదేశం అంతటా అధికారులు ఎప్పుడైనా, ఎక్కడైనా మరింత సమర్థవంతంగా పని చేయడానికి వీలు కల్పిస్తుందన్నారు. ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతకు ముఖ్యం అని వ్యాఖ్యానించారు. ఇ-గవర్నెన్స్‌లో తదుపరి పెద్ద ముందడుగు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో మరింత శక్తిని పొందుతుందని సింగ్ అన్నారు. ఫిబ్రవరి 2026లో, భారతదేశం ప్రజలు మరియు గ్రహం కోసం ఎఐ పాత్రను ప్రదర్శించడానికి ఒక ప్రపంచ సమావేశం ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్'లిని నిర్వహిస్తుందని ఆయన ప్రకటించారు. సాంకేతికతలతో, భారతదేశం సమ్మిళిత, సమర్థవంతమైన పరివర్తన కలిగించే ఇ-గవర్నెన్స్ వ్యవస్థలను నిర్మించడం కొనసాగిస్తుంది అన్నారు.

### గాజువాక లో గోయాజ్

# సిల్వర్ జ్యువెలరీ స్టోర్ ప్రారంభం..

(విశాఖపట్నం : మేజర్ న్యూస్)

భారతదేశంలోనే అతిపెద్ద లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ స్టోర్ గోయాజ్ గాజువాకలో 16 వ బ్రాంచ్ ను స్టార్ హీరోయిన్ మిరాయ్ రీతికా నాయక్,వ్యవస్థాపకులు ప్రియాంక చేతుల మీద గా సోమవారం ఉదయం ప్రారంభించారు.ఈ సందర్భంగా హీరోయిన్ రీతికా నాయక్ మాట్లాడుతూ ఇక్కడ అద్భుతమైన కలెక్షన్స్ చాలా అందంగా ఉన్నాయి. నాకు ఎంతగానో నచ్చాయి. సిల్వర్ జ్యువెలరీ కేటగిరీలో కొత్త నిర్వచనాన్ని సృష్టిస్తున్న గోయాజ్ లో ఆభరణాలు ప్రజలు కు మెచ్చువచేస్తాయని ఆమె అన్నారు.వేగంగా దక్షిణ భారతదేశ వ్యాప్తంగా విస్తరిస్తోంది.ఇపుడు మన గాజువాక కూడా వచ్చింది జ్యువెలరీ కలెక్షన్స్ లో గోయాజ్ ప్రత్యేకమని తెలిపారు.గోయాజ్ అదినేత ప్రియాంక మాట్లాడుతూ ఈ స్టోర్ విలాసవంతమైన సిల్వర్ జ్యువెలరీ షాపింగ్ అనుభవాన్ని అందిస్తుంది. విస్తృతమైన, అద్భుతమైన కలెక్షన్లతో ఇది ఒక ప్రత్యేకమైన షాపింగ్ అనుభవం ఇస్తుంది అని వివాహా, వివిధ పండగలకు అన్ని సందర్భాలకు ఒకే చోట ఆభరణాలు అందుబాటులో ఉండడం తో పాటు దసరా సందర్భంగా తమ స్టోరీ ప్రారంభించి ప్రత్యేకమైన ఆఫర్స్ కూడా ప్రకటిస్తున్నాము అని తెలిపారు.ఈ ఆఫర్లు సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 5 వరకు అందుబాటులో ఉంటాయి: రూ. 1,00,000 విలువైన



సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే - రూ. 50,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ (ఎంపిక చేసిన డిజైన్స్) ఉచితం రూ. 50,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే - రూ. 25,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ (ఎంపిక చేసిన డిజైన్స్) ఉచితం, రూ. 25,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే - రూ. 12,500 విలువైన సిల్వర్ జ్యువెలరీ (ఎంపిక చేసిన డిజైన్స్) ఉచితమని తెలిపారు. గోయాజ్ ను అనుభవించడానికి సిద్ధంగా ఉండండి, భారతదేశంలోనే అతిపెద్ద సిల్వర్ జ్యువెలరీ బ్రాండ్‌ను అనుభవించడానికి సిద్ధంగా ఉండండి అని పసిడి ప్రియులకు చెప్పారు.

# ఐటీ సంస్కరణల వల్ల రాష్ట్ర అభివృద్ధి..!

- ఈ - ఫైల్స్ ఈ - కేబినెట్, లాంటి వాటితో వేగంగా నిర్ణయాలు
- రాష్ట్రంలో 751 పౌర సేవలు వాట్సాప్ ద్వారా ప్రజలకు అందుబాటులో

: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

(మేజర్ న్యూస్ : ప్రత్యేక ప్రతినిధి)

ఐటీ సంస్కరణల వల్ల విస్తృత ప్రయోజనాలు అందిపుచ్చుకో గలుగుతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.విశాఖలోని నోవోటెల్ హెూటల్ లో నిర్వహించిన 28 వ జాతీయ ఈ-గవర్నెన్సు సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనికేషన్ సంస్కరణల ద్వారా ప్రజా జీవనంలోనూ విప్లవాత్మక మార్పులు వచ్చాయని చెప్పారు. ఈ అభివృద్దిలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అంతా భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.వచ్చే 10 ఏళ్లు మన దేశానికి అత్యంత కీలకం అని భావిస్తున్నానని వెల్లడించారు. జాతీయ అభివృద్ధిలో ఏపీ కూడా భాగస్వామి అవుతుందన్నారు.ఏపీ లో క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టు ప్రారంభించామన్నారు.ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థల తో కలిసి క్వాంటమ్ కంప్యూటర్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.ఏపీలో టెక్నాలజీ పరంగా స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎలక్ట్రానిక్ సిటీ,మెడ్ టెక్ పార్కులు ఉన్నాయన్నారు. సర్వీసులు, ఉద్యోగాలు, ఉత్పాదన అంశాలు వేగంగా మారుతున్నాయన్నారు.వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ నినాదం తో ఏపీ ముందుకు వెళ్తోందన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా నూతన పారిశ్రామిక వేత్తలను, ఆవిష్కరణ లను ప్రోత్సహిస్తామని వెల్లడించారు. ఐటీ, ఈ - గవర్నెన్సు అంశాలతో పాలన లో చాలా మార్పులు వచ్చాయన్నారు. ఈ సేవ, మీసేవ ల ద్వారా పౌర సేవలను ప్రజల దగ్గరకు తీసుకెళ్లామని అన్నారు.ఈ - ఫైల్స్ ఈ - కేబినెట్, లాంటి వాటితో వేగంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందన్నారు. ఈ అంశాల్లో సైబర్ సెక్యూరిటీ అనేది చాలా ముఖ్యమైన అంశమని అన్నారు.పాలనా ట్రాన్స్ఫర్మేషన్ ప్రతీ ఒక్కరూ అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. టెక్నాలజీ తో వైద్య సేవలను అనుసంధానించేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. సంజీవని పేరిట డిజిటల్ హెల్త్ రికార్డులను తయారు చేస్తున్నామని చెప్పారు. బిల్ గేట్స్ ఫౌండేషన్ తో కలిసి ఈ ప్రాజెక్టును చేపట్టామని అన్నారు. త్వరలోనే దేశ వ్యాప్తంగా అమలుకు ఈ టెక్నాలజీ నీ అందిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం సర్వీసులు, ఉద్యోగాలు, ఉత్పాదన అంశాలు వేగంగా మారుతున్నాయని తెలిపారు.సాంకేతికత వల్ల పొరుగు రాష్ట్రాల తోనూ పోటీ పెరిగిందన్నారు. రాష్ట్రంలో 751 పౌర సేవలు వాట్సాప్ ద్వారా మన మిత్ర పేరిట అందిస్తున్నామని చెప్పారు.గతంలో నాలెడ్జి ఎకానమీ ద్వారా తెలుగు ప్రజలు ప్రపంచ వ్యాప్తంగా ఐటీ రంగంలో రాణిస్తున్నారని వెల్లడించారు. ప్రధాని స్వదేశీ ఉత్పత్తుల పై దృష్టి పెట్టాలని పిలుపు ఇచ్చారు.దానికి అనుగుణంగా మన దేశంలోని ఉత్పత్తులు గ్లోబల్ బ్రాండ్స్ గా మారాలన్నారు.ఇక భవిష్యత్ అంతా డేటా టెక్నాలజీ ఆధారంగానే నడుస్తుందన్నారు. ఈజ్ ఆఫ్ లివింగ్ విధానం ప్రజలకు చేరువ చేయాలని తెలిపారు.ప్రస్తుతం యాప్ ల ద్వారా వచ్చే ఆర్థిక ప్రయోజనాలు విదేశాలకు వెళ్తున్నాయన్నారు. గతంలో బిజినెస్ ఔట్ సోర్సింగ్ విధానం ద్వారా మన యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాయని చెప్పారు.ప్రస్తుతం సెమీకండక్టర్ పరిశ్రమ పై దృష్టి సారించాల్సిన సమయం వచ్చిందన్నారు. సెమీ కండక్టర్ పరిశ్రమను ఏపీకి కేటాయించిన ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలియ చేస్తున్నట్లు చెప్పారు.

# పేదల బడ్డీలు తొలగింపు పై వాసుపల్లి ఆగ్రహం..

- పేదల పొట్ట కొట్టడమేనా.. కూటమి ప్రభుత్వ అభివృద్ధి?
- సంక్షేమం ఇవ్వలేరు.. అభివృద్ధి చేతకాదు!
- పేదలకు న్యాయం చేయాలంటూ దక్షిణ వైసిపి ధర్నా..

**విశాఖపట్నం, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** విశాఖ నగరంలో చిరు వ్యాపారుల కడుపు కొడుతూ జీవీఎంసీ చేపట్టిన తోపుడు బండ్లు, బడ్డీలు తొలగింపు పై దక్షిణ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవీఎంసీ ప్రాంతంలో దక్షిణ వైసీపీ శ్రేణులతో కలిసి సోమవారం ఆపరేషన్ స్టమక్ పేరుతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ జీవీఎంసీ అధికారులు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా తొలగించడం దుర్మార్గమన్నారు. నమ్మి ఓటు వేసి గెలిపించినందుకు చంద్రబాబు పవన్ కళ్యాణ్ పేదల కడుపు కొడుతున్నారని మండిపడ్డారు. పరిపాలన చేతకాకపోతే గద్దె దిగిపోవాలన్నారు. ఎన్నికల ముందు ప్రశ్నిస్తామంటూ ప్రసంగాలతో ఊగిపోయిన పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం పదవి పొంది సినిమాలకు మొగ్గు చూపిస్తున్నాడని వాసుపల్లి ఎద్దేవా చేశారు. 40 ఏళ్ల రాజకీయ ఇండస్ట్రీ అబద్దాల



చంద్రబాబు ముందు నుండి పేదలు అట్టడుగు కులాలు వారు అంటే చిన్న చూపేనని వాసుపల్లి అన్నారు. కూటమి ప్రభుత్వం తక్షణమే పేదల పొట్ట కొట్టే బడ్డీలు తొలగింపులు ఆపకపోతే వారికి అండగా వైసిపి పోరాటం చేయడానికి సిద్ధమని వాసుపల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# వీఎం గోదాముల వద్ద అప్రమత్తంగా ఉండాలి



**–కలెక్టర్ విజయకృష్ణన్**

**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సోమవారం ఉదయం నెలవారీ తనిఖీ లో భాగంగా జిల్లా ఎస్.పి. కార్యాలయం ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోదాములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు అనకాపల్లి ఆర్డీవో షేక్ అయిషా, డిఆర్ఓ వై. సత్యనారాయణరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. తనిఖీ సమయంలో కలెక్టర్ గోదాముల వద్ద భద్రతా పరిస్థితులను పరిశీలించి, సీసీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వారానికి అమర్చిన సీళ్లను పరిశీలించారు. అనంతరం విజిటింగ్ రిజిస్టర్‌లో సంతకం చేసి, సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలక్టరేట్ పరిపాలనాధికారి విజయ్ కుమార్, జిల్లా ఎన్నికల విభాగం సిబ్బంది, తెలుగుదేశం, వైసీపీ, కాంగ్రెస్, ఆప్, సిపిఎం పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు

# సెంటినరీ బాప్టిస్ట్ చర్చి ఆర్ధిక వ్యవహారాల్లో అవకతకలు ప్రశ్నించిన వారిపై హత్యాయత్నం

**– ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో ఆర్డీవోకు ఫిర్యాదు**



**నర్సీపట్నం, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో ఉడతపల్లి జానకిరామ్ ( జాన్ )నర్సీపట్నం ఆర్డీవో వివి.రమణకు ఫిర్యాదు చేశారు. నర్సీపట్నంలో ప్రసిద్ధి చెందిన సెంటినరీ బాప్టిస్ట్ చర్చికి సంబంధించిన ఆర్ధిక వ్యవహారాల్లో అవకతవకలు జరుగుతున్నాయని విచారణ జరపాలని పిటిషనర్ ఉడతపల్లి జానకిరామ్ (జాన్) ఫిర్యాదు చేశారు. ఆదివారం చర్చిలో జనరల్ బాడీ నిర్వహిస్తుండగా చర్చిలో భక్తులు సమర్పిస్తున్న కానుకలు. కోర్టు కేసుల్లో ఉన్న స్థలాలు అవతల వ్యక్తులతో కుమ్మక్కై దేవాలయానికి సంబంధించిన కానుకలు సొమ్ము దుర్వినియోగం చేస్తున్నారని ప్రశ్నించగా సెంటినరీ బాప్టిస్ట్ చర్చి అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న నవీన్ కుమార్ (బబ్బు) నెల్లూరు నిచ్చల్ రాజన్. కే రంజిత్ కుమార్. చొప్ప రోహిణి రోజ్.( జాజి) నెల్లూరి క్లారా దయాన(షైనీ) అనేవారు మూకుమ్మడిగా నాపై హత్యాయత్నం చేశారు. తరచుగా చర్చ్ లో జరుగుతున్న అక్రమాలు అవినీతి ఏకచత్రాధిపత్యం నియంత వ్యవహారం ప్రశ్నిస్తుండడంతో నన్ను ఎలాగైనా చంపాలనే ఉద్దేశంతో దాడి చేశారని వీరి పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు. ఆర్డిఓ. పట్టణ పోలీస్ స్టేషన్లోని ఫిర్యాదు చేశామని జానకిరామ్ (జాన్ ) విలేకరులకు తెలిపారు. గతంలో అప్పటి పోలీసు వారు వీరిపై చర్యల్లో భాగంగా అప్పటి ట్రెజరర్ పిల్లి దేవానంద్ పది సంవత్సరాల నుండి చర్చి అభివృద్ధి కొరకు భక్తులు సమర్పిస్తున్న చర్చి ప్రజాధనాన్ని 2 కోట్లకు పైగా తన ఇంటికి తీసుకెళ్లి చర్చి పేరున ఉన్న అకౌంట్లో వేయకుండా ఈ మొత్తం సొమ్ము తో రకరకాల వ్యాపారాలు నిర్వహించి చర్చికి నష్టం కలిగించారని తెలిపారు. సెంటినరీ బాప్టిస్ట్ చర్చి పెద్దలుగా చెప్పుకుంటున్న వారు సంఘానికి వచ్చే కానుకలను దుర్వినియోగపరుస్తున్నారని గత సంవత్సరం అప్పటీ ట్రెజరర్ పిల్లి దేవానంద్ ఎటువంటి రికార్డులు మెంటల చేయకుండా ఇంటి దగ్గరే 10 సంవత్సరాలు ఉంచుకొని ప్రజలు సమర్పించిన కానుకలను దుర్వినియోగం చేశారని ఫిర్యాదు చేయగా పోలీసుల సమక్షంలో కేవలం రూ.55 లక్షలు మాత్రమే జమా చేశారన్నారు. మిగతా సొమ్ము ఒక కోటి 95 లక్షలు ఇంకా వేయాల్సి ఉండగా సంఘ పెద్దలుగా చెప్పుకుంటున్న వారందరూ కుమ్మక్కై భక్తులు సమర్పించిన కానుకలు బ్యాంకులో జమ చేయలేదని ఫిర్యాదు చేశారు. చర్చికి భక్తుల సమర్పిస్తున్న కానుకలు కు ఎలాంటి ఆడిట్. జవాబుదారి గానీ, లెక్కలు గానీ, బిల్లులు గానీ ఓచర్లు. తీర్మానాలు లేకుండా ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. నవీన్ కుమార్ కుటుంబ సభ్యులు పదిమందితో కలిసి నిర్ణయాలు తీసుకోవడం తప్ప సంఘానికి ఇంత వరకు వివరాలు తెలియజేయలేదన్నారు. ఇందులో భాగంగా పదేళ్లుగా నిర్వహిస్తున్న సండే స్కూల్, యూత్ కానుకలు, విబిఎస్ కానుకలు, లక్కీ డిప్ కానుకలు. చిన్నపిల్లలు మొదలుకొని వృద్ధులు వరకు అనేక కార్యక్రమాలు ద్వారా వసూలు చేస్తున్న డబ్బును సంఘ పెద్దలుగా చెప్పుకుంటున్న వ్యక్తులు నెల్లూరు రాజా నవీన్ కుమార్ ( బబ్బు ) సండే స్కూల్ టీచర్ గా వ్యవహరిస్తూ పిల్లల సొమ్ము కాజేస్తున్న వయోల లిలియన్ గవర్నమెంట్ టీచర్. ఎటువంటి రికార్డులు మైంటైన్ చేయకుండా అడ్డగోలుగా దేవుడు పేరు చెప్పి కానుకలు తస్కరిస్తున్నారని అన్నారు. కానుకులకు సంబంధించి రికార్డులన్నీ కూడా 450మంది సంఘ సభ్యులకు పూర్తి స్థాయిలో లెక్కలు అప్పగించి ఈ సొమ్మును కూడా చర్చి అకౌంట్లో జమ చేయించాలని కోరారు. తనపై దాడి చేసి గాయపరిచిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని. ఈ సంఘటనపై నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని చర్చిలో జరుగుతున్న ఆర్థిక అవకతవకలపై పూర్తిస్థాయి రెవెన్యూ విచారణ. పోలీస్ విచారణ జరిపి, తన ప్రాణాలకు రక్షణ కల్పించాలని పిటిషనర్ కోరారు.

# కొత్త సీసాలో పాత సార సామెత



**– గుర్తుకు తెస్తున్న స్వస్థనారి వైద్య శిబిరాలు**

**రావికమతం, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి పుట్టిన రోజు సందర్భంగా ఈనెల 17న అట్టహాసంగా ప్రారంభించిన స్వస్థనారి – స్వశక్తి పరివార్ వైద్య శిబిరాలు కొత్త సీసాలో పాత సారా సామెతను గుర్తుకు తెస్తున్నాయి. మహిళల ఆరోగ్యం లక్ష్యంగా ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు అన్ని సచివాలయ పరిధిలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. ఈ మేరకు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద షామియానాల మధ్య ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయితే వివిధ సందర్భాలలో ఆరోగ్య కేంద్రం ద్వారా నిర్వహించే వైద్య శిబిరాలు, 104 వాహనంద్వారా నిర్వహించే ఫ్యామిలీ ఫిజీషియన్ శిబిరాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు నిర్వహించే వైద్య శిబిరాలు మాదిరిగానే గడచిన ఐదు రోజులుగా స్వచ్ఛనారి వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయి. వీటిలో ఎటువంటి అదనపు వైద్య సౌకర్యాలు కల్పించలేదు. నిత్యం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉండే వైద్య సిబ్బంది, వీటిలో కూడా దర్శనమిస్తున్నారు. ఆరోగ్య కేంద్రంనికి సరఫరా అయ్యే మందులే ఈ శిబిరాలలో దర్శనమిస్తున్నాయి. దీంతో స్వస్థనారి స్వశక్తి పరివార్ కార్యక్రమంలో కొత్త ఏమిటని రోగులు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు.

# ఫార్మా పరిశ్రమల్లో అక్రమ మట్టి వ్యాపారం

**– కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి**



**పరవాడ, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** పరవాడ ఫార్మసిటీలో మట్టి వ్యాపారం అక్రమంగా సాగుతుంది. మందుల కంపెనీలలో సాగుతున్న మట్టి వ్యాపారం పరిశ్రమ ముఖ్య ప్రతినిధులకు సిరులు కురిపిస్తుండగా, మైనింగ్ ద్వారా ప్రభుత్వానికి రావలసిన కోట్లాది రూపాయల ఆదాయానికి గండి పడుతుంది. ఫార్మాసిటీ డెవలపర్ రామ్ కి సహా పలు ఫార్మా పరిశ్రమల కు కేటాయించిన స్థలాల్లో అక్రమ గ్రావెల్ అమ్మకాలు బహిరంగంగానే సాగుతున్నాయి. ఫార్మా పరిశ్రమలు లాభాల బాట పట్టడంతో వాటిని మరింతగా విస్తరణ పనులు చేపడుతున్నారు. పరిశ్రమల విస్తరణలో కీలక పాత్ర పోషించే మానవ వనరులు విభాగం, యాజమాన్య ప్రతినిధిలకు లాభం గా మారుతున్నాయి. అక్రమ గ్రావెల్ అమ్మకాల కారణంగా పరిశ్రమల యాజమాన్యానికి ఇటు ప్రభుత్వం నష్టపోతున్నాయి. ఇప్పటికే పరిశ్రమలో అనేక పనులు అంటూ కొందరు యాజమాన్య ప్రతినిధులు బినామీలతో చేపడుతూ యాజమాన్యాల కనులుగప్పి కాసులు వెనకేస్తున్నారు. పరిశ్రమల విస్తరణలో మట్టిని కూడా నగదు గా మార్చేస్తున్న హెచ్ ఆర్ మేనేజర్లు ఎందరో ఇక్కడ ఉన్నారు. పునాదుల్లో వేలాది క్యూబిక్ మీటర్ల గ్రావెల్ బయటపడుతుంది. ఈ గ్రావెల్ ను వేరేచోటకు తరలించాలని యాజమాన్యాలతో నమ్మబలికి అక్రమ గ్రావెల్ తరలింపు దందా మాఫియాతో హెచ్ఆర్ లు బంధం ఏర్పరచుకుంటున్నారు. ఒక్కో లారీ 3 నుంచి 6000 రూపాయలు పలుకుతుంది. ఫార్మా పరిశ్రమల్లో బయటపడుతున్న మట్టిని లోతట్టు ప్రాంతాల ప్లాట్లు లెవెలింగ్ కి వినియోగిస్తూ కోట్లు కొట్టేస్తున్నారు. అయితే అక్రమ మినరల్ ట్రాన్స్పోర్ట్ను అడ్డుకోవలసిన మైనింగ్ డిపార్ట్మెంట్ పట్టించుకోవడం లేదు. దీంతో మైనింగ్ అధికారులు చేతులు ముడుచుకొని, ముద్దు నిద్ర నటిస్తూ కూర్చుంటున్నారు. ఇది కాస్త మందుల కంపెనీలలో మట్టి ఆదాయానికి వేదిక అవుతుంది. మందుల కంపెనీలలో హెచ్ఆర్ మేనేజర్ల ముసుగులో నిర్వహించే మట్టి మాఫియా దందా ప్రభుత్వ ప్రైవేట్ ఆదాయాలకు భారీగా గండి కొడుతుంది. తక్షణమే మైనింగ్ శాఖ అధికారులు పరవాడ ఫార్మసిటీలో అక్రమ మినరల్ రవాణాపై చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. గతంలో మైనింగ్ శాఖకు బకాయి ఉన్న డిఫాల్టర్లు సైతం కొండలను కొల్లగొడుతూ, పచ్చదనానికి చిచ్చు పెడుతూ మందుల కంపెనీల పేరుతో మట్టి మాఫియాగా మారి హెచ్ ఆర్ మేనేజర్లతో చేతులు కలిపి మట్టి వ్యాపారానికి తెర లేపుతున్నారు. పరవాడ ఫార్మాసిటీలో మట్టి మాఫియాకు చెక్ పెట్టాలని పలువురు కోరుతున్నారు.

# నర్సీపట్నం మార్కెట్ యార్డ్ అభివృద్ధి, బూసార పరీక్షా కేంద్రం పునఃప్రారంభంపై స్పీకర్ సమీక్ష

**నర్సీపట్నం, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ సోమవారం అమరావతి లో అసెంబ్లీ స్పీకర్ కార్యాలయంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నర్సీపట్నం మార్కెట్ యార్డ్‌లో 95 లక్షల రూపాయల వ్యయంతో రైతు బజారు ఆధునికీకరణ, కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్సులు, 43 లక్షల రూపాయలతో గోదాములు మరియు షాపుల నిర్మాణం వంటి అంశాలపై వ్యవసాయ శాఖా కార్యదర్శి రాజశేఖర్, వ్యవసాయ శాఖ మంత్రివర్యుల ఓఎస్‌డీ పోలినాయుడు గార్ల సమక్షంలో గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు చర్చించారు. అదేవిధంగా గత ప్రభుత్వ కాలంలో నిర్వీర్యం చేసిన నర్సీపట్నం బూసార పరీక్షా కేంద్రాన్ని తిరిగి పునఃప్రారంభించేందుకు కూడా చర్చలు జరిపారు.






## విద్యాసంస్థల వద్ద సీసీ కెమెరాల ద్వారా నిఘా



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ :** సీసీ కెమెరాల ద్వారా విద్యా సంస్థల వద్ద నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ బి.గణేష్ వెల్లడించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నెల్లిమర్ల పట్టణంతో పాటు రూరల్ మండలంలో సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల, మిమ్స్ కళాశాల, సతివాడలోని జెటి ఎన్ఎం డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నేరాల నియంత్రణ చేస్తున్నట్లు చెప్పారు. విద్యాసంస్థల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటుతో ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట వేయెచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో మిమ్స్ ఎఓ గణేష్, హెడ్ కానిస్టేబుల్ దామోదర్ ఉన్నారు.

# భోగాపురం ప్రభుత్వ ఆస్తులపై రాబందుల కళ్లు







- కబ్జా కోరల్లో అప్పలరాజు చెరువు
- విమానాశ్రయానికి కూత వేటు దూరంలో ఘటన
- రూ. 15కోట్ల భూమిని ఆక్రమించేందుకు యత్నం
- రాత్రికి రాత్రే చెరువు చదును చేసిన వైనం
- నారుపేటకు కదిలిన రెవెన్యూ యంత్రాంగం

**భోగాపురం, సెప్టెంబర్ 22: మేజర్ న్యూస్ :** భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం రావడంతో గజం స్థలం కూడా లక్షల్లో పలకడంతో కబ్జాదారుల చూపు ప్రభుత్వ స్థలాలపై పడింది. వాణిజ్య వ్యాపారాలకు అనుకూలంగా ఉండేందుకు జాతీయ రహదారినే టార్గెట్ చేస్తూ సుమారు రెండు ఎకరాల వరకు ఉండే చెరువును రాత్రికి రాత్రే చదును చేస్తున్న ఘటన రెవెన్యూ గుండెల్లో రైళ్లు పరిగెట్టిస్తున్నాయి. భోగాపురం మండలం ఏ రావివలస పంచాయతీ నారు పేట గ్రామానికి ఆనుకుని 11/1 లో ఉన్న అప్పలరాజు చెరువు కబ్జా కోరల్లో చిక్కుకుంది. మరోవైపు జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఈ చెరువు సుమారు రెండకరాల వరకు ఉన్నట్లు రికార్డులే చెబుతున్నాయి. అయితే గత రెండు రోజుల నుంచి రాత్రికి రాత్రే ట్రాక్టర్లతో మట్టి తీసుకొచ్చి జెసిబి లతో చదును చేయించడం గుట్టుచప్పుడుగా సాగుతుంది. దీంట్లో కొంతమేర చెరువు కనిపించినట్లుగా వదిలేసి మరి కొంత భాగం పూర్తిస్థాయిలో చదును చేయడంపై ఎవ్వరికీ అనుమానాలు రాకుండా తతంగం అంతా కొనసాగుతుంది. దీనిపై అధికారి యంత్రాంగం కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెవెన్యూ అధికారులకు ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లగా వారి పరిశీలనలో కూడా అది చేరువే అన్నట్లు నిర్ధారణ జరిగింది. దీనిపై తాసిల్దార్ రవణమ్మను వివరణ కోరగా.. సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి చెరువు ఆక్రమణకు గురైనట్లయితే క్రిమినల్ చర్యలకు వెనకాడేదే లేదని ఆమె అన్నారు.

## ఘనంగా దసరా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

### – పేరాపురంలో అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన





**పూసపాటి రేగ, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ :** మండలంలోని పలు గ్రామాలలో శరన్నవ రాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పేరాపురంలో నిలువెత్తు దుర్గమ్మ తల్లిని ప్రతిష్టించి అమ్మవారికి పంచామృతాలతో కూడిన అభిషేకాలను నిర్వహించారు. బాల తిరుపతి సుందరి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గమ్మ తల్లికి చక్ర పొంగలి తో నివేదించి గాయత్రి కుంకుమ పూజలను భవానీ పీఠం భక్తులు పాల్గొనగా దేవి ఖడ్గమాల స్తోత్రాన్ని కూడా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక వస్త్ర దారణతో పాటు వివిధ పుష్పాలతో అలంకరించారు. అదేవిధంగా భారీ సెట్ల తో అమ్మవారు పరిసర ప్రాంతాలు మిర్మీట్లో కొలిపే విద్యుత్ కాంతులు ఆకర్షణగా నిలిచాయి. కుమిలి ద్వాదశ దేవాలయంలో కాళికాదేవి అమ్మవారు కూడా శరన్నవరాత్రుల కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక కుంకుమ పూజలు తో పాటు దేవి ఖడ్గమాళ్లను నిర్వహించారు. కొప్పెర్ల లో భవాని భక్తుల ఆధ్వర్యంలో భవాని భక్తుల మాలధారణలో పాటు అమ్మవారి ప్రతిష్ట కార్యక్రమం వేదమంత్రోచరణ మధ్య సాగింది. పూసపాటిరేగ దుర్గాదేవి ఆలయంలో కూడా అమ్మవారికి సామూహిక కుంకుమార్చన పూజలను నిర్వహించగా అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## విజయనగరం ఉత్సవాలకు అందరి సహకారం అవసరం



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ :** విజయనగర ఉత్సవాల నిర్వహణకు సంబంధించి అందరి సహకారం అవసరమని నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు. క్రిడై, భవన నిర్మాణ సంఘాలు, లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ అసోసియేషన్ ప్రతినిధులు తమ వంతు సహకారాన్ని అందించేందుకు ముందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో కమిషనర్ నల్లనయ్య నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు వారు హామీ ఇచ్చారు. ప్రతి సంవత్సరం విజయనగర ఉత్సవాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందేనని, ఈ నేపథ్యంలో పలువురు ముందుకు వచ్చి తమ వంతు సహకారాన్ని అందిస్తామని చెప్పడం హర్షించదగ్గ పరిణామమని అన్నారు. క్రిడై, భవన నిర్మాణ సంఘాలు, ఎల్టిపీలు తమ వంతు సహకారాన్ని త్వరలోనే అందజేస్తామనడం సంతోషదాయకమని చెప్పారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రమణమూర్తి, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా అందరూ పని చెయ్యాలి



**చీపురుపల్లి సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ :** గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా సర్పంచ్‌లు, కార్యదర్శులు పని చెయ్యాలని గుర్ల మండల పరిషత్ అధ్యక్షులు ప్రమీల అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశమందిరంలో గుర్ల, మెరకముడిదాం మండలాల ఎంపీపీలకు, సర్పంచ్, కార్యదర్శులకు స్థానిక సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై సమగ్ర ప్రణాళిక రూపొందించుటకు రెండురోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభం అయ్యింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రం అమలు చేస్తున్న ఆర్‌జిఎస్‌ఎ యాక్షన్ ప్రణాళికపై సర్పంచ్‌లు, కార్యదర్శులు చర్చించుకొని ప్రణాళిక రూపొందించడం ద్వారా గ్రామాల అభివృద్ధికి దోహద పడగలరని కోరారు. ఎంపీడీఓ ఇప్పలవలస సురేష్ మాట్లాడుతూ యాక్షన్ ప్లాన్‌లో తీసుకోవాల్సిన అంశాలపై వివరించారు.

## పశుసంవర్ధక శాఖ జేడీగా డాక్టర్ మురళీకృష్ణ బాధ్యతల స్వీకరణ



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ :** విజయనగరం జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మురళీకృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పశ్చిమ గోదావరి జిల్లా పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ గా పనిచేస్తున్న డాక్టర్ మురళీకృష్ణ పదోన్నతిపై విజయనగరం జిల్లా జేడీ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలో పాడిపరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. రైతు ముంగిట్లో పశువైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో 702 గ్రామ పంచాయతీల్లో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు 460 పశువైద్య సిబ్బందితో 71 బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈనెల 15 న ప్రారంభమైన ఈ కార్యక్రమం వచ్చే నెల 15 వతేదీ వరకు జరుగుతుందని తెలిపారు. జేడీ డాక్టర్ మురళీకృష్ణ ని రిటైర్డ్ జేడీ డాక్టర్ ఎంవిఎ నర్సింహులు, అసిస్టెంట్ డైరెక్టర్లు డాక్టర్ రెడ్డి కృష్ణ, డాక్టర్ లాభాల విష్ణు, డాక్టర్ శారద, డాక్టర్ కెవి రమణ, డాక్టర్ ధర్మారావు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# అర్జీల పరిష్కారంలో అలసత్వం తగదు : కలెక్టర్

### - గ్రీవెన్స్‌లో 85 అర్జీలు స్వీకరణ
### : జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా అందిన వినతుల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులు స్పష్టంచేశారు. పీజీఆర్ఎస్ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్య ధోరణి అసలు పనికిరాదని హెచ్చరించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ప్రత్యేక ఉప కలెక్టర్ పద్మావతి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ శ్రీధర్ రాజా, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్ లతో కలిసి ప్రజల వినతులను స్వీకరించారు. తరువాత సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి త్వరితగతిన పరిష్కారం చేయాలని సూచించారు. ఈ వేదికలో రెవెన్యూ, సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్), ఎపి ఈపీడిసియల్, పంచాయతీ రాజ్, సమగ్ర సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, మున్సిపల్ కార్పొరేషన్, సమగ్ర శిక్ష, వైద్య ఆరోగ్యం, హౌసింగ్, ప్రొహిబిషన్ ఎక్సైజ్, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ తదితర విభాగాలకు సంబంధించిన మొత్తం 85 అర్జీలు స్వీకరించారు. ఇక శుభ్రత పరంగా మండల, డివిజన్, జిల్లా స్థాయిల్లో పరిశీలనలు జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రతి స్థాయిలో మూడు ప్రదేశాలను ఎంపిక చేసి అక్టోబర్ 2న స్వచ్ఛ అవార్డ్స్ (మొదటి, ద్వితీయ, తృతీయ) అందజేయనున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## కొత్తమ్మ తల్లి దర్శనానికి పక్కా ఏర్పాట్లు



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** కొత్తమ్మ తల్లి శతాబ్ద ఉత్సవాల్లో భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రశాంతంగా దర్శనం చేసుకొనే విధంగా అవసరమైన పక్కా ఏర్పాట్లు కల్పించినట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. సోమవారం కోటబొమ్మాళి లోని వంశధార హై స్కూల్ మైదానంలో భక్తులు, పర్యాటకులకు కొత్త అనుభూతిని కల్పించే విధంగా ఉత్సవాల్లో తొలిసారి ఆకర్షణగా నిలిచే హెలికాప్టర్ రైడ్ హెలిపాడ్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పరిసర ప్రాంతాలను తిరిగి అధికారులకు సూచనలను జారీ చేశారు. వంశధార హైస్కూల్లో ఏర్పాటు చేసిన హెలికాప్టర్ రైడ్ టికెట్ల కౌంటర్ ను పరిశీలించారు. పరిసరాలలో ఎప్పటికప్పుడు పారిశుధ్యం నిర్వహణ జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. హెలికాప్టర్ రైడ్ కు వచ్చే పర్యాటకులు కూర్చునేదుకు వీలుగా పెండాల్ ను ఏర్పాటు చేయాలన్నారు. హెలిపాడ్ వద్ద ఫైర్ సేఫ్టీ, వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తుల వాహనాల పార్కింగ్, తాగునీటి సదుపాయం, రాకపోకలకు ఇబ్బంది లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులను ఆదేశించారు. అనంతరం భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేసిన క్యూలైన్లలో తిరిగి ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. కొత్తన్ తల్లి గర్భగుడి వద్ద క్యూలైన్లో వచ్చే భక్తులు దర్శనం అనంతరం వెళ్లేందుకు ఏర్పాటుచేసిన క్యూలైన్లను నిష్టంగా పరిశీలించారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న శ్రీ కొత్తపల్లి శతాబ్ది ఉత్సవాలు సందర్భంగా భక్తులు తాకిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రతిష్టగా తీసుకుని ఉత్సవాలు అంగరంగ వైభవంగా విజయవంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు సుధాకర్, ఆర్ అండ్ బి ఎస్ ఈ సత్యనారాయణ, నెహ్రూ యువ కేంద్ర సహాయ సంచాలకులు వెంకట్ ఉజ్వల్, జిల్లా పంచాయతీ అధికారి భారతీ సౌజన్య , జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.చెన్నకేశవ రావు, ఆర్డిఓ ఎం. కృష్ణమూర్తి, తాసిల్దార్ ఆర్.అప్పల రాజు, ఎంపీడీవో ఫణీంద్ర కుమార్, డీఎస్పీ లక్ష్మణరావు, రూరల్ సీఐ శ్రీనివాసరావు, కొత్తమ్మ తల్లి ఆలయ ఈ వో రాధా కృష్ణ, తదితరులు, పాల్గొన్నారు.

## జీడి పరిశ్రమలతోనే పలాస అభివృద్ధి

### అసెంబ్లీలో గళం విప్పిన ఎమ్మెల్యే శిరీష

**పలాస, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** పలాస లో గల జీడి పరిశ్రమలతోనే ఈ ప్రాంతం అభివృద్ధి ముడిపడి ఉందని,అంతే కాకుండా వలసలు నివారణ కూడా సాధ్యమవుతుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. అమరావతిలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో జీడిపరిశ్రమలు, జీడిరైతుల సమస్యలపై ఆమె మాట్లాడారు.రాష్ట్రవ్యాప్తంగా 1.25 లక్షల ఎకరాలలో జీడి పంట సాగవుతున్న పలాస ప్రాంతంలోనే 25 వేల ఎకరాలలో జీడిపంట సాగవుతుందన్నారు.తెల్ల బంగారంగా గుర్తింపు పొందిన పలాస జీడిపరిశ్రమల ద్వారా ఎంతో మందికి జీవనోపాధి కలుగుతుందన్నారు. మన రాష్ట్రంలో సెస్ విధానం అమలవుతుందని, పక్క రాష్ట్రాల మాదిరిగా జీడి వంటపై సెస్ విధానం రద్దు చేస్తే రైతులకు బస్తారు రూ.150 రూపాయలు మిగులుతుందన్నారు. జీడిపంటపై ధరల స్థిరీకరణ చేయలేకపోయామని,సెస్సు రద్దు చేస్తే రైతులకు కొంత ఊరట కలుగుతుందన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సమయంలో 2014లో గతంలో సెస్ విధానం రద్దు చేయడం జరిగిందని గుర్తు చేశారు. 2020లో వైసిపి ప్రభుత్వం రైతులు ఇబ్బందులను పట్టించుకోకుండా మళ్లి సెస్ విదానం తీసుకువచ్చిందని,సెస్ విధానం రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జీడిపరిశ్రమలు అభివృద్ధికి సెంట్రల్ ఎక్సటెంట్ ఆఫ్ క్యాష్యు నుంచి పది కోట్ల రూపాయలు మంజూరు అయినా స్థల సమస్య వల్ల ముందుకు వెళ్లలేకపోయామన్నారు.మా జిల్లా మంత్రి వ్యవసాయశాఖ మంత్రిగా ఉన్నారని, ఆయన దీనిపై ప్రత్యేక చొరవ చూపి స్థల సమస్య పరిష్కరిస్తే జీడి పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయని తద్వారా వలసల జిల్లగా పేరొందిన శ్రీకాకుళం జిల్లాకు పరిశ్రమల ద్వారా ఎంతో మందికి జీవనోపాధి కలిగి వలసల నివారణకు దోహదపడుతుందన్నారు.పలాస జీడిపంటపై యువనాయుకుడు మంత్రి నారా లోకేష్ కేంద్ర వ్యవసాయశాక మంత్రితో చర్చించినందుకు పలాస తరుపున లోకేష్ కు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. రైతులకు మౌళిక సదుపాయాలు కల్పించడం ద్వారా కూడా వలసలు నివారించగలమన్నారు.పలాసకు ఆఫ్రికా వంటి ఇతర దేశాల నుంచి జీడిపిక్కలు దిగుమతి అవుతుంటాయని ఇతర పోర్టులలో లేని విధంగా విశాఖ పోర్టులో ప్యాకింగ్ మెటీరియల్ పై 18 శాతం టాక్స్ వసూలు చేస్తున్నారని వాటిని తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.అరుకు కాఫీ మాదిరిగా పలాస జీడిపప్పును అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకురావాలని ఎమ్మెల్యే శిరీష వివరించారు.



## పనిగంటల పెంపు సవరణ బిల్లు ఉపసంహరించుకోండి

### సిటు నేత పనస రమేష్ ప్రభుత్వానికి డిమాండ్




**కొత్తూరు, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం పనిగంటల పెంపు చట్ట సవరణ బిల్లు వెనక్కి తీసుకోవాలని సిఐటి యు నాయకులు పనస రమేష్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఫ్యాక్టరీలు షాపులు తదితర సంస్థల్లో కార్మిక చట్టాన్ని ఎనిమిది గంటల నుండి పది గంటలు మార్పు చేస్తూ చట్టాన్ని సవరణ చేయడానికి నిరసనగా సిటు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసన సభలో సెప్టెంబర్ 19 న యన్ డి ఎ భాగస్వామ్య పార్టీలైన తెలుగు దేశం, బీజేపీ, జనసేన పార్టీ ఎమ్మెల్యే లు 8గంటలు నుండి పది గంటలు పెంపు చట్ట సవరణ బిల్లు ఆమోదించారని ఆయనన్నారు. ఈ కార్మిక వ్యతిరేక చర్యను సిఐటి యు తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు.అసెంబ్లీ క వైసీపీ వెళ్లకుండా బాధ్యతారాహిత్యం గా వ్యవహరిస్తోందని అన్నారు.ఈబిల్లును శాసన మండలిలో ప్రవేశ పెట్టే అవకాశం ఉందన్నారు.ఈ పెంపును పిడియఫ్, వైసీపీ సభ్యులు వ్యతిరేకించాలని ఆయన డిమాండ్ చేశారు. బిల్లుకు వ్యతిరేక ఓటు వేయాలని కోరారు.వైసీపీ కార్మికులు పై ప్రేమ ఉంటే బిల్లుకు వ్యతిరేక ఓటు వేసి సవరణ బిల్లు ఓడించాలాని కోరారు. ఈ కార్య క్రమంలో ప్రజాసంఘ నేత సిర్లప్రసాద్, కార్మిక సంఘనేతలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వముతోనే రైతు సంక్షేమం,,

### - శాసనసభలో ఎమ్మెల్యే రమణమూర్తి..

**నరసన్నపేట, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రైతుల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలపై నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి రాష్ట్ర శాసనసభలో సోమవారం మాట్లాడుతూ హర్షం వ్యక్తం చేశారు. 2014 నుంచి 19 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులు స్వర్ణ యుగాన్ని చవిచూసారని, తర్వాత వచ్చిన వైఎస్సార్సీపీ ప్రభుత్వం 2019 నుండి 24 వరకు వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడంతో రైతులు కుదేలయ్యారని అన్నారు. వైసీపీ పాలనలో సాగునీటి రంగం తీవ్రంగా నష్టపోయిందని, రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారని గుర్తు చేశారు. అనంతరం చంద్రబాబు నాయకత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని కోసం చేపడుతున్న కార్యక్రమాలు రైతులందరూ హర్షిస్తున్నారని, రైతుల వ్యవసాయానికి ప్రభుత్వం చేదోడువాదోడుగా ఉండడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారని, విత్తనాలు సాగునీరు అందించడంలో కూటమి ప్రభుత్వం వ్యవహరించిన తీరు పట్ల రైతులు ఆనందంగా ఉన్నారని, కల్పిత వార్తలను సృష్టించి ప్రచారం చేయడం ద్వారా ఎరువులను రైతులు నిల్వ చేసేందుకు పోటీపడ్డారని, ఎరువుల కొరత ఏర్పడుతుందేమోనని భయంతో ముందస్తుగా రైతులు ఆందోళనకు గురి అయ్యేటట్లు ప్రతిపక్షాలు ప్రచారం చేశాయని రమణమూర్తి అన్నారు. అటువంటి వారికి అవకాశం ఇవ్వకుండా ప్రభుత్వం ఎరువులు సకాలంలో అందించేందుకు ముందస్తు ప్రణాళి కలు రూపొందించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం సాగునీటి రంగాన్ని అభివృద్ధి చేస్తుందని రానున్న రోజుల్లో రైతులకు మంచి చేసేందుకు కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు రైతాంగం సంపూర్ణ మద్ద తందిస్తుందని, చంద్రబాబు నాయకత్వంలో రైతులకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే రమణమూర్తి అన్నారు..



# త్వరితగతిన గూగుల్ డేటా సెంటర్ భూ సేకరణ



- రైతులకు అండగా ప్రభుత్వం

- భీమిలి ఎమ్మెల్యే గంటాతో సీఎం చంద్రబాబు

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

గూగుల్ డేటా సెంటర్ కోసం తర్లువాడలో భూములిచ్చిన రైతులకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం నగరానికి వచ్చిన ఆయనకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ కోస్టల్ బ్యాటరీ హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికారు. ప్రతిష్టాత్మకమైన డేటా సెంటర్ కోసం రైతులు భూములిచ్చి ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహకరిస్తున్నారని గంటా చెప్పారు. అదనపు పరిహారం గురించి కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రైతులు చేసిన విజ్ఞప్తిని సీఎం దగ్గర ప్రస్తావించారు. రివిజన్ లో చుట్టుపక్కల అన్ని గ్రామాల్లో ప్రభుత్వ మార్కెట్ రేటు పెంచినప్పటికీ.. తర్లువాడ గ్రామంలో మార్కెట్ రేటు పెంపును వర్తింపజేయలేదని.. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు. దీనిపై చంద్రబాబు స్పందిస్తూ. రైతుల విజ్ఞప్తిని పరిశీలించి పరిహారం పెంపుపై ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామన్నారు. అలాగే రైతుల కుటుంబాలకు ఉద్యోగావకాశాలు కల్పించడానికి.. జీవనోపాధి కోసం వారికి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి షాపులు ఇవ్వడానికి.. సుముఖత వ్యక్తం చేశారు. 2014- 29 లో భూ సేకరణ పరిహారం చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చిన గంభీరం ఐ.ఐ.ఎం. మాదిరి సెటిల్మెంట్ కావాలని తర్లువాడ రైతులు కోరుకుంటున్నారని వెల్లడించారు. గూగుల్ డేటా సెంటర్ కోసం త్వరితగతిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తెలియజేశారు.

### రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శికి స్వాగతం పలికన

## జీవీఎంసీ కమిషనర్



**విశాఖపట్నం, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** విశాఖలో 2025 సెప్టెంబర్ 22, 23 తేదీలలో జరుగుచున్న 28 వ జాతీయ ఈ గవర్నెన్స్ సదస్సుకు విచ్చేయు సందర్భంలో సోమవారం విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కె. విజయనంద్ కు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పుష్పగుచ్ఛాన్ని అందించి ఆత్మీయ సాధర స్వాగతం పలికారు.

# చిరు వ్యాపారులకు న్యాయం చేయండి

### విశాఖ కాంగ్రెస్ అధ్యక్షులు హాసిని వర్మ రాజు ఆర్ డి ఓ కు వినతి పత్రం అందజేత



**విశాఖపట్నం, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** జీ.వీ.ఎం.సీ 8 జోన్లు పరిధిలో వీధి విక్రయ దారుల, బడ్డీలు అక్రమంగా తొలగించడం ఆపాలి చిరు వ్యాపారులకు ఉపాది కల్పించాలని. వీధి విక్రయదారుల రక్షణ చట్టాలు అమలు చేయాలని తొలగించిన చిరు వ్యాపారుల షాపులు పునరుద్ధరించాలని ఈ రోజు సోమవారం విశాఖ నగర కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అడ్డాల వర్మ రాజు నేతృత్వంలో కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు..జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆర్ డి ఓ. భవాని శంకర్ ను కలిసి విశాఖ నగరంలో 8 జోన్ లలో ఆపరేషన్ లంగ్స్ పేరిట చిరు వ్యాపారుల షాపులను తొలంగించడం హేయమైన చర్య అని దీనిని కాంగ్రెస్ పార్టీ తరపున ఖండిస్తున్నామని తక్షణమే చిరు వ్యాపారులను ఆదుకోవాలని వారికి ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని, అర్ధంతరంగా ఎటువంటి నోటీసులు జారీ చేయకుండా ఇలా వారి దుకాణాలు తొలగించడం వారి పొట్ట కొట్టడమే అని వారి కుటుంబ పోషణ కష్టంగా మారుతుందని వారి భవిష్యత్ కార్యాచరణ పట్ల ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకొని వారికి న్యాయం చేయాలని వర్మ రాజు, ఆర్ డి ఓ ను కోరారు..అందుకు సానుకూలంగా స్పందించిన ఆర్ డి ఓ ప్రస్తుతం ఈ వ్యవహారం జీవీఎంసీ కమిషనర్ చూస్తున్నారని దీనిపై కలెక్టర్ గారితో చర్చించి తగు రీతిలో చిరు వ్యాపారులకు నష్టం జరగకుండా జీవీఎంసీ కమిషనర్ తో మాట్లాడి భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేసేలా చూస్తామని ఆర్ డి ఓ తెలిపారు.. ఈ కార్యక్రమంలో వర్మ రాజు తో పాటు ఇంచార్జి గాదం మహేష్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లక్కరాజు రామారావు, రాష్ట్ర స్పోర్ట్ సెల్ చైర్మన్ కమలాకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి వంకర ఆనంద కుమార్,యూత్ స్టేట్ జనరల్ సెక్రటరీ శివ,పి సీ సి మెంబర్ జగన్ ఇంకా ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డున పడ్డ బ్రతుకులు..!

(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)

జీవీఎంసీ అధికారుల ఏకపక్ష నిర్ణయం వ్యాపారుల బతుకులను రోడ్డుకీడ్చింది. సుమారు 160 కుటుంబాలు రోడ్డున పడ్డాయి. అధికారులు వర్సెస్ రాజకీయ నేతల వివాదాల నేపథ్యంలో వ్యాపారుల జీవితాలు చిద్రమయ్యాయి. పెద్ద ఎత్తున అధికారులపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో తప్పు మాది కాదంటూ వారు సమదాయించుకున్న ప్రయత్నంచేస్తున్నారు. చట్టపరంగా తాము వ్యవహరించామని సర్ది చెప్పుకుంటున్నారు. మరోపక్క స్థానిక ఎమ్మెల్యే అధికారుల తీరు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే అయినా తనకు కనీసం ఒక విషయం కూడా చెప్ప చేయకుండా జీవీఎంసీ అధికారులు ఇలా ఏకపక్ష నిర్ణయం తీసుకొని వ్యాపారులను రోడ్డున పెట్టడం సరికాదు అంటూ మండిపడుతున్నారు. విశాఖపట్నం సెంట్రల్ జైలు రోడ్డు వద్ద కొన్ని సంవత్సరాల నుంచి నైట్ ఫుడ్ కోర్ట్ నడుస్తూ ఉంది. ఇప్పుడు ఆకస్మాత్తుగా జీవీఎంసీ అధికారులు నైట్ ఫుడ్ కోర్ట్ నిర్వహిస్తున్న దుకాణాలను బలవంతంగా తొలగించడం పలు వివాదాలకు కారణమైంది. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఇలా అకస్మాత్తుగా ఫుడ్ కోర్ట్ నడుపుతున్న తమ దుకాణాలను అధికారులు తొలగించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ వ్యవహారంలో రాజకీయ కుట్రకోణం ఉందని ప్రతిపక్ష పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. కూటమి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సైతం ఈ వ్యవహారంపై మండిపడుతున్నారు. అధికారుల నిర్ణయాన్ని తప్పుపడుతున్నారు. ఏదైనప్పటికీ కొన్ని సంవత్సరాలుగా పాత జైలు రోడ్డు సర్వీస్ రోడ్డులో ఫుడ్ కోర్ట్ నడుపుతున్న వ్యాపారులను జీవీఎంసీ అధికారుల నిర్ణయం రోడ్డున పడేసేలా చేసింది. గతంలో ఒక ఎం కార్పొరేటర్ పై అలాగే కూటమి ఎమ్మెల్యే పై ఈ ఫుడ్ కోర్ట్ విషయంలోనే అనేక ఆరోపణలు వచ్చాయి. తమ పార్టీ బహిరంగ సభలకు అలాగే పార్టీ పరంగా ఏర్పాటు చేసే కార్యక్రమాలకు డొనేషన్ రూపంలో ఫుడ్ కోర్టు వ్యాపారుల నుంచి భారీగా నగదు వసూలు చేసే వారంటూ ప్రతిపక్ష పార్టీ నేతలు ఆరోపించడం జరిగింది. అప్పట్లో ఇదే వ్యవహారంపై మీడియాలో కూడా వార్తలు రావడం జరిగింది. అది చాలదన్నట్లు ఎమ్మెల్యే అలాగే ఒక కార్పొరేటర్ ఈ వ్యాపారం నుంచి నెల మామూళ్లు వసూలు చేసేవారినే పెద్ద ఎత్తున ఆరోపణలు కూడా వచ్చాయి. దీనిపై పెద్ద చర్చ కూడా జరిగింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న సదరు నాయకులు కూడా దీనిపై వివరణ ఇవ్వడం కూడా జరిగింది. ఈ ఫుడ్ కోర్ట్ చుట్టూ రాజకీయాలు చోటు చేసుకోవడంతో అది అక్కడ వ్యాపారుల మెడకు చుట్టుకుంది. జీవీఎంసీ అధికారులు వాదన ప్రకారం అయితే అక్కడ వ్యాపారులు సర్వీస్ రోడ్ ఆక్రమించి అనధికారికంగా దుకాణాలు ఏర్పాటు చేసి వ్యాపారాలు చేస్తున్నారంటూ పేర్కొనడం జరుగుతుంది. నైట్ ఫుడ్ కోర్ట్ లో సుమారుగా 160 దుకాణాలు ఉన్నట్లు తెలుస్తుంది. 60 మంది వ్యాపారస్తులు జీవీఎంసీ అధికారుల ఆదేశాల మేరకు స్వచ్ఛందంగా తమ దుకాణాలను తొలగించినట్లు సమాచారం. మిగిలిన వారు తమ దుకాణాలను తొలగించకపోవడం వల్ల జీవి ఏమి సధికారులు హుటాహుటిన అక్కడ దుకాణాలను బలవంతంగా తొలగించినట్లు తెలుస్తుంది. దుకాణాల తొలగింపు సమయంలో రాజకీయ నేతలు, అధికారుల మధ్య మాటలు యుద్ధమే జరిగింది. తప్పు మీది అంటూ సిపిఎంసి అధికారులను రాజకీయ నాయకులు ఆరోపిస్తుండగా, అటు జీవీఎంసీ అధికారులు మాత్రం చట్ట ప్రకారమే ఈ విషయంలో తాము చర్యలు తీసుకున్నామని, సర్వీస్ రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న దుకాణాలను న్యాయప్రకారమే తొలగించినట్లు చెప్పుకొస్తున్నారు. అధికారుల వ్యవహారం మింగుడు పడని స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ మాత్రం అగ్గి మీద గుగ్గిలమయ్యారు. తన నియోజకవర్గంలో కొన్ని సంవత్సరాలుగా నిర్విరామంగా కొనసాగుతున్న నైట్ ఫుడ్ కోర్ట్ ని తనకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఎలా తొలగిస్తారు అంటూ అధికారులపై ఆయన విరుచుకుపడ్డారు. అయితే ఈ వ్యవహారంలో కొంతమంది రాజకీయ నేతల ప్రమేయం ఉందని వారి సూచన మేరకే అధికారులు దుకాణాల తొలగింపు చర్యలు చేపట్టారని ప్రతిపక్ష పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. అటు వైసిపి నుంచి కార్మిక సంఘాల యూనియన్ నాయకులు కూడా ఈ దుకాణదారులకు తమ మద్దతు తెలియజేస్తూ జీవీఎంసీ తీరుని ఎండగట్టారు. ఈ మేరకు సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద బాధితులతో ధర్నా చేయడం జరిగింది. విశాఖపట్నం తోపుడుబండ్లు, చిల్లర వర్తుకుల కార్మిక సంఘం, వీధి విక్రయదారుల కార్మిక ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ మహాధర్న కార్యక్రమాన్ని భారీగా చేపట్టారు. బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ కూడా చేశారు. వీధి విక్రేతల బ్రతుకుతెరువు రక్షణ చట్టం 2014 విరుద్ధంగా వీధి విక్రయదారులకు ఎటువంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా, సుప్రీం కోర్ట్, హైకోర్టు తూర్పున పక్కనపెట్టి, నైట్ ఫుడ్ కోర్ట్ లో తోపుడుబండ్లను బడ్డీలను కూలగొట్టి సరుకులకు నష్టం కలిగించడం, వారి ఉపాధి దెబ్బ తీయడం చట్ట విరుద్ధమని కార్మిక సంఘ నాయకులు పేర్కొంటున్నారు. వెంటనే వ్యాపారాలు కొనసాగించడానికి బడ్డీలను, తోపుడు బండ్లను, యధా స్థానంలో ఉంచడానికి చర్యలు తీసుకోవాలని అలాగే వారికి నష్ట పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. విశాఖలోని జైలు రోడ్‌లోని నైట్ ఫుడ్ కోర్ట్ తొలగింపు సందర్భంగా అయితే ఆ సమయంలో అక్కడ పరిస్థితి తీవ్ర ఉద్రిక్తంగా మారింది. జీవీఎంసీకి రావాల్సిన రెవెన్యూని అడ్డుకుంటున్నారు అంటూ వైజాగ్ జైలు రోడ్డులోని 160 దుకాణలను తొలగించే ప్రయత్నం చేసింది జీవీఎంసీ. కొన్ని దుకాణాల యజమానులు స్వచ్ఛందంగా తమ షాపులు తొలగించడానికి ఒప్పుకోగా మిగిలిన దుకాణదారులు రోడ్డుపై పడుకుని మరీ తమ నిరసన తెలియజేశారు. దానితో పరిస్థితి ఉద్రిక్తం గా మారిన విషయం అందరికీ తెలిసిందే. మేయర్ , కమిషనర్ ఒకరిపై ఒకరు నెపం వేసుకొని, పేద ప్రజల జీవితాలతో చెలగాటమాడితే తీవ్ర పరిణామాలకు దారి తీస్తాయనీ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఈ సందర్భంగా హెచ్చరించడం కూడా జరిగింది అవసరమైన మేరకు రెంట్స్ ఫిక్స్ చేసి, గుర్తింపు కార్డులు ఇచ్చి, చట్టబద్ధంగా దుకాణదారులకు సపోర్ట్ చేయాలి గానీ పేద ప్రజలకు అన్యాయం చేస్తే సహించేదే లేదు అంటూ వార్నింగ్ ఇచ్చారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం జైలు రోడ్లో నిర్వహిస్తున్న ఫుడ్ కోర్ట్ ను తొలగించాలనుకునేటప్పుడు స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వాలని కనీస బాధ్యత జీవీఎంసీ అధికారులకు లేదా అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మిడ్ నైట్ ఫుట్ కోర్టుకు ఎంతోమంది నగర ప్రజలు ఫుడ్ కోర్ట్ కు వస్తున్నారు. అందుబాటు ధరల్లో అన్ని రకాల ఫుడ్స్ ఐటమ్స్ తో కళకళలాడుతూ నగర ప్రజలు చాలా సంతోషంగా ఫుడ్ ను ఎంజాయ్ చేస్తున్నారు. ఫుడ్ కోర్ట్ ద్వారా ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉన్నప్పటికీ మేయర్, కమిషనర్, ఇలాంటి దుర్మార్గమైన చర్యలు చేయడం చాలా బాధాకరం అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# కనకమహాలక్ష్మి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం

### తొలిరోజు స్వర్ణ కవచ అలంకరణలో భక్తులకు దర్శనం



**విశాఖపట్నం, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** కనక మహా లక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఉత్సవాల తొలిరోజు కనక మహా లక్ష్మీ అమ్మవారు స్వర్ణ కవచ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి పట్టు చీరలను లక్ష్మీ షాపింగ్ మాల్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వారు అందజేశారు. నగరానికి చెందిన కిరణ్ కుమార్ కుటుంబ సభ్యులు 45 వేల రూపాయులు చెల్లించి స్వర్ణ పుష్పార్చన ప్రత్యేక పూజను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యల భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. కాగా ఉత్సవాల్లో భాగంగా కనక మహాలక్ష్మి అమ్మవారు బుధవారం ఆదిలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తారని ఆలయవర్గాలు తెలిపాయి.

## అవంతి కళాశాలలో ఎమ్.బి.ఏ., ఎమ్.సి.ఏ. ఇండక్షన్ ప్రోగ్రామ్



**తగరపువలస, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఎమ్.బి.ఏ. మరియు ఎమ్.సి.ఏ. ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రామ్ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో గౌరవ అతిథిగా డాక్టర్ పి. శ్రీదేవి , అసిస్టెంట్ ప్రొఫెసర్ అండ్ హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ ఆఫ్ ఎమ్.బీ.ఏ., జె.ఎన్.టీ.యు., గురజాడ, విజయనగము మాట్లాడుతూ ప్రస్తుతము మార్కెటింగ్ రంగములో ఎన్నో ఉద్యోగావకాశములు ఉన్నాయని వాటిని అంది పుచ్చు కోవాలంటే మంచి నైపుణ్యం, అంకితభావం, కష్టపడేగుణము కలిగి ఉండాలి అప్పుడే మీకు ఏదైనా సాధ్యం అవుతుందని చెప్పారు. మీ ఆలోచనలు నూతనంగా, అద్భుతమైన విధంగా ఉండాలని, ప్రస్తుత సమాజములో మంచి గుర్తింపును కలిగి ఉండాలని హితవు పలికారు. విద్యార్థి దశ అనేది చాలా కీలకం, మీరు సమాజంలో మంచి చెడులను గుర్తించి మంచి భవిష్యత్ నిర్మించుకోవాలని చెప్పారు. టైమ్ మానేజ్మెంట్, కెరీర్ ప్లానింగ్, ప్రాజెక్ట్ మానేజ్మెంట్ మీద దృష్టి పెట్టాలి. మీరు ఎంచుకొని రంగంలో ఉన్నతమైన ఆలోచనలు రూపొందించుకోవాలి అని చెప్పారు. ప్రిన్సిపాల్ డా. బి. మురళీకృష్ణ మాట్లాడుతూ కళాశాలలో చేరే విద్యార్థులకు కొత్త ప్రదేశాలు, కొత్త వ్యక్తులు పట్ల సహజంగా వుండే బయాందోలనలను పోగొట్టి విద్యార్థులకు స్వేచ్ఛాయుత వాతావరణాన్ని ఇనుమడింప చేసేందుకు ఇండక్షన్ ప్రోగ్రామ్ దోహదం చేస్తాయని అన్నారు. ఎమ్.బీ.ఏ విద్యార్థులకు మార్కెటింగ్, ఫైనాన్స్, హెచ్.ఆర్ మరియు బిజినెస్ ఏనలిటీక్స్ అనే స్పెషలైజేషన్స్ ఉన్నాయి. ఏ రంగంలోనే మీరు ప్రావీణ్యం, నైపుణ్యం చూపించాలి డైరెక్టర్ డా. ఎ. చంద్రశేఖర్ మాట్లాడుతూ కళాశాలలో ర్యాగింగ్ నిషేదించబడిందని కళాశాల యొక్క నియమ నిబంధనలు వివరించారు. స్నేహ భావముతో ఒకరికొకరు సహకరించుకుంటూ ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు ఈ కార్యక్రమములో మానెజ్మెంట్ విభాగాధిపతి డా. యు. రాము , కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగాధిపతి పుక్కాల సత్యనారాయణ , డాక్టర్ రాజేశ్వరి అధ్యాపకులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం.

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మరుపిల్ల పైడిరాజు



**మధురవాడ, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద సోమవారం చిల్లర వర్తకులు, స్ట్రీట్ వెండర్లున్యాయం చెయ్యాలని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శనలో పాల్గొనకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖ పర్యటన ఉందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మరుపిల్ల పైడిరాజు ని, ఏరియా పార్టీ కార్యదర్శి వాండ్రాసి సత్యనారాయణ లను ఇళ్ల వద్దనే ముందస్తుగా అరెస్ట్ చెయ్యాడాన్ని విరిద్దరూ తీవ్రంగా ఖండించారు. 2000 సంవత్సరంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు పెంచిన విద్యుత్ చార్జీలు రద్దు చెయ్యాలని డిమాండ్ చేసిన ఉద్యమకారులపై అన్యాయంగా కాల్పులు జరిపి నలుగురుని పొట్టన పెట్టుకొని, అక్రమంగా కేసులు పెట్టిన ఫలితంగా 2004 ఎన్నికల్లో ఇంటికి వెళ్లిన సంగతి గుర్తు చేసుకోవాలని, ఇప్పటికికైనా స్ట్రీట్ వెండర్లకు, చిల్లర వర్తకులకు అన్యాయం చెయ్యకుండా తక్షణమే వీరికి హాకర్ జోన్లు ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు.

# శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రులు

### - ఆలయ ప్రధాన అర్చకులు రమేష్ శర్మ



**ఆరిలోవ, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 9వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ లో కొలువై ఉన్న గ్రామదేవత శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రుల్లో భాగంగా శరన్న నవరాత్రులు ఆలయ ప్రధాన అర్చకులు భైరవ బొట్ల రమేష్ శర్మ నాతృత్యంలో వేద పండితుల మధ్య ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 20 నుంచి మొదలుకొని దసరా పండుగ 2 వరకు వేదమంత్రాల మధ్య ప్రతిరోజు ఉదయం అమ్మవారికి విశేష పూజలు క్షీర సహిత సుగంధ ద్రవ్యాలతో స్వయంగా భక్తులచే పసుపు నీళ్లతో అభిషేకం, అలంకరణ, మంగళ హారతి , సాయంత్రం లలితా సహస్రనామం కుంకుమార్చన మహిళలచే స్వయంగా చేయించబడును. అనంతరం దేవి హెూమం, వచ్చేనెల 1 న సాయంత్రం కుంకుమార్చన, దీపోత్సవం , హెూమం, పూర్ణ హారతి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2 న విజయదశమి రోజున ఉదయం 6 నుంచి వాహన పూజలు జరుగుతాయని వాహన పూజలు చేయించుకోవాలనుకునేవారు ఆలయ కమిటీని సంప్రదించవలసిందిగా కోరారు.

## రెండవ మొబైల్ హెల్త్ కేర్ యూనిట్ ప్రారంభించిన గంగవరం పోర్టు




**గాజువాక, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ ( ఏపీ జి ఎల్ ) సోమవారం తన రెండవ మొబైల్ హెల్త్ కేర్ యూనిట్ ( ఎం హెచ్ సి యు )ను ప్రారంభించింది. ఇది సమీప గ్రామాలు మరియు పేద ప్రాంతాలలోని ప్రజలకు మరింత అందుబాటులో ఉండే నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ దిశగా మరో అడుగు వేసింది. ఈ యూనిట్‌ను విశాఖపట్నం పార్లమెంటు సభ్యుడు శ్రీ భరత్, ఏపీ జీఎల్ సీఈవో అమిత్ మాలిక్, పోర్ట్, అదానీ ఫౌండేషన్ సీనియర్ అధికారుల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ యాజమాన్యం మాట్లాడుతూబీ సమాజాలు ఆరోగ్యంగా మరియు బలంగా అభివృద్ధి చెందినప్పుడే నిజమైన పురోగతి సాధ్యమవుతుందనే మా నమ్మకాన్ని ఈ చొరవ ప్రతిబింబిస్తుంది. సమీప గ్రామాల్లోని అనేక కుటుంబాలు ప్రాథమిక వైద్య సంరక్షణను పొందడంలో కూడా సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. మొబైల్ హెల్త్ కేర్ యూనిట్‌తో, మేము వారి అవసరాలను వింటూ మరియు వారికి అండగా నిలుస్తూ ఆరోగ్య సంరక్షణను వారి ఇంటి వద్దకు తీసుకువెళుతున్నాము. మాకు, ప్రజల జీవితాలను మెరుగుపరిచినప్పుడే వృద్ధికి అర్థం ఉంటుందన్నారు.

## శ్రీ దుర్గ దేవి ఆలయానికి శరన్నవరాత్రి శోభ



**ఆరిలోవ, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 9 వ వార్డు హనుమంతువాక సమీపంలో విజయ దుర్గా కాలనీలో వెలసిన విజయ దుర్గ దేవి అమ్మవారి ఆలయానికి శరన్నవరాత్రి శోభ వచ్చింది. సోమవారం నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు శరన్నవరాత్రి మహెూత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షులు ఎస్ ఎస్ ఎన్ రాజు, కార్యదర్శి నాగభూషణరావు, వైస్ ప్రెసిడెంట్ డి వి ఎల్ ఎన్ స్వామి తెలిపారు. ఉదయం నుండి అమ్మవారికి కుంకుమార్చనలు, విశేష పూజలు జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీ అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. సోమవారం ఉదయం ఆలయ ప్రతినిధులు నంబూరి మల్లికార్జునరావు దంపతులు, ఎస్ ఎస్ ఎన్ రాజు దంపతులచే వేదమంత్రాల మధ్య కళస స్థాపన చేశారు. వచ్చేనెల 1న ఉదయం 9 గంటల నుంచి ఆలయ ప్రధానార్చకులు సంపత్ కుమార్ శర్మ పర్యవేక్షణలో లక్ష కుంకుమార్చనలు స్త్రీల చే జరుపబడునని, మధ్యాహ్నం 12 గంటలకు మహా గొప్ప అన్నదానం, విజయదశమి 2 న వాహన పూజలు, సాయంత్రం పల్లకితో అమ్మవారి పురవీధి మహెూత్సవం జరుగునని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

## దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు



**కూర్మన్నపాలెం, గాజువాక, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:**జీవీఎంసీ 87 వార్డు పరిధిలో గల కణితి కాలనీలో దసరా సందర్భంగా. శ్రీ శ్రీ శ్రీ రథాలమ్మ రజక సేవా సంఘం మరియు రదాలమ్మ శెట్టి బలిజి సేవా సంఘం, కాకి మధు ఆధ్వర్యంలో దుర్గదేవీ నవరాత్రుల సందర్భంగా దుర్గాదేవి అమ్మ విగ్రహాలను ప్రతిష్టించారు. సోమవారం దుర్గాదేవి అమ్మవారి అవతారం బాల త్రిపుర సుందరి దేవి అలంకారంలో దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు వార్డు నాయకులు బొడ్డ గోవిందా, ఎన్నేటి రమణ, చిత్రాడ రమణ,ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, మార్పు శేషు, కే పారేపల్లి,ఎస్ పాపారావు, అంగటి నూకరాజు, వాండ్రాస్ రమేష్ , వి సన్యాసిరావు, మడక నర్సింగరావు,సారిపిల్ల గణపతి, అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## పెద్ద అమ్మోరు తల్లి ఆలయ పరిసరాలు పరిశుభ్రం చేయించిన డిప్యూటీ మేయర్



**పెదగంట్యాడ, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజవర్గం 64 వార్డు గంగవరం గ్రామం లో శ్రీ పెద్ద అమ్మోరు తల్లి ఆలయము ముందు కంచె తుప్పలు పెరిగిపోయి ఉన్నాయని భక్తులు, యావన్మంది ప్రజలకు ఇబ్బందికరంగా ఉందని గ్రామస్తులు మోస గురుమూర్తి, కంబాల రాజన్న, పల్లేటి పెంటయ్య 64 వ వార్డు ప్రెసిడెంట్, విశాఖపట్నం జిల్లా మాజీ పార్లమెంటు అధికార ప్రతినిధి చోడి పిల్లి ముసలయ్య కి ఫిర్యాదు చేశారు. ఆయన వెంటనే ఈ విషయాన్ని మహావిశాఖ డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ రెడ్డి కి తెలియజేశారు. ఆయన స్పందించి జీవీఎంసీ అధికారులతో మాట్లాడి గత మూడు రోజుల నుండి జెసిబి ని పంపించి ఆలయ పరిసర ప్రాంతాలు పరిశుభ్రం చేయించారు. సోమవారం డిప్యూటీ మేయర్ గుడి వద్దకు చేరుకొని పరిశుభ్రం చేసిన ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు డిప్యూటీ మేయరి ని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ఆర్గనైజింగ్ ఒలిశెట్టి బంగార్రాజు చేయగా కార్యక్రమంలో కోదండ రావు, దేవుడు,అమ్మోరు, దేవుడు, శ్రీను,రాజు, దేవి మసేనమ్మ, ధనరాజు, ఆనంద్, గరికిన మసేనమ్మ, బాలు, యశ్వంత్,సోమేశ్, పైడిరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.




## అష్టాదశ శక్తి పీఠాల ప్రతిష్ఠ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం నక్కల పేట శ్రీశ్రీశ్రీ షిర్డి సాయిబాబా సమేత సకల దేవాతాలయంలో సోమవారం అష్టాదశ శక్తి పీఠాల సహిత లక్ష్మీ,సరస్వతీ సహిత పార్వతీదేవి త్రిపుర సుందరీ అవతార మూర్తుల ప్రతిష్ఠ జరిగింది.దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా దేదీప్యమానంగా శక్తిపీఠాలకు ప్రతి రోజు సాయంత్రం పెద్దసంఖ్యలో పాల్గొనే మహిళలుచే కుంకు మార్చన పూజాదికాలు జరిపించనున్నారు.దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఉన్న శక్తి స్వరూపాల విగ్రహాలను ఒక్కచోటే ఆరాధించే అవకాశం ఇక్కడ లభించడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అక్టోబర్ 3 వరకూ పూజలు జరిపించి 4 తేదీ శనివారం నిమజ్జనం జరిపిస్తామని ఆలయ ధర్మకర్త కొండబాబు ఆద్వర్యంలో ఉత్సవాలు జరుగుతుందని, అమ్మ వారులకు ప్రత్యేక పూజలు కుంకమార్చనులు పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ ప్రధాన అర్చకులు శరత్ తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన దుర్గాదేవి శరన్నవరాత్రులు

– పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు




**గరుగుబిల్లి ,సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈమేరకు ఉదయం విగ్నేశ్వరపూజ,పుణ్యాహ వాచనం, మండపారాధన, తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం శ్రీదుర్గాదేవి ప్రతిష్ట మహో త్సవ కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని గరుగుబిల్లి ,పెద్దూరు, రావుపల్లి , నాగూరు, రావివలస, చిలకాం, శివ్వాం, కొత్తూరు, తదితర గ్రామాల్లో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమ య్యాయి.పదకొండు రోజులపాటు నిర్వహించిన దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు ప్రత్యేక పూజా కార్యక్ర మాలను నిర్వహించనున్నారు. మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయి బాబా ఆలయంలో దుర్గాదేవి శరన్నవరాత్రి త్సవాలు ఘనంగా ప్రారంభమ య్యాయి. ఆలయ అర్చకులు నల్లకాంతం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.అదే విధంగా రావివలస గ్రామంలో దుర్గాదేవి శరన్నవరాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఆలయ అర్చకులు తామరాపల్లి నరసింహమూర్తి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

# ఎన్సీఎస్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలి

– సీనియర్ ఉద్యోగులకు పిఎఫ్ ఇతర బకాయిలు చెల్లించాలి – ఉద్యోగులను యధావిధిగా కొనసాగించాలి

– అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావించిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



**పార్వతీపురం, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం నియోజవర్గం, సీతానగరం మండలం లచ్చయ్యపేట ఎన్సీఎస్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర కోరారు. సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో చెరకు రైతుల సమస్యలపై ఎమ్మెల్యే విజయచంద్ర ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతీపురం నియోజకవర్గంతో పాటు బొబ్బిలి నియోజకవర్గం రైతులు అధికంగా చెరకు పండించే వాళ్ళని, ఈ పంట వాణిజ్య పంటగా రైతులు భావించే వారని అన్నారు.

ఈ ప్రాంతాలకు చెందిన చెరకు రైతులంతా ఒకప్పుడు నిజాం షుగర్ ఫ్యాక్టరీగా పేరుందిన ఎన్సీఎస్ షుగర్ ఫ్యాక్టరీకి సుమారుగా రెండు లక్షల టన్నుల చెరుకు ఉత్పత్తి అయ్యేదన్నారు. అయితే గత వైసిపి ప్రభుత్వ పాలనలో ఎన్సీఎస్ సుగర్ ఫ్యాక్టరీ మూసివేయడం జరిగింది, ఇది చాలా బాధాకరమైన విషయం అన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో ఎన్సిఎస్ షుగర్ ఫ్యాక్టరీలో పనిచేసిన సీనియర్ ఉద్యోగులకు పిఎఫ్ గాని, గ్రాడ్యుటీ ఇతర బకాయిలు చెల్లించకపోవడం అన్యాయం అన్నారు. ఈ ఫ్యాక్టరీలో పనిచేసిన పిఎఫ్ హెూల్డర్స్, సీనియర్ ఉద్యోగులు ఎవరైతే ఉన్నారో వాళ్లలో ఒక్కొక్కరుగా మృతి చెందుతున్నారని, వాళ్ళ కుటుంబాలకు ఈ బెనిఫిట్స్ రావడంలేదని, దీంతో వాళ్ళ కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెరకు రైతులు, ఫ్యాక్టరీ ఉద్యోగులు ఇబ్బందులు పడకుండా ఉండాలంటే ఫ్యాక్టరీని తిరిగి పున ప్రారంభించాలని కోరారు. ఫ్యాక్టరీ మూతపడడానికి గల కారణాలు తెలుసుకోవడానికి ప్రత్యేక కమిటీని వేయించాలని, చెరకు రైతుల, ఫ్యాక్టరీ ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యలపై సంబంధిత శాఖ మంత్రి కి విన్నవించడం జరిగిందని అన్నారు. ఈ అసెంబ్లీ సమావేశం వేదికగా స్పీకర్ ద్వారా సంబంధిత మంత్రికి, అలాగే సంబంధిత కార్మిక శాఖ అధికారులకు వేడుకున్నది ఒక్కటే అది మా పార్వతీపురం నియోజకవర్గ ప్రాంతంలో ఉన్న ఎన్సిఎస్ షుగర్ ఫ్యాక్టరీ తెరవడానికి, అందులో పని చేసిన సీనియర్ ఉద్యోగులకు పిఎఫ్ గ్రాడ్యుటీ మంజూరు, ఉద్యోగులను కొనసాగించడానికి జాయింట్ ఇన్స్పెక్షన్ కోసం సంబంధిత మంత్రి, కార్మిక శాఖ అధికారులు వచ్చి పరిశీలించాలని కోరారు.

స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ద్వారా

# ప్రజలకు మెరుగైన వైద్యసేవలు

– ఎన్.సి.డి పిఓ డాక్టర్ జగన్ మోహన్



**సీతానగరం, సెప్టెంబర్22 మేజర్ న్యూస్ :** స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందేలా చూడాలని జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. పెదంకలాం పిహెచ్సీలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని సోమ వారం ఆయన పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన వివిధ కౌంటర్ల వద్ద అందజేస్తున్న ఆరోగ్య పరీక్షలు,వైద్య సేవలు పరిశీలించారు. స్పెషలిస్ట్ వైద్యులు, వైద్యాధి కారులు, ఆయుష్ వైద్య సేవల విభాగాలను తనిఖీ చేసి ఎంత మంది ప్రజలు వినియోగిం చుకున్నారు, ఆరోగ్య సమస్యలు,చికిత్సా వివరాల పరిశీలించారు. మహిళల ఆరోగ్యం కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరంలో ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాదులు బిపి,షుగర్,క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు,మహిళలు,కిశోర బాలికల్లో రక్తహీనత గుర్తించే పరీక్షలు,గర్భిణీలకు,పిల్లలకు వైద్య పరీక్షలు,పోషకాహార ఆవశ్యకత,ఆరోగ్య జాగ్రత్తలపై కౌన్సిలింగ్,క్షయ నిర్ధారణ పరీక్షలు, సికిల్ అనీమియా పరీక్షలు,పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు,ఆయుష్ వైద్య సేవలు,పిఎంజెఎవై సేవలు, పరిశుభ్రతపై అవగాహన శిబిరంలో అందిం చడం జరుగుతుంది. కార్యక్రమ వివరాలన్నీ ప్రోగ్రాం వారీగా వైద్య సిబ్బంది నమోదు చేయాలన్నారు. అంద రినీ సమన్వయం చేసుకుంటూ షెడ్యూల్ ప్రకారం అక్టోబర్2 వరకు ఆ యా పరిధిలో కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని,ప్రజలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో పిహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ పి. శ్రీకాంత్, ఎపెడిమియాజిస్ట్ డా.కౌశిక్,ఆయుష్ వైద్యాధికారి డా. హేమాక్షి, స్పెషలిస్ట్ వైద్యులు డా.నిహారిక, డా.స్నిగ్ధ, డా.పావని, ఈఓ సూర్యనారాయణ,వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు టీడీపీ తీర్థం పుచ్చుకోనున్న ఎంపీపీ ఉరిటి రామారావు

**వైసీపీని వీడి టీడీపీలో చేరనున్న ఎంపీపీ రామారావు తదితరులు**

**ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో చేరికలు**

**ఎంపీపీతోపాటు చేరనున్న పలువు రు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు నాయకులు**



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ :** మండల పరిషత్తు అధ్యక్షులు ఉరిటి రామారావుతో పాటు పలు వురు ఎంపీటీసీ సభ్యులు,సర్పంచు లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు తాడేపల్లిలో మంగళవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థము పుచ్చుకోను న్నారు. ఈమేరకు కురుపాం నియోజ కవర్గం శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో ఎంపీపీ ఉరిటి రామా రావుతో పాటు పలువురు ఎంపిటి సిలు, సర్పంచులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగు దేశం పార్టీలో చేరనున్నారు.గడిచిన కొద్ది నెలల క్రితం రాష్ట్ర విద్య మరియు ఐటి ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ పార్వతీపురం వచ్చిన నేపథ్యంలో మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు. అయితే రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధిష్టానం నుంచి పార్టీలో చేరేందుకు పిలుపు రావడంతో మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావుతోపాటు,ఎంపిటిసి సభ్యులు చింతల రూప వతి, కొత్తూరు ఎంపిటిసి సభ్యులు గుంట్రెడ్డి అన్న పూర్ణమ్మ, రావుపల్లి ఎంపీటీసీ సభ్యులు యందవ సదా నందం, మరుపెంట గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉరిటి నిర్మల, రావుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్), బురద వెంకటాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ బొత్స లక్ష్మి, పెదగుడబ సర్పంచ్ జాగాన సర స్వతి ,కొత్తపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గొట్టాపు శ్రీవేణి, దళాయి వలస సర్పంచ్ గులిపల్లి నారాయణమ్మ, రాయిందొరవలస సర్పంచ్ బేత వెంకటనాయుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టాపు తేజేశ్వరరావు,మూడడ్ల అప్పా రావు, బోను చంద్రశేఖరరావు, చింతల మల్లినాయుడు, గుంట్రెడ్డి శంకరరావు, నల్ల రవికుమార్ ,జగాన మురళి, ముప్పల సింహాచలంనా యుడు,అల్లు లక్ష్మీనారాయణ, పెదిరెడ్డి శ్రీనువాసునాయుడు, గుంట్రెడ్డి శంకర్రావు, బోను సురేష్, బాణాల సురేష్,పప్పల సత్యన్నారా యణ తదితరులు రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీను వాసరావు సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరనున్నారు.

# పని గంటలు పెంచే నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలి

**– ఏపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు జెసి రాజు**




**బొబ్బిలి, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ :** ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికులు, పింఛను దారులు 140 సంవత్సరాలు క్రితం పోరాడి సాధించుకున్న 8గంటల పని విదానాన్ని 13 గంటలకు పెంచే నిర్ణయాన్ని తక్షణమే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు జెసి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ కార్యాలయంలో సిహెచ్‌జె ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తలు సమావేశంలో జెసి రాజు మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాల్లో కొన్నిటిని లేబర్ కోడ్లుగా మార్చి కార్మికులను బానిసలుగా చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని, దానిలో భాగమే మన రాష్ట్ర శాసన సభ సమావేశాల్లో పనిగంటలు 13 కి పెంచే బిల్లును ప్రవేశపెట్టిందని అన్నారు. పనిగంటలు 8 గంటల నుండి 6 గంటలకు తగ్గించాల్సినది పోయి 13 గంటలు పెంచేలా చేయటం అన్యాయమన్నారు.

మహిళల పని గంటల్లో, రాత్రి సమయాల్లో పని చేయాలని పొందుపరచటం వారికి భద్రత లేకుండా చేయటమేనని అన్నారు. ప్రపంచంలో నూతన కార్మిక చట్టాలు కార్మిక, ఉద్యోగుల హక్కులు హరించే విధంగా ఉన్నాయని, పనిగంటలు ఆశాస్త్రీయంగా పెంచడం పెట్టుబడిదారుల దోపిడీలో భాగ మేనన్నారు. అభివృద్ధి చెందిన అనేక దేశాలలో కార్మికులు, ఉద్యోగుల పని గంటలు వారానికి 35 ఉన్నాయని,భారత దేశంలో48 గంటలు ఉంటే ఇప్పుడు కార్మికుల శ్రమను దోచుకోవడం కోసం పనిగంటలు పెంచి లాభాలు ఆర్జిస్తున్నబడా పారిశ్రామిక వేత్తలు, కార్పొరేట్ యజమానులు, దాని ఉత్పత్తికి కారకులైన కార్మికులు, ఉద్యోగులకు లాభాల్లో కనీస వాటా ఇవ్వరన్నారు. పెట్టుబడిదారుల చేస్తున్న శ్రమదోపిడీ లో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రభుత్వాలు భాగస్వామ్యం కావడం దురదృష్టకరం అన్నారు. ప్రభుత్వానికి అండగా నిలబడిన ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం లో శ్రద్ధచూపడం లేదని,ప్రజల అండతో ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత దగ్గరవుతున్న పెట్టుబడిదారుల మాటలనే నమ్ముతూ ప్రజలలో భాగస్వామ్యం అయిన ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్సికనర్స్, కార్మికులకు అన్యాయం చేయడం తగదన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ బొబ్బిలి మండల శాఖ అధ్యక్షులు సి హెచ్ జె ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మీద ఉద్యోగ, ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరిస్తారని విశ్వాసం తో ఉన్నప్పటికీ 15 నెలలు గడుస్తున్నా ఒక్క సమస్య పరిష్కారానికి నోచుకోలేదన్నారు.ఇది మంచి ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వం ఉద్యోగుల కు చెల్లించాల్సిన పెండింగ్ కరువు భత్యాలు విడుదల చేయాలని,ఐ ఆర్ మధ్యంతర భృతి 30 శాతం ప్రకటించాలని, సీపీఎస్ రద్దు చెసి 2003 డీఎస్ సి ఉద్యోగ, ఉపాధ్యాయ లకు పాత పెన్షన్ వర్తింపజేయాలని, ఈ హెచ్ ఎస్ వైద్యభీమా పరిమితి 25 లక్షలకు పెంచాలని, ఆశాస్త్రీయమైన అస్సెస్మెంట్ బుక్లెట్స్ రద్దుచేయాలని న్యాయయమైన డిమాండ్స్ పరిష్కరించి మంచి ప్రభుత్వం అనిపించుకోవాలన్నారు. ఈ సమావేశంలో అర్ఎన్ రాజు, అప్పారావు, చిన్నారావు, శంకర రావు,కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ :** గర్భిణులు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచి గదల బంగారమ్మ చెప్పారు. మండలం లోని కొండవెలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం స్వస్త్ నారీ ససక్త్ పరివార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి బంగారమ్మ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని చెప్పారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాన్పులు జరిపించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఇఎన్ టి, కంటి, రక్తహీనత, మధుమేహం, దంత పరీక్షలు, ప్రసూతి సంబంధ పరీక్షలు, రక్తహీనత తదితర పరీక్షలు నిర్వహించారు. పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య అధికారులు డాక్టర్ వై.ధనంజయ్, డాక్టర్ పి.వి.శిరీష, సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

### 2002 ఓటర్ల జాబితాతో

## 2025 జాబితాలో సరి చెయ్యాలి

**– బిఎల్ఓలకు శిక్షణా సమావేశం**



**బొబ్బిలి, సెప్టెంబర్ 22: మేజర్ న్యూస్ :** ఎలక్షన్ కమిషనర్ ఉత్తర్వులు మేరకు, సోమవారం ఉదయం 11.00 గంటలకు బొబ్బిలి తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఎస్.టి.ఓ ఆఫీస్ సెల్లార్ నందు నియోజక వర్గంలో ఉన్న మొత్తం 264 మంది బూత్ స్థాయి అధికారులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ మేరకు నియోజకవర్గ ఓటర్లు నమోదు అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి బొబ్బిలి వారి అధ్యక్షతన, నియోజకవర్గంలో ఉన్న అందరు తహసిల్దార్స్ వార్ల &బొబ్బిలి మున్సిపల్ కమిషనర్ గారు సమక్షంలో 2002 ఓటర్ల జాభితాతో 2025 ఓటర్ల జాభితా సరిచేయాలని తహశీల్దార్ ఎం శ్రీను తెలిపారు. ఈ జాబితాలు ఈ నెల 25 లోపు ఓటర్ల జాబితా సవరణ చేసి అందజేయాలని ఎన్నికల డిటి గౌరి శంకర్రావు తెలిపారు. ఈ సమావేశంలో ఆయా కంప్యూటర్ ఆపరేటర్‌లు, పట్టణ మరియు నాలుగు మండలాల బిఎల్ఓలు పాల్గొన్నారు.

## బీఎస్ఎన్ఎల్ టవర్లు నిర్మాణం కొరకు స్థల పరిశీలన



**మెరకముడిదాం, సెప్టెంబరు 22, మేజర్ న్యూస్ :** కొర్లాం, కొండలావేరు గ్రామాలకు బీఎస్ఎన్ఎల్ సెల్ ఫోన్లు టవర్లు మంజూరు అయ్యాయి. ఆ రెండు పంచాతీలలో గల గ్రామాలకు నెట్వర్క్ కష్టాలు ఇకపై తీరనున్నాయి. ఈ రెండు పంచాయితీల పరిధిలో కొత్త సెల్ టవర్లు నిర్మాణం కొరకు బీఎస్ఎన్ఎల్ ఇంజనీర్ చంద్ర శేఖర్, వీఆర్వోలు సచివాలయ పరిధిలో మండల సర్వేయర్ ఖాధర్ తో కలసి సోమవారం స్థల పరిశీలన చేసారు. కొర్లాం, కొండలావేరు గ్రామాల్లో స్థల పరిశీలన చేయడం తో కొర్లాం, కొత్తకర్ర, సిరియాల పేట, కంచుగూణాం, కొండలావేరు, భగీరథిపురం, బాణాం, దగ్గరలో ఉన్న గోపన్నవలసతో పాటు బిళ్ళలవలస తదితర గ్రామాల ప్రజలకు సెల్ ఫోన్లు సిగ్నల్ కష్టాలు తీరనున్నాయి. టవర్లు నిర్మాణం కోసం అధికారులు రావడం తో ఆయా గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్య క్రమంలో కొర్లాం సర్పంచ్ ప్రతినిధి బూర్లె సురేష్ పాల్గొన్నారు.

# బిళ్ళలవలసలో నారీ సశక్త వైద్య శిబిరం

**– 105 మందికి ఉచిత వైద్యపరీక్షలు – డాక్టర్ అనిల్ రామ్ కుమార్ రెడ్డి**



**మెరకముడిదాం, సెప్టెంబరు 22 మేజర్ న్యూస్ :** మండలంలోని బిళ్ళలవలస గ్రామంలో సోమవారం" స్వస్థ నారీ సశక్త పరివార్ అభియాన్ " కార్యక్రమంలో భాగంగా గ్రామం లో డాక్టర్ ఎన్.అనిల్ రామ్ కుమార్ రెడ్డి ఆద్వర్యం లో మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులో 105 మందికి తనిఖీలుచేసి ఉచితంగా మందులు ఇచ్చారు. వీరికి వైద్యపరమైన తనిఖీలు నిర్వహించి పలు సూచనలు చేశారు. అలాగే తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కౌమరదశలో పిల్లలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి, సూచనలు అందజేశారు. మహిళలకు పోషకాహారం అవసరంపై అవగాహన కల్పించారు. వ్యాధులు రాకుండా తీసువలసిన ముందు జాగ్రత్తలను వివరించారు. ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. బిళ్ళలవలస మెడికల్ క్యాంపు లో డాక్టర్ అనిల్ రామ్ కుమార్ రెడ్డి స్థానిక నాయకులు కొత్తింటి సత్యనారాయణ , స్థానిక సర్పంచ్, బిళ్ళలవలస నాయకులు, ఎమ్ఎల్ హెచ్ రామలక్ష్మి, పావని, ఏఎన్ఎం తౌడమ్మ, ఆశ కార్యకర్తలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## లోకాన్నేలే దేవతకు.. కోటి దండాలు

**– పోలిపల్లి అమ్మవారి విగ్రహావిష్కరణలో కర్రోతు**



**భోగాపురం, సెప్టెంబర్ 22: మేజర్ న్యూస్ :** దేవీ నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా సోమవారం భోగాపురం మండలం పోలిపల్లిలో దుర్గాదేవి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు సతీ సమేతంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అమ్మవారి విగ్రహావిష్కరణ అనంతరం ఈ లోకాన్ని ఏలే అమ్మవారి నవరాత్రులు రాష్ట్ర మంతా దిగ్విజయంగా జరగాలని, అమ్మవారి ఆశీస్సులు నెల్లిమర్ల నియోజక వర్గంపై మరింత మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, పార్లమెంట్ తెలుగుయువత కార్యనిర్వహక కార్యదర్శి కర్రోతు రాజు, మండల పైడిరాజు, మండల పృధ్వీరాజ్, కర్రోతు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీకి తాగునీటి సౌకర్యం కల్పించాలి



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి జరజాపుపేట జగనన్న కాలనీ వాసులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని వైస్ చైర్మన్ సముద్రపు రామారావు కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో సోమవారం వినతిపత్రం అందజేశారు. కాలనీకి 133 ఇళ్లు మంజూరయ్యాయని 49 ఇళ్లు పూర్తయ్యాయని చెప్పారు. వీరికి తాగునీటి సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారని చెప్పారు. తాగునీటి సమస్య పరిష్కరానికి బోర్లు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మద్దిల వాసు, నల్లి శ్రీనివాసరావు, తుమ్మ్మి నారాయణమూర్తి, నల్లి శివ పాల్గొన్నారు.


# ఉత్సవాలతో సామరస్య వాతావరణం

– వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరాములనాయుడు – కొండపేటలో ఘనంగా ప్రారంభమైన దేవీ శరన్నవరాత్రులు



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ :** ఉత్సవాలతో వివిధ వర్గాల ప్రజల మధ్య సామరస్య వాతావరణం ఏర్పడుతుందని వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబల్ల శ్రీరాములనాయుడు, ఏడో వార్డు కౌన్సిలర్ మైపాడ ప్రసాద్ పేర్కొన్నారు. నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని కొండపేటలో శ్రీదుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో పాల్గొన్న శ్రీరాములనాయుడు, ప్రసాద్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్, దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు కొండపేట పెట్టింది పేరు అని కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు మొయిద శ్రీనివాసరావు, పైల భారతి, పెద్దలు జొన్నాడ భాస్కరరావు, సారిపల్లి కృష్ణ, అల్లాడ జనార్ధనరావు, మజ్జి గణేష్, పైల మురళి తదితరులు పాల్గొన్నారు.

## దిబ్బగుడ్డివలస గ్రామంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు



**బొబ్బిలి, సెప్టెంబర్ 22: మేజర్ న్యూస్ :** మండలంలోని దిబ్బగుడివలస గ్రామంలో నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈ మేరకు సోమవారం శ్రీశ్రీశ్రీ రాజ రాజేశ్వరి దేవి విగ్రహాన్ని గ్రామంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ, ఎంపిటిసి నాగరాజు, సర్పంచ్ తదితర గరామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య, జీవిత బీమా ప్రీమియంలపై జీఎస్టీ ఉపసంహరణ

– ప్రజలకు పెద్ద ఉపశమనం – ఎఐఐఇఎ సాధించిన గొప్ప విజయం



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 22: మేజర్ న్యూస్ :** దేశ వ్యాప్తంగా బీమా ఉద్యోగుల సంఘం (ఎఐఐఈఊ) చేసిన నిరంతర పోరాటం, ప్రజాభిప్రాయం సమీకరణ ఫలితంగా, కేంద్ర ప్రభుత్వం ఆరోగ్య, జీవిత బీమా ప్రీమియంలపై అమలులో ఉన్న 18 శాతం జీఎస్టీని ఉపసంహరించుకుందని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ విజయనగరం బేస్ యూనిట్ అధ్యక్షుడు ఎస్.తిరుమలరావు, కార్యదర్శి ఆర్.అప్పలనాయుడు అన్నారు. జీఎస్ టీ రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయం వల్ల పాలసీదారులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని సోమవారం విజయనగరం ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయం వద్ద జరిగిన గేట్ మీటింగ్ లో తిరుమలరావు, అప్పలనాయుడు మాట్లాడారు. ఈ విజయాన్ని సాధించడానికి ఎఐఐబియూనిరంతర పోరాటం చేసిందని తెలిపారు. మొదట సర్వీస్ టాక్స్ అమలైనప్పటి నుంచి దీన్ని వ్యతిరేకిస్తూ 30 లక్షల పాలసీ హోల్డర్ల సంతకాలతో అప్పటి కేంద్ర ఆర్థిక మంత్రికి లేఖ రాసిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వి.జగన్నాథస్వామి, బుగత పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## నగర సుందరీకరణ పనులను పరిశీలించిన కమిషనర్



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 22: మేజర్ న్యూస్ :** నగరంలో జరుగుతున్న సుందరీకరణ పనులను నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య సోమవారం పరిశీలించారు. నగరంలో పలు ప్రాంతాలలో పర్యటించి ఆయన పైడితల్లి అమ్మవారి ఉత్సవం, విజయనగరం ఉత్సవాల నేపథ్యంలో నగరంలోని పలు ప్రాంతాలలో చేపడుతున్న సుందరీకరణ పనులను పరిశీలించారు. డివైడర్లకు రంగులద్దే కార్యక్రమాన్ని తిలకించారు. కొన్ని లోటుపాట్లను సరిచేసి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం అన్న క్యాంటీన్ చేరుకొని అక్కడ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

## పలుపత్ర ద్రావణం తయారీపై రైతులకు అవగాహన



**బాడంగి, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ :** మండలంలో నిముగడ యూనిట్ పరిధిలోని ముగడ గ్రామంలో సోమవారం రైతులు తో కలిసి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్.వన్ వై.ఈశ్వరరావు మరియు ఐసిఆర్పీలు సామూహికంగా పలుపత్ర ద్రావణం తయారు చేశారు. ఈ ద్రావణం పంటలకు పురుగులు, తెగుళ్ల నివారణతో పాటు, మంచి ఎదుగుదలకు కూడా ఉపయోగపడుతుంది. ఎకరాకు 30 లీటర్లు సరిపోతుందని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.ఆర్.పి, పూర్ణ లీడ్ ఫార్మర్ ఏం. ధనలక్ష్మి, మహిళా రైతులు పాల్గొన్నారు రైతులు ఇలాంటి సేంద్రియ ద్రావణాల వినియోగం ద్వారా ఆరోగ్యకరమైన పంటలు పండించి, ఖర్చులను తగ్గించుకోవచ్చని నిర్వాహకులు సూచించారు.

## దళిత మహిళను కులం పేరుతో దూషించిన వ్యక్తిని తక్షణమే అరెస్ట్ చేయాలి

– తహసీల్దార్‌కి వినతి పత్రం అందజేసిన సిపిఐ పార్టీ



**బొబ్బిలి, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ :** బొబ్బిలి పట్టణంలో ఉన్నటువంటి ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్న బిగులు లక్ష్మి పై కులం పేరుతో దూషించిన వ్యక్తిని తక్షణమే అరెస్టు చేయాలని కోరుతూ సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు రాకోటి నాగమ్మ, బాధిత మహిళా బిగులు లక్ష్మి ఆధ్వర్యంలో తహసీల్దార్ ఎం.శ్రీనుకి సోమవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాకోటి నాగమ్మ మాట్లాడుతూ బాధిత దళిత మహిళ తనను కులం పేరుతో దూషించడమే కాక తరచూ మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తుందని ఈ నెల 13 వ తేదీన బొబ్బిలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. కులం పేరుతో దూషించిన వ్యక్తి బంటుపల్లి దివ్య పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినప్పటికీ ఇంతవరకు ఇంతవరకు అరెస్టు చేయకపోవడంలో ఆంతర్యం ఏంటని ఆమె ప్రశ్నించారు.అసలు విషయం ఇద్దరు బాధితురాలు, ముద్దాయి జనసేన పార్టీ కి చెందిన వారు కావడం విశేషం. ఈ కేసు ఎమ్మెల్యే బేబినాయన వరకు వెళ్ళిందని అసెంబ్లీ సమావేశాలు అనంతరం కొలిక్కి వస్తుందని భావిస్తున్నారు.

## ముగిసిన విశ్వకర్మ జయంతోత్సవాలు



**చీపురుపల్లి సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ :** విశ్వకర్మ జయంతోత్సవాలు ఘనంగా ముగిసాయి. 17న ప్రారంభమైన విశ్వకర్మ జయంతో త్సవాలు సోమవారం నిర్వహించిన కార్యక్రమాలతో ముగిసాయి. ముగింపు ఉత్సవాల్లో భాగంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణను విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం విశ్వకర్మ విగ్రహాన్ని పట్టణ పురవీధులలో మేల తాళాల మధ్య ఊరేగించారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో సుమారు 4వేల మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మారోజు చక్రధర్, కార్యదర్శి పట్నాని ఈశ్వరరావు, ఉపాధ్యక్షుడు బోనుమద్ది ఆచారి, సర్వసిద్ధి భాస్కరవు, రామకృష్ణ, విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం

– పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరిపి



**బొబ్బిలి, సెప్టెంబర్ 22: మేజర్ న్యూస్ :** బొబ్బిలి లో కాంగ్రెస్ పార్టీ బొబ్బిలి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం విజయనగరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరిపి విద్యాసాగర్ (వినయ్) ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో బొబ్బిలి నియోజకవర్గ ఇన్చార్జ్, జిల్లా అధికారి ప్రతినిధి మువ్వల శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ బొబ్బిలి పట్టణము అలాగే నాలుగు మండలాల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజల వద్దకు తీసుకెళ్లి బలోపేతం చేయాలని కోరారు. నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ బొబ్బిలి పట్టణ పరిసర ప్రాంతాల్లో నాలుగు మండలాల్లో ఉన్నటువంటి రోడ్లు సమస్య డ్రైనేజీ సమస్య అనేక చోట్ల ప్రభుత్వ స్థలాలు కబ్జాలు జరుగుతున్న విషయం జిల్లా అధ్యక్షులు దృష్టిలో పెట్టారు. బొబ్బిలి పట్టణ అధ్యక్షులు అక్యారపు అప్పారావు బొబ్బిలి మండల అధ్యక్షులు అల్లు వెంకటరావు, బాడంగి మండల అధ్యక్షులు లచ్చుపతుల రామానందం, రాంబద్రపురం మండల అధ్యక్షులు రాంబార్ కి రామకృష్ణ, తెర్లం మండలం అధ్యక్షులు గుడివాడ శ్రీనివాస్ పట్టణ యువజన నాయకులు మండపాక శ్రీనివాసరావు, రాయి రామారావు మరియు నాలుగు మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసమే స్వస్థ నారీ కార్యక్రమం





**పూసపాటిరేగ, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్:** మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వస్థనారి స్వశక్తి పరివార్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గోవిందపురం ప్రాథమిక వైద్యాధికారి ప్రతాప్ అన్నారు. మండలంలోని గోవిందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గుంపాం సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని సర్పంచి ప్రతినిధి ఎడ్ల రామకృష్ణతో కలిసి వైద్యాధికారి ప్రతాప్ సోమవారం శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ వైద్య శిబిరానికి గుంపాం గ్రామంతో పాటు తొత్తడం గ్రామానికి చెందిన అధికమంది శిబిరానికి చేరుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ముఖ్యంగా మహిళలకు క్యాన్సర్ వంటి రుగ్మతలపై అవగాహన కల్పించారు. మహిళలకు స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా పరీక్షలను నిర్వహించారు. అదేవిధంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషక విలువలతో కూడిన పలు వంటకాలు ఆకట్టుకున్నాయి. సంపూర్ణ పోషణ విలువలపై గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న వైద్య సిబ్బంది, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్‌కు 240 వినతులు



**విజయనగరం, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ :** ప్రజా వినతుల పరిష్కార వేదికకు వచ్చే వినతులకు సరియైన సమాధానం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి తెలిపారు. సోమవారం పిజిఆర్ఎస్‌లో కలెక్టర్ ప్రజల నుండి వినతుల స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ ప్రతి రోజు లాగిన్ అయి అధికారులు వినతులను చూడాలని, అలాగే రీ ఓపెన్ కేసులు కూడా పూర్తిగా విచారణ జరిపి ముగించాలని తెలిపారు. గడువు లోపలే వినతులకు సమాధానాలు పంపాలని, లేని యెడల సంబందిత అధికారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సోమవారం పిజిఆర్ఎస్ కు 240 వినతులు అందాయి. కలెక్టర్ తో పాటు సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్, డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, విజయనగరం డిప్యూటీ కలెక్టర్లు వెంకటేశ్వర రావు, ప్రమీల గాంధీ, మురళి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మొత్తం 240 అర్జీలు అందగా, భూ సమస్యలకు సంభందించి రెవిన్యూ శాఖకు అత్యధికంగా 106 వినతులు అందాయి. పంచాయతిశాఖకు 15, పింఛన్లు మంజూరు చేయాలని తదితర అంశాలపై డిఆర్డిఏకు 28 వినతులు అందాయి. మున్సిపాలిటీకి 09 , విద్యా శాఖకు 02, హౌసింగ్‌కు 02 , వైద్య శాఖకు 11, విద్యుత్ శాఖకు 05 అందగా మిగిలినవి ఇతర శాఖలకు చెందినవి.

## బాధిత కుటుంబాన్నీ పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శబంగి



**తెర్లాం, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ :** మండలంలోని అరసబలగ గ్రామానికి చెందిన జగ్గుపల్లి అప్పారావు పెద్ద కుమారుడు రాము లివర్ వ్యాధిని బారిన పడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శం బంగి వెంకట చిన అప్పల నాయుడు కుటుంబ సభ్యులు ను సోమవారం పరామర్శించారు. మృతి కి గల కారణాలు అడిగి తెలుసుకునీ ఓదార్చి మనో ధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన తో పాటు వైయస్సార్ సి.పి. మండల అధ్యక్షులు తెంటు సత్యం నాయుడు సుందరాడ పాముల వలస గోపాలవలస వి.చిన్నయ్య పేట సర్పంచ్‌లు అరస బలగ వైసిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం



**బాడంగి, సెప్టెంబర్ 22 (మేజర్ న్యూస్) :** గర్భిణులు ఆరోగ్యంపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, అంగన్వాడీల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సెక్టార్ సూపర్వైజర్లు పిలుపునిచ్చారు. సోమవారం బాడంగి సెక్టార్ సూపర్వైజర్ ఎస్.కె. గౌరమ్మ ఆధ్వర్యంలో, తెంటు వలస గ్రామం మరియు రామచంద్రపురం సెక్టార్ సూపర్వైజర్ వై.వి. నాగమణి ఆధ్వర్యంలో భీమవరం గ్రామ సచివాలయాల పరిధిలో "స్వస్త్ నారీ–ససక్త్ పరివార్" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది" అని పేర్కొన్నారు. గర్భిణులు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించగా, వాడాడ పీహెచ్సీ వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిపించుకోవాలని సలహా ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఇఎన్‌టి, కంటి, రక్తహీనత, మధుమేహం, దంత, ప్రసూతి సంబంధ పరీక్షలు నిర్వహించారు. అలాగే పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి హెచ్.వి. నిర్మలాదేవి, సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, మహిళలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# సంస్కృతీ సాంప్రదాయాలు, మానవతా విలువల పరిరక్షణ లక్ష్యంగా సుపథ ప్రతిభా పరీక్షలు



**విజయనగరం టౌన్, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ :** సుపథ ఆధ్వర్యంలో జరిగిన ప్రతిభ పరీక్షకు భారీ స్పందన లభించిం దని సంస్థ వ్యవస్థాపకులు యూవిఏఎన్ రాజు పేర్కొన్నారు. అయ్య కోనేరు గట్టున గల విజ్ఞాన భారతి పాఠశాలలో ఉత్తరాంధ్ర స్థాయిలో నిర్వహించిన పోటీలకు 42 పాఠశాలల నుంచి 650 మంది విద్యార్థులు పాల్గొన్నారని, విద్యార్థులకు మాతృభాష ఆవశ్యకత అర్థమయ్యేలా వివరించడమే కాక ,సంస్కృతి సాంప్రదాయాలు మానవతా విలువల పరిరక్షణకు ప్రాధాన్యతిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ విజయనగరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ వి పి రాజు మాట్లాడుతూ రేపటి తరాన్ని తయారు చేసేందుకు ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా నిలిచిందని అన్నారు.

తెలుగు భాషా పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్ మాట్లాడుతూ మాతృభాష మాట్లాడకపోతే మనం కూర్చున్న కొమ్మను మనమే నరుక్కున్నట్లు అని, అమ్మ వంటి మాతృభాషలో అందరూ మాట్లాడాలని భాష పరిరక్షణ ప్రధాన కర్తవ్యంగా కొనసాగాలని పిలుపునిచ్చారు.

శ్రీ క్షేత్రం ధర్మకర్తలు దుర్గా బాలాజీ ఉమాదేవి దంపతులు మాట్లాడుతూ విద్యార్థులలో ఆధ్యాత్మిక భావాలు నింపేందుకు ఇటువంటి కార్యక్రమాలు అవసరమని అన్నారు. బాలాజీ నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ యం.వి.యస్. యస్. సూర్యభగవాన్ మాట్లాడుతూ తమ దేవాలయంలో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన తెలుగు తెలుసుకుందాం, పద్య పఠనం, శ్లోక పఠనం, దేశభక్తి గేయాలు, వ్యాసరచన, ప్రహేళిక (క్విజ్) మొదలగు అంశాలపై ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత స్థాయి పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం గావించారు. ఈ కార్యక్రమంలో జగద్గురు పీఠంకు చెందిన కె.యస్.మాధవరావు, విశ్రాంత మండల విద్యాశాఖాధికారి వి. అచ్యుతరామారావు, సుపథ ముఖ్య సలహాదారు జి.నరసింగరావు ,సుపథ కన్వీనర్ బి.శేషగిరి రావు తదితరులు పాల్గొన్నారు.

# బిళ్ళలలవలసలో నారీ సశక్త వైద్య శిబిరం.. 105 మందికి ఉచిత వైద్యపరీక్షలు



**మెరకముడిదాం సెప్టెంబరు 22 మేజర్ న్యూస్ :** మండలంలోని బిళ్ళలవలస గ్రామంలో సోమవారం" స్వస్థ నారీ సశక్త పరివార్ అభియాన్ " కార్యక్రమంలో భాగంగా గ్రామం లో డాక్టర్ ఎన్.అనిల్ రామ్ కుమార్ రెడ్డి ఆద్వర్యం లో మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులో 105 మందికి తనిఖీలుచేసి ఉచితంగా మందులు ఇచ్చారు. వీరికి వైద్య పరమైన తనిఖీలు నిర్వహించి పలు సూచనలు చేశారు. అలాగే తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కౌమరదశలో పిల్లలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి, సూచనలు అందజేశారు. మహిళలకు పోషకాహారం అవసరంపై అవగాహన కల్పించారు. వ్యాధులు రాకుండా తీసువలసిన ముందు జాగ్రత్తలను వివరించారు. ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. బిళ్ళలవలస మెడికల్ క్యాంపు లో డాక్టర్ అనిల్ రామ్ కుమార్ రెడ్డి స్థానిక టిడిపి నాయకులు కొత్తింటి సత్యనారాయణ , మాజీ సర్పంచ్ తిరుమల రాజు నారాయణ మూర్తి రాజు, స్థానిక సర్పంచ్ ప్రతినిధి బుద్ధరాజు అప్పన్న బాబు, తిరుమల రాజు అప్పల నరసింహ రాజు, స్కూల్ చైర్మన్ సాగి శివాజీ రాజు, ఎమ్ఎల్‌హెచ్ రామలక్ష్మి, పావని, ఏఎన్ఎం తౌడమ్మ, ఆశ కార్యకర్తలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు నిత్యావసర సరుకులు అందించిన ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట సెప్టెంబర్22 (మేజర్ న్యూస్) :** లక్కవరపుకోట మండలం మార్లపల్లి గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ కారణంగా 5 ఇళ్ళులు దగ్ధమయ్యాయి ఈ విషయం ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ద్వారా తెలుసు కున్న కొత్తవలస మండలం కంట కాపల్లి లో గల శారదా కంపెనీ యాజమాన్యం కంపెనీ. సీఎస్ఆర్ నిధులతో సోమవారం ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి చేతులు మీదుగా ప్రతి కుటుంబానికి రూ.5000, 25 కేజీల రైస్ బ్యాగ్, రగ్గులు, వంట సామాన్లు ఇతరితర నిత్యావసర సామాన్లు అగ్ని ప్రమాద బాధితులకు కంపెనీ ప్రతినిదలు అందించడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. అన్ని విధాల బాధితులు అందరికి అండగా ఉంటానని భరోసానివ్వడమైనది ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, సర్పంచ్ గోగాడ సత్యం, రామారావు మరియుటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు చందులూరు విద్యార్థులు



**లక్క వరపు కోట సెప్టెంబర్,22 (మేజర్ న్యూస్) :** ఎల్ కోట మండలం చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన ముగ్గురు విద్యార్థులు కె.లావణ్య, కె.ఏర్ని రుచిత, సిహెచ్. దేవేంద్ర లు ఈ నెల 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో జరగబోవు రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ ఫుట్ బాల్ పోటీల్లో పాల్గొంటారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పొట్నూరు శ్రీరాములు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్తున్న విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సగుబండి శివరామకృష్ణ, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేస్తూ, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

# పౌష్టికాహారంతోనే మహిళలకు సంపూర్ణ ఆరోగ్యం

– ఐసీడీఎస్ సీడీపీవో వరహాలమ్మ



**రామభద్రపురం, సెప్టెంబరు 22(మేజర్ న్యూస్) :** మహిళలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సీడీపీవో వరహాలమ్మ అన్నారు. మండల పరిధిలోని ఆరికతోట అంగన్వాడీ కేంద్రంలో సోమవారం నిర్వహించిన పోషణ మహా ప్రోగ్రాంలో భాగంగా గర్భిణులకు సీమంతాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలిం తలు ఎక్కువగా పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా ఆకుకూరలు, కూరగాయలు తీసుకోవాలన్నారు. దీనివల్ల రక్తహీనత లోపం నివారించవచ్చనన్నారు. అలాగే గర్భిణులకు ప్రసవం కూడా సులభం అవుతుందన్నారు. బాలింతలకు తల్లిపాలు పెరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం తల్లిపాలు, పౌష్టికాహారంపై గర్భిణ = ఎలు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్లు రత్నకుమారి, సూర్యకుమారి, కృష్ణకుమారి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# పెద్దూరులో పెద్ద ఎత్తున స్వచ్ఛత హిసేవ కార్యక్రమం

**- పరిసరాలు పరిశుభ్రంకు చర్య లు చేపట్టిన ఎల్లమునాయుడు**

**- సర్పంచ్ నారాయణమ్మ,ఉప సర్పంచ్ ఎల్లంనాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం**

**- గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు**







గరుగుబిల్లి, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ : స్వచ్ఛత హి సేవ కార్యక్రమం లో భాగంగా మండల పరిధిలోని పెద్దూరు గ్రామ పంచాయతీలో పరి సరాలు పరిశుభ్రతకు గ్రామ పంచాయతీ సర్పంచ్ నారాయణమ్మ, ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడుల ఆధ్వర్యంలో తగు చర్యలు చేపట్టారు.ప్రస్తుత సీజన్ లో గ్రామ పంచాయతీలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేలా ఇప్పటికే గ్రామంలో పెద్ద ఎత్తున పారిశుధ్యం మెరుగు పరచడం జరిగింది.అదే విధంగా స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ప్రధాన వీధితో పాటు ఆయా వీధులలో చెత్త చెదారం రహదారిపై లేకుండా ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని గ్రామ పంచాయతీ సర్పంచ్ మచ్చ నారాయణమ్మ, ఉపసర్పంచ్ తెర్లి ఎల్లము నాయుడులు తెలిపారు.ప్రస్తుతం గ్రామంలోని ఆయా వీధులలో పరిసరాలు పరి శుభ్రం చేసిన అనంతరం కాలువల్లో బ్లీచింగ్ ,ఫినాయిలు వేయించడం జరుగుతుందని పేర్కొన్నారు.గ్రామ పంచా యతీలో వ్యాధులు ప్రబల కుండా ఉండేందుకు మరియు దోమల నివారణకు గ్రామంలోని ప్రధాన వీధితో పాటు ఆయా వీధు ల్లోని కాలువల్లో పూడికలు తొలగిం చేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో పలు చోట్ల ఉన్న పిచ్చిమొక్కలను తొలగిం చేందుకు చర్యలు చేపడుతున్నామని ఉప సర్పంచ్ ఎల్లము నాయుడు తెలిపారు. గ్రామపంచాయతీలో పూర్తి స్థాయిలో పారిశుధ్య మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టడం జరుగుతోందని ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడు తెలిపారు. స్వచ్ఛ తహీ సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలోని ఆయా వీధులలో ఎక్కడ చెత్త లేకుండా ఉండేలా పరిసరాలు పరిశుభ్రం చేయడం జరిగిందని గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు వెల్లడించారు. రక్షిత మంచినీటి పథకాలు మరియు మంచినీటి బోరు బావులు సమీపంలో మురుగునీరు నిల్వ ఉండకుండా ఉండేలా సమీపంలోని పక్కా కాలువల్లోకి మళ్లించడం జరిగిందన్నారు.దోమల నివారణకు కాలువల్లో ఎప్పటికప్పుడు ఆయిల్ బాల్స్ వేయడం జరుగుతోందని పంచాయతీ కార్యదర్శి అప్పారావు తెలిపారు.

# ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి

**- సెప్టెంబర్ 22 నుండి జరిగే ప్రైవేటు డిగ్రీ కళాశాలల బంద్‌కు సంపూర్ణ మద్దతు**



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 22 (మేజర్ న్యూస్) :** పెండింగ్లో ఉన్న రూ.6,400 కోట్లు ఫీజురీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మన్యం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యాల సంఘం సెప్టెంబర్ 22 నుండి నిరవధిక బంద్ పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ బంద్ కు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పార్వతీపురం మన్యం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందనీ తెలిపారు. సోమవారం గుమ్మలక్ష్మీపురం గిరిజన సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బి. అనిల్ మరియు ఉపాధ్యక్షులు ఏ. గంగారావు మాట్లాడుతూ.. ఫీజుల బకాయిలు వెంటనే విడుదల చేయాలని,గత రెండు సంవత్సరాలుగా ఫీజులు పెండింగ్లో ఉన్నాయని, పలుమార్లు ఎస్ఎఫ్ఐ ఇతర విద్యార్థి సంఘాలు, కళాశాల యాజమాన్యాలు విన్నవిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వంలో స్పందన లేద న్నారు. దీనితో విద్యార్థులుకు ఫీజులు రాక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. చివరికి ఎస్వి యూనివర్శిటీలో సైతం డబ్బులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని తెగేసిచెప్పడంతో ప్రిన్సిపల్ కార్యాలయ ఆవరణలో విద్యార్థులు అర్ధనగ్న ప్రదర్శన చేయడంతో యూనివర్శిటీ అధికారులు సర్టిఫికెట్లు ఇచ్చారన్నారు. ఇటువంటి ఘటనలు కోకొల్లలుగా వస్తున్నా విద్యార్థులు ఇబ్బందులకు గురతున్నా ప్రభుత్వం ఫీజులు విడుదల చేయడంలో శ్రద్ధ చూపడంలేదని అన్నారు. ఎన్నడులేని విధంగా యాజమాన్యాలే స్వయంగా బంద్‌కు పిలుపునివ్వడం కూటమి ప్రభుత్వం యొక్క అసమర్థత అర్థం అవుతుందన్నారు. విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని కనబరస్తుందనీ, ఇప్పటికైనా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మొద్దునిద్ర వీడి ఫిజు రియింబర్స్మెంట్ ఫీజుబకాయిలను విడుదల చేయాలని కోరారు. ఫీజులు విడుదల చేసేంత వరకూ జిల్లాలో ఉన్న విద్యార్థి లోకం ఈ బంద్‌లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# పోషణ్ మాపై అవగాహన, ర్యాలీ



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 22 (మేజర్ న్యూస్) :** మంచి పోషకాహారం తీసుకోవడం ద్వారా గర్భిణీలకు రక్తహీనత లేకుండా సుఖప్రసవాలకు వీలుంటుందని, తల్లిబిడ్డ ఆరోగ్యవంతులుగా ఉంటారని విసిఎఫ్ ప్రతినిధి ఎస్.శ్రీనివాసరావు అన్నారు. భద్రగిరి ఐసిడిఎస్ పరిధిలో ఉన్న టిక్కబాయి గ్రామంలో విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ సపోర్ట్ బై టాటా ట్రస్ట్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సమన్వయంతో పోషన్ మా-2025 కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. తల్లులకు శిశు మరియు బాలల పోషణ, సంతులిత ఆహారం, స్వచ్ఛత మరియు ఆరోగ్య రక్షణ వంటి అంశాలపై అవ గాహన కల్పించారు. గర్భిణీ, బాలింత మహిళలకు అవసరమైన పోషకాహారంపై, తగినంత తల్లిపాలు ప్రాముఖ్యత మరియు సమతుల్య ఆహారం తయారీ విధానాలు చూపిస్తూ ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్ నిర్వహించారు.పోషన్ మా సందర్భంగా పోటీలు (హెల్తీ బేబీ, వంట పోటీ) నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎన్.గౌరమ్మ, సర్పంచ్ హైమావతి, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

# యుటిఎఫ్ రణభేరి బహిరంగ సభను విజయవంతం చేయండి



**సీతానగరం సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ :** విద్యారంగ, ఆర్థిక సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 25వ తేదీన గుంటూరులో ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జరప తలపెట్టిన రణభేరి బహిరంగ సభలో సీతానగరం మండల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని యుటిఎఫ్ సీతానగరం మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పల్లె శ్రీనివాసరావు, బొత్స ప్రసాదరావులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం వారు సీతానగరం మండల కేంద్రంలో ఒక సంయుక్త ప్రకటన విడుదల చేస్తూ నూతన ప్రభుత్వం ఏర్పడి సుమారు 16 నెలల సమయం గడిచినప్పటికీ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్య వైఖరి అనుసరిస్తున్నందున పెండింగ్ ఆర్థిక బకాయిలను చెల్లించాలని, పిఆర్ సి కమిషన్ ను ఏర్పాటు చేయాలని, పెండింగ్ డిఏలను చెల్లించాలని ఐఆర్‌ను తక్షణమే ప్రకటించాలని మరియు బోధనేతర కార్యక్రమాల నుండి పూర్తిగా విముక్తి కల్పించి ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని కోరారు. పై సమస్యల పరిష్కారం కోరుతూ యుటిఎఫ్ రాష్ట్ర శాఖ జరపతలపెట్టిన రణభేరి రాష్ట్ర మహాసభలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఉల్లిభద్రలో పౌష్టికాహారం ప్రదర్శన

**- ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పి.బంగారమ్మ**



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ :** ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మహా కార్యక్రమంలో భాగముగా మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలో సోమవారం అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో పౌష్టికాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు.ఈసంద ర్భంగా పోషణ మహా కార్యక్రమంలో భాగంగా ఉల్లిభద్ర సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ పి బంగారమ్మ పౌష్టికాహారం యొక్క ప్రాధాన్యత గురించి ప్రజలకు వివరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ బంగారమ్మ మాట్లాడుతూ పోషణ మహా కార్యక్ర మంలో భాగంగా ఆయా గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పౌష్టికాహార ప్రదర్శన ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తద్వారా రక్తహీనతపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిం చడం జరుగుతుందన్నారు.పోషణ మహా కార్యక్రమంలో భాగంగా నిర్వహించి న పౌష్టికాహార ప్రదర్శన లో ఆకు కూరలు, కాయగూరలు, గుడ్లు, శనగ ఉండలు తదితర వాటిని ప్రదర్శించడం జరుగుతుం దని పేర్కొన్నారు. అదే విధంగా గర్భిణీలు, బాలింత లకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారంను విధిగా తీసుకోవా లని కోరారు.సంపూర్ణ పోషణ అభియాన్ కార్యక్రమంలో పౌష్టికాహార నిర్వహణపై మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందని పేర్కొన్నారు.గర్భిణీలు పౌష్టికాహారం కలిగిన ఆహార పదార్థా లను తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు మరడాన కల్పన, ఎస్ లావణ్య, లక్ష్మి, సునీత, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన వారపు సంతల్లో వైద్య శిబిరాల నిర్వహణ

### గిరిజన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి



**పార్వతీపురం, సెప్టెంబర్, 22, మేజర్ న్యూస్ :** పార్వతీపురం రెవిన్యూ డివిజన్ పరిధిలోని మారుమూల గిరిజన ప్రాంత ప్రజలకు వైద్య సదుపాయాలు అందించడానికి గిరిజన వారపు సంతల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్. వైశాలి వైద్యాధికారులను ఆదేశించారు.సంతలకు విచ్చేసే ప్రజల ఆరోగ్య అవసరాల దృష్ట్యా రక్తపరీక్షలు నిర్వహించాలని, అందులో వ్యాధులు గుర్తించిన పక్షంలో ఉచిత వైద్య సేవలు మరియు మందులు అందించాలన్నది జిల్లా కలెక్టర్ యొక్క లక్ష్యమని ఆమె వివరించారు. అదేవిధంగా మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. డివిజన్ పరిధిలోని 8 మండలాల్లో 10 సంత ప్రదేశాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆమె పేర్కొన్నారు. గ్రామ, మండల స్థాయిలో ముందుగానే సమాచారం ఇచ్చి రోగులు శిబిరాలకు హాజరయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

**వైద్య శిబిరాల షెడ్యూల్ :** మంగళవారం–నేరెళ్లవలస (సాలూరు మండలం)బుధవారం–నాందేడువలస (పాచిపెంట మండలం)గురువారం –మార్కెట్ యార్డు (పార్వతీపురం) గురువారం–దుగ్గేరు (మక్కువ మండలం) శుక్రవారం–సంతతోట (బలిజిపేట)శుక్రవారం– వేటగానివలస (పాచిపెంట మండలం) శనివారం–నంద (మక్కువ మండలం)శనివారం–మార్కెట్ (సీతానగరం)శనివారం–తోనాం బస్టాండ్ (సాలూరు)శనివారం –కూనేరు (కొమరాడ మండలం)సబ్ కలెక్టర్ ఆర్. వైశాలి మాట్లాడుతూ, “ఈ శిబిరాలను గిరిజన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా మాత్రమే కాకుండా, ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా వైద్య సిబ్బంది విస్తృత అవగాహన కల్పించాలి” అని స్పష్టం చేశారు.

## ప్రారంభమైన దుర్గాదేవి శరన్నవరాత్రుల వేడుకలు



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 22, (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో శ్రీదుర్గాదేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈమేరకు ఉదయం విగ్నేశ్వరపూజ, పుణ్యాహ వాచనం, మండపారాధన, తదితర పూజా కార్యక్రమాలను రంపా రవికుమార్ శర్మ ఆధ్వర్యంలో నిర్వ హించారు. అనంతరం శ్రీదుర్గాదేవి ప్రతిష్ట మహెూ త్సవ కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా పదకొండు రోజులపాటు నిర్వహించిన దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు ప్రత్యేక పూజా కార్యక్ర మాలను నిర్వహించనున్నారు. ఈ ఏడాది దుర్గ దేవి విగ్రహాన్ని గ్రామానికి చెందిన వ్యాపారి యామాల ధనుంజయ దంపతులు వితరణ చేశారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

## శాఖల సమన్వయంతో కుక్కల నియంత్రణకు చర్యలు



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 22 (మేజర్ న్యూస్) :** వెటర్నరీ, మండల పరిషత్, రెవెన్యూ శాఖల సమన్వయంతో గ్రామాల్లో కుక్కల నియంత్రణ, వ్యాక్సినేషన్ జరిగేలా ప్రణాళికలు తయారు చేయాలని పశుసంవర్ధక శాఖ కురుపాం అసిస్టెంట్ డైరెక్టర్ టి.శ్రీసంధ్య అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వెటర్నరీ అసిస్టెంట్లుతో సమావేశం నిర్వహించారు. కుక్కల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలు పై సూచనలు ఇచ్చారు. గ్రామాల్లో ఉన్న కుక్కలను పట్టుకుని తీసుకొస్తే వ్యాక్సినేషన్ వేసి వదిలిపెట్టడం జరుగుతుందన్నారు. అనంతరం తాసిల్దార్ ఎన్. శేఖరం మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్ని కుక్కలు ఉన్నాయి. ఎంత వ్యాక్సిన్ అవసరం వంటి వివరాలు ఇవ్వాలని అన్నారు. కుక్క కరిచిన ఏమీ కాకుండా వ్యాక్సిన్ సంవత్సరం పాటు పనిచేస్తుందని అన్నారు. కుక్కలను పట్టుకునేందుకు రాజమండ్రి నుంచి ఒక బృందం వస్తుంది అన్నారు. కుక్క కాటుకు దూరంగా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపిడిఒ ఎల్. శ్రీనివాసరావు, పశువైద్యాధికారి పి.లక్ష్మణరావు తదితరులు ఉన్నారు.

## పెదబొండపల్లి నవదుర్గ ఆలయంలో ఘనంగా శరణవరాత్రులు పూజలు







**పార్వతీపురం, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ :** ఆశ్వేజ యుద సుద్ద పాడ్యమి నాడు ఆది పరాశక్తి మాతా అన్నపూర్ణేశ్వరి, అమ్మలు గన్న అమ్మ నవదుర్గ అమ్మవారి శరన్నవరాత్రి పూజలు సోమవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. పెదబొండపల్లి తామర చెరువు చెంత నా వెలిసిన నవదుర్గ అమ్మ వారు రోజు రోజు కు విరాజీళ్ళుతుంది. భక్తులు కోరిన కోర్కెలను తీరుస్తూ, ప్రజలను తన చెంతకు చేర్చుకుంటూ ఎటువంటి ఆపదలు రాకుండా కాపాడుకుంటూ రైతులు యొక్క పంటలను సస్య శ్యామలంగా పండిస్తూ ప్రజలను సుఖ సంతోషాలు తో నడిపిస్తుంది.అమ్మవారికి మేల తాళలతో ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు.అమ్మ నవదుర్గ తల్లి,ఈ శరన్నవరాత్రులలో సోమవారం శ్రీ బాలా సుందరి గాను మంగళవారం గాయిత్రి దేవి గాను, బుధవారం అన్నపూర్ణ దేవి గాను గురువారం కథ్యాయని దేవి గాను,శుక్రవారం మహాలక్ష్మి గాను, శనివారం శ్రీ లలిత త్రిపుర సుందరి గాను,మహా చండిదేవి గాను, ఆదివారం సరస్వతి దేవి గాను, సోమవారం దుర్గా దేవి గాను,మంగళవారం శ్రీ మహిషాశుర మర్ధిని గాను,బుధవారం రాజరాజేశ్వరి దేవి గా అవత్సరాలలో అమ్మవారు కనిపించడం నున్నది.

అయితే ఈ ఆలయాన్ని నిర్మించిన ధర్మ కర్త మడక వరలక్ష్మి ఈ మే కష్టాలు వర్ణతీతం ప్రతి ఊరు జోగి దండి, రోజు అదేపనిగా దాతలు దగ్గర కు వెళ్లి యచించి వచ్చిన మొత్తంతో అంచలంచలుగా అమ్మవారి ఆలయాన్ని నిర్మాణం చేపట్టారు. అదియే కాకుండా గంగాదేవి విగ్రహాలు ద్వజస్థంభం, పూర్ణపు కుండ ను నెలకొలిపారు.భక్తులు ఉదయం నుండి భక్తి శ్రద్దలతో కుంకుమ, సింధుర పూజలు సునిర్వహించారు. నవరాత్రులు కార్యక్రమంలో బాగంగా కోలాటం చేస్తూ చిన్న పిల్లలు అలరించారు.అనంతరం సుమారు ఐదు వేల మందికి అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. అయితే దాతలు సహకరించి నవ దుర్గా అమ్మవారి ఆలయం అభివృద్ధి కి చేయూత ను భక్తులు అందిస్తారని కోరుకుంటున్నారు. వరలక్ష్మి భవాని మాత ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## పెంట సింహాచలం మాస్టారు మృతిపై రాజన్నదొర దిగ్భ్రాంతి

### – కవిరిపల్లిలో రిటైర్డ్ టీచర్ పెంట సింహాచలం మృతి – దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మండల వైసీపీ నాయకులు



**మక్కువ, సెప్టెంబర్ 22 (మేజర్ న్యూస్) :** తన బాల్యంలో విద్యాబుద్ధులు నేర్పిన గురువర్యులు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడంతో మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర గురువు పార్ధవ దేహం వద్ద దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సాలూరు నియోజకవర్గ పరిధిలో గల , మక్కువ మండలం, కవిరిపల్లి గ్రామానికి చెందిన పెంట సింహాచలం మాస్టారు (80) అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం తెల్లవారు జామున తమ స్వగ్రామంలో మృతి చెందారు. స్వర్గీయ పెంట సింహాచలం శంబర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండితులుగా దీర్ఘకాలం పని చేశారు. మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర తన బాల్యంలో శంబర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు.

ఆ సమయంలో అదే పాఠశాలలో తెలుగు పండితులుగా పనిచేసిన స్వర్గీయ పెంట సింహాచలం మాస్టారు వద్ద విద్యను అభ్యసించారు. తమతోపాటు ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన గురువర్యులు మృతి చెందిన వార్త తెలుసుకున్న మాజీమంత్రి పీడిక రాజన్నదొర సోమవారం ఉదయం కవిరిపల్లి చేరుకుని తమ గురువర్యులు పెంట సింహాచలం మాస్టారు సార్ధవ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాస్టారు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు. ఈయనతో పాటు మండల వైసీపీ నాయకులు మావుడి రంగునాయుడు, మావుడి శ్రీనువాసరావు లు కూడా స్వర్గీయ సింహాచలం మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ కార్యదర్శి మావుడి శ్రీనువాసరావు, మక్కువ మండల వైసీపీ నాయకులు మావుడి రంగునాయుడు లతో పలువురు ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో కార్మికుల పోరాడండి : సిఐటియు నాయకులు



**సీతానగరం సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ :** రాష్ట్ర అసెంబ్లీ రాత్రిపూట మహిళలు పనిచేయాలని,13గం.పని దినం పెంచి కార్మిక వ్యతిరేక కూటమి ప్రభుత్వం అని నిరూపించారు. ఎనిమిది గంటలకు సాధించిని మేడే స్ఫూర్తితో కార్మికుల పోరాడండి అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి వేణు. మండల కార్యదర్శి గవర వెంకటరమణ పిలుపునిచ్చారు. 13 గంటలకు పని దినం పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం రద్దు చేయాలని సిఐటియులకు పిలుపులో భాగంగా సీతానగరం మండల కేంద్రంలో కార్మిక సంఘాలు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి వేణు మండల కార్యదర్శి గౌర వెంకటరమణ మాట్లాడుతూ మా నిరసనలు ధ్వనించకుండా మీరు మా గొంతులు నులిమేస్తున్నారు. కానీ మా శ్రామిక వర్గం మౌనం అంతకు మించిన శక్తిగా మారి, మిమ్మల్ని ఎదిరించే రోజు తప్పక వస్తుంది' అని చికాగో ఉద్యమ నేత ఆగస్ట్ స్పైస్ తనను ఉరి తీయబోయే ముందు అంటాడు. వారి పోరాటం, ప్రాణత్యాగం... ప్రపంచానికి 8గంటల పని సాధించిపెట్టి దాదాపు 139 సంవత్సరాలు. ఆ పోరాట స్ఫూర్తికి, కార్మికుల హక్కులకు నేడు దేశంలో, రాష్ట్రంలో విఘాతం కలిగే పరిస్థితి తలెత్తింది. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను మోడీ ప్రభుత్వం తీసుకొచ్చింది. మేమేం తక్కువ కాదన్నట్టుగా మోడీకి ఉన్నతమైన సేవకులుగా రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం 13గంటల పని విధానం అమలుకు అసెంబ్లీలో బిల్లు ఆమోదించింది. మహిళలకు వెసులుబాటుగా వున్న నిబంధనలను రద్దుచేసి, రాత్రి షిఫ్టుల్లో పనిచేసేందుకు సమ్మతించింది. వారానికి 70 గంటలు పనిచేయాలన్న ఇన్ఫోసిస్ నారాయణమూర్తి వంటి కార్పొరేట్ల పలుకులు, కార్మిక హక్కులకు మరణశాసనం రాస్తున్నాయి. ఇవాళి కార్మికుల దుస్థితిని వారి ఆర్థిక స్థితిని ఆధారం చేసుకుని కార్పోరేట్ బడా పెట్టుబడిదారులకు సేవ చేసే కార్మిక కష్టజీవుల వ్యతిరేక ప్రభుత్వాలు శ్రమ దోపిడి పెంచే విధంగా పని గంటల పెంచడాని కార్మికుల ప్రజలు వ్యతిరేకించి పోరాడాలని కోరారు. 'కార్మికులు తమను తాము విముక్తి చేసుకోవాలంటే, ఐక్యంగా, సంఘటితంగా పోరాడాలి' అంటారు లెనిన్. 8 గంటల పని దినం సాధించిన చారిత్రక విజయం వెలుగులో... కార్మికులు, ఉద్యోగులు మరో పోరాటానికి సన్నద్ధం కావాలి. శ్రామికులు, మహిళలు తమ హక్కుల కోసం గళమెత్తాలి. చికాగో వీరులు అందించిన స్ఫూర్తిని భవిష్యత్తరాలకు అందించాల్సిన బాధ్యత ఒక్క కార్మికులపైనే కాదు... యావత్ ప్రజలపైనా వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్ల సంఘం నాయుకులు జలుమూరు గౌరీ, బిల్డింగ్ సంఘం నాయకులు రాయిపల్లి సింహాచలం, అంగన్వాడీ నాయకులు మరిశర్ల సునీత,ఎ, లక్ష్మి, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నాబార్డ్, ఆర్ట్స్ సంస్థల ద్వారా రైతులకు టార్పలిన్‌ల పంపిణీ



**పాచిపెంట, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ :** నాబార్డ్ మరియు ఆర్ట్స్ సంస్థల ద్వారా పెద్దగడ్డ ఎఫ్‌పిఓ, బట్నాయక వలసలలో సోమవారం టార్పల్లిన్లను పంపిణీ చేశారు. 24ళి30 అడుగుల టార్పాలిన్ 2600 రూపాయలు, 18ళి16 టార్పాలిన్ 1600 రూపాయలపై విక్రయించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు మాట్లాడుతూ పెద్దగడ్డ ఎఫ్ పి ఓ సంస్థలో లేని రైతులకు కూడా టార్పాలైన్లు అందిస్తుందని, బయట ధర కంటే తక్కువ రేటులో నాణ్యమైన టార్పాలిన్ లను అందిస్తుందని అన్నారు. కావలసిన రైతులు వ్యవసాయ శాఖను సంప్రదిస్తే పెద్దగడ్డ ఎఫ్ పి ఓ కు తెలియజేసి టార్పాలిన్ లను అందిస్తుందని తెలిపారు. వీటితోపాటు స్ప్రేయర్లను కూడా తక్కువ ధరకు అందిస్తామని ఎఫ్ పి ఓ సాలూరు డివిజన్ కోఆర్డినేటర్ ప్రకాష్ తెలిపారు. డబుల్ బ్యాటరీ స్ప్రేయర్ ను 3,600 రూపాయలకు మాత్రమే అందిస్తున్నామని కావలసిన రైతులు ఎఫ్ పి ఓ ను కానీ వ్యవసాయ శాఖ ద్వారా గాని తెలియపరచొచ్చు అని సూచించారు. ఎఫ్ పి ఓ లో 2,000 రూపాయలు కట్టి సభ్యత్వం తీసుకుంటే సంస్థ లాభాలను కూడా డివిడెంట్ రూపంలో సభ్యులకు అందజేస్తామని అలాగే ప్రకృతి సేద్య ఉత్పత్తులకు నాణ్యమైన ధర అందేటట్లు చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ ప్రతినిధి లతీఫ్, ఎఫ్ పి ఓ చైర్మన్ రామారావు, డైరెక్టర్ లక్ష్మణరావు పాల్గొన్నారు.

## గిరిశిఖర గ్రామాలకు కనీస సౌకర్యాలు కల్పించండి

**– ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్**



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 22 (మేజర్ న్యూస్) :** ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న గిరి శిఖర గిరిజన గ్రామాలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏపీ ఆదివాసి గిరిజన సంఘం గిరిజన గ్రామాలకు ఆదివాసి గిరిజన సంఘం నాయకులు మండ్రంగి సన్యాసిరావు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన గిరిజన సంఘం నాయకులతో కలిసి గుమ్మలక్ష్మీపురం మండలం, గిరిశిఖర గ్రామాలను సందర్శించి, గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సాక్షాత్తు కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వం విప్ సొంత గ్రామానికి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న గిరిశిఖర గ్రామలైన వామసి,శిఖర పాయి, గ్రామాల్లో సుమారు 40 కుటుంబలు ఉన్నాయని, కానీ ఆ గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు, రోడ్డు సౌకర్యం లేకపోవడం వల్ల డోలీమోతలు తప్పడం లేదని, పండించే పంటలను సంతలకు ఆమ్ముకోడానికి తీసుకెళ్లాలన్న, మార్కెట్ కి సరులకు వెళ్లాలన్న చాలా ఇబ్బందిగా ఉందన్నారు. రోడ్డు సౌకర్యం లేకపోవడం వల్ల వాహనాలు సైతం కొండ కిందనే ఉంచి కాలినడకన గ్రామానికి వెళ్ళవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు. గత రెండు రోజులు ముందు పార్వతీపురం మన్యం జిల్లా నూతన కలెక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి తాడికొండ గ్రామాలను సందర్శించిన మా గ్రామాల సమస్యలపై స్పందించకపోవడం చాలా బాధాకరమైన విషయం అని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మా గ్రామాలకు బీటి రోడ్డును వే యాలని ఆదివాసి గిరిజన సంఘం నాయకులు సన్యాసిరావు, ఎస్ఎఫ్ఐ నాయకులు ఏ.గంగారావు గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## విజయవంతంగా స్వస్త్ నారి స్వశక్తి పరివార్ అభియాన్



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ :** స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పార్వతీపురం మన్యం జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధి కారి డాక్టర్ పద్మావతి అన్నారు. మండల పరిధి లోని ఉల్లిభద్ర గ్రామంలో స్వస్త్ నారీ స్వసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగముగా సోమవారం గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలను అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ పద్మావతి పరిశీలించిన అనంతరం వైద్య సిబ్బందికి తగు సూచనలు సలహాలను అందజేశారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ పి.బంగారమ్మ ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్లు పౌష్టికాహార ప్రదర్శనను ఏర్పాటు చేశారు.పౌష్టికాహారం యొక్క ఆవ శ్యకతను సూపర్వైజర్ బంగారమ్మ గర్భిణీలు, బాలింతలు మరియు ప్రజలకు తెలియజేశారు.అనంతరం డిప్యూటీ డిఎంహెచ్ ఓ పద్మావతి మాట్లాడుతూ ఉచిత వైద్య సేవలను మహిళల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. మహిళలు సమాజానికి పునాదులని వారి ఆరో గ్యం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయని పేర్కొన్నారు.వైద్య శిబిరంలో తని ఖీలు నిర్వ హించడంతోపాటు ఉచి తంగా మందులను అందజేయడం జరుగుతుందన్నారు.స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్య క్రమంలో భాగంగా మండల పరిధి లోని ఆయా గ్రామాలలో వచ్చే నెల రెండవ తేదీ వరకు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఎన్.జగదీశ్వరి, చింతాడ ఉదయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్‌పిఓలు రైతులకు ఉపయోగకరంగా ఉండాలి



**డాక్టర్ డొల్లు పారినాయుడు వెల్లడి**

**గరుగుబిల్లి, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని తోటపల్లి జట్టు సంస్థ ప్రాంగణంలో జట్టు సంస్థ, వెలుగు స్వచ్ఛంద సంస్థలకు చెందిన రైతు ఉత్పత్తి దారుల సంఘాలకు చెందిన ఎఫ్‌పిఓ ఇన్ పుట్, అవుట్ పుట్ బిజినెస్ అభివృద్ధి చేసేందుకు డేటా ను ఉపయోగించడంపై డైరెక్టర్లకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం జట్టు ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ డాక్టర్ డొల్లు పారి నాయుడు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంచారు. ఈసందర్భంగా డాక్టర్ పారినాయుడు మాట్లాడుతూ ఎఫ్‌పిఓలు చేసే వివిధ కార్యకలాపాలు రైతులకు కావలసిన ముడి సరుకులు, వారు పండించే ఉత్పత్తులు మార్కెట్ చేయడం వలన దళారుల సమస్య లేకుండా గిట్టుబాటు ధర వచ్చేలా ఉపయోగకరంగా ఉండాల న్నారు. ఈశిక్షణలో నేర్చుకున్న అంశాలు విధిగా తమ యొక్క ఎఫ్ పిఓలో ఆచరించి ఒక ఉన్నత స్థాయిలో ఎదగాలని సూచించారు. డిజిటల్ గ్రీన్ ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ కమలాకర్ మాట్లాడుతూ ఎఫ్‌పిఓలకు అవసరమైన సాంకేతిక పరమైన శిక్షణలు ,సలహాలు,యాప్ లు గురించి తరచుగా అవగాహన ఇస్తున్నామని, ఇక ముందు కూడా ఇవ్వ డానికి ఎల్లప్పుడూ సిద్ధంగా వున్నా మన్నారు. ఏదైనా కార్యక్రమం చేయ డానికి ముందుగా అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని ముందడుగు వేయాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల లో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలు చిరుధాన్యాలు, తృణధాన్యాలు, జీడి, మామిడి, నూనె గింజలు,సుగంధ ద్రవ్యాలు మొదలగు పంటలకు అంతర్జాతీయ స్థాయిలో మంచి డిమాండ్ ఉన్నందున సంబంధిత గ్రామంలో ఉన్న రైతులకు సూచనలు సలహాలు ఇస్తూ వారు పండించే పంటలు ఫార్మర్ చాట్ యాప్ లో నమోదు చేసి వారికి ఉపయోగకరంగా ఉండేలా బాధ్యత తీసుకోవలసిన అవసరం డైరెక్టర్‌పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జట్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.ప్రహరాజ్ శిక్షకులు గిరిబాబు, మార్కొండ నూకంనాయుడు, సిఇఓలు పి.మురళి, డి.వెంకటనాయు డు, క్రాంతికుమార్, గొల్లు మురళీ మోహన్, మరడాన గౌరీశంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో పోలమాంబ





**మక్కువ , సెప్టెంబర్ 22, (మేజర్ న్యూస్) :** ఉత్తరాంధ్రలో ప్రఖ్యాతిగాంచిన పార్వతీపురం మన్యం జిల్లా, మక్కువ మండలం, శంబర గ్రామంలో వేంచేసిన శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. విశ్వావసు నామ సంవత్సరం అశ్వీయుజ శుక్ల పాడ్యమి సోమవారం శ్రీ పోలమాంబ అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు అత్యంత వైభవంగా శాస్త్రోక్తంగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు పోలమాంబ అమ్మవారి చదరు గుడిలో ప్రారంభమైనాయి. ముందుగా శ్రీ పోలమాంబ అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, శుద్ధి చేసి ప్రత్యేక అలంకరణ విశేష పూజలు, సుప్రభాత సేవలు నిర్వహించారు. గణపతిపూజ, పుణ్యాహవాచనం పరిషత్, పంచగవ్యం, కలశ స్థాపన దీపస్తాపన దీక్షాధారణ దీక్ష సంకల్పం, రుత్విక్ వరుణ, అగ్ని ప్రతిష్టాపన అనంతరం వివిధ హెూమములు నిర్వహించారు. ప్రముఖ ఋత్విక్కులు బ్రహ్మశ్రీ కె శ్రీనివాస్ శర్మ విజయనగరం వారిచే పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. సాయంత్రం విశేష హెూమములు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించే సరన్నవరాత్రి వేడుకల్లో భక్తులకు ఉచిత ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్‌కు వచ్చిన ప్రతి సమస్య పరిష్కారం కావాలి

**– అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకరరెడ్డి**



**పార్వతీపురం, సెప్టెంబర్ 22,మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు (పీజీఆర్ఎస్) వచ్చిన ప్రతి సమస్య పరిష్కారం కావాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పీజీఆర్ఎస్ జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి వినతులను కలెక్టర్ స్వీకరించగా, జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత ఇందులో భాగస్వామ్యం అయ్యారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు నిర్వహించిన పీజీఆర్ఎస్ కు 201 వినతులు అందాయని తెలిపారు. తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో ప్రజలు మన దగ్గరకు వస్తారని, ఆ నమ్మకాన్ని ప్రతి అధికారి నిలబెట్టుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. ప్రతి అర్జీని క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యులేషన్ వలన రెండు ఇల్లులు దగ్ధం



**సీతానగరం సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ :** విద్యుత్ షార్ట్ సర్క్యులేషన్ వలన మండల కేంద్రంలోని మన గ్రోమో పక్కన ఉన్న రెండు ఇల్లులు అగ్ని ప్రమాదం ప్రమాదవశాత్తు జరిగి సుమారు రెండు లక్షల వరకు ఆస్తి నష్టం వాటిలినట్లు తెలుస్తుంది. ఈ మేరకు రెవెన్యూ అధికారులు అందించిన వివరాల మేరకు ఏడాది శ్రీదేవి. యాడాది ప్రసాదరావు ఇల్లులు పక్కపక్కనే ఉన్నాయి శ్రీదేవి ఇంట్లో విద్యుత్ షార్ట్ వలన అగ్ని ప్రమాదం సంభవించి ఇంటిలో ఉన్న రెండు గ్యాస్ సిలిండర్లు పేలిపోయేవి దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు ఎవరికీ ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలుసుకొని స్థానికులు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చేయడంతో బొబ్బిలి అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు అదుపు చేశారు శ్రీదేవి ఇల్లు పూర్తిగా కాలిపోగ పక్కనున్న ఇల్లు పాక్షికంగా దెబ్బతిన్నట్లు తెలిపారు ఈ సంఘటన స్థలాన్ని తాసిల్దార్ జై ప్రశాంత్ కుమార్. ఆర్ ఐ ఎన్ శ్రీనివాసరావు. వీఆర్వో పి.కుమార్ పరిశీలించారు. అలాగే సర్వం కోల్పోయిన రెండు కుటుంబాలకు ఎల్‌విఆర్ సమస్త అధినేత పెద బోగిలి వైస్ సర్పంచ్ కె.అరవింద్ కుమార్ తన ఎల్వీఆర్ సంస్థ నుండి ఆర్థిక సహాయం అందిస్తూ భోజన సౌకర్యాన్ని కల్పించారు.

## 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ పథకంపై అవగాహన కార్యక్రమాలు




**పాలకొండ, మేజర్ న్యూస్ :** బూర్జ మండలం పెద్ద పేట ఆర్ట్స్ సంస్థ ఆధ్వర్యంలో స్వస్త్ నారి సశక్త్ పరివార కార్యక్రమానికి జిల్లా నాబార్డ్ డిడిఎం నాగ ర్జున హాజరయ్యారు. ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ పథకంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలి పారు. అలాగే ఈ పథక ప్రధాన ధ్యేయం మహిళల ఆరోగ్యంలో భాగంగా రక్తహీనత తల్లి శిశు సంరక్షణ, మంచి పోషకాహారం, పరిశుభ్రత జీవన శైలిపై ప్రత్యేక అవగాహన, మానసిక ఆరోగ్యానికి కౌన్సిలింగ్ ఆత్మవిశ్వాసం పెంపొందించుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. సాధికారత కోసం కుటుంబ ఆరోగ్య నిర్ణయాలలో మహిళ న్యాయకత్వం, సమాన భాగస్వామ్యంలపై ఆశ వర్కర్లు మహిళా సంఘాలతో చైతన్యం వంటివి కార్యా చరణలో ఉన్నట్లు తెలిపారు. అలాగే అసంక్రమిత వ్యాధుల కోసం మహిళలకు స్క్రీనింగ్ లో భాగంగా రక్త పోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధుల నిర్మూలన పై ప్రత్యేక అవగాహన కల్పించారు.

# క్రమ శిక్షణ కృషి విద్యార్థులకు అవసరం: డాక్టర్ మురళీ కృష్ణ



**టెక్కలి, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** సమీపంలో ని ఐతం కళాశాలలో మొదటి ఏడాది బి.టెక్,ఎం.బి.ఏ,ఎమ్ సి ఎ, మరియు బి సి ఎ. విద్యార్థుల కోసం ప్రత్యేక మోటివేషన్ క్లాస్ ను నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి వి నాగేశ్వరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ విద్యావేత్త,ప్రేరణాత్మక వక్త ప్రొఫెసర్,డాక్టర్ కె.వి.ఎస్ జి. మురళీ కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మార్గదర్శం చేశారు. ఈ సందర్భంగా ఆయన విజయ సాధనలో స్వీయ విశ్వాసం,క్రమశిక్షణ,కృషి, సానుకూల దృక్పథం ఎంత ముఖ్యమో ప్రేరణాత్మకంగా వివరించారు.భవిష్యత్తు కెరీర్‌లో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు నైపుణ్యాలు,దృఢ సంకల్పం అవసరమని విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో భాగంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నాగేశ్వరరావు,తో పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు,డీన్ స్టూడెంట్ ఎఫైర్స్ డాక్టర్ శాంతికుమార్,డీన్ డి. డాక్టర్ విష్ణుమూర్తి,బి.ఎస్. హెచ్. హెచ్ఓడీలు డాక్టర్ రమణయ్య,డాక్టర్ రత్నమణి, విద్యార్థులు,పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాల పిల్లల ఉపకరణముల పంపిణీకి గుర్తింపు శిబిరం

**ఆమదాలవలస, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణములు పంపిణీ చేయుటకు అర్హత ఉన్న లబ్ధిదారులను గుర్తించడం కోసం ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆమదాలవలస ఎంఈఓ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆమదాలవలస మండల, మున్సిపాలిటీ పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలలో 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న 6 నుండి 18 సంవత్సరాల మధ్య వయసు గల ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అవసరమైన ఉపకరణములను వీల్ చైర్, ట్రై సైకిల్, బి టి ఈ, రోలేటర్, సిపి చైర్ వంటివి పంపిణీ చేయుటకు అర్హులైన విద్యార్థులను గుర్తించు నిమిత్తం నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక క్యాంపు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఆమదావలస పట్టణంలో గల మున్సిపల్ హై స్కూల్ గేటు స్కూల్ ఆవరణలో ఈనెల 25వ తేదీన నియోజకవర్గస్థాయి గుర్తింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో గల నాలుగు మండలాలకు చెందిన దివ్యంగ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల అర్హత నిర్ధారణ కోసం విద్యార్థి యొక్క ఆధార్ కార్డు, సదరం సర్టిఫికేట్,ఆధార్ కార్డు రేషన్ కార్డు / ఆదాయ ధృవపత్రం, విద్యార్థి ఫోటో తప్పనిసరిగా తీసుకురావాలన్నారు.ఈ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని, దివ్యాంగ విద్యార్థులు ఉపకరణాల పంపిణీ కార్యక్రమానికి అర్హత సాధించగలరని తెలియజేశారు.

# కుశాలపురంలో ఘనంగా నవరాత్రి మహోత్సవాలు

**ఎచ్చెర్ల, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** సోమవారం నుండి కుశాలపురం గ్రామంలో దేవీ నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. ప్రతి సంవత్సరం జరిగే ఈ ఉత్సవాలు ఈసారి మరింత విశిష్టంగా, వైభవోపేతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మహోత్సవాలు డాక్టర్ సూర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో జరగనున్నాయి. పండుగ మొదటి రోజు ఘనమైన కళశస్థాపనతో ప్రారంభమై, తొమ్మిది రోజులపాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు, హోమాలు, అలంకరణలు నిర్వహిస్తారు. ప్రతి రోజు అమ్మవారిని ప్రత్యేక అవతారాలలో అలంకరించి భక్తులకు దర్శనమిస్తారు. గ్రామస్తులు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాల్లో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, హరికథలు, అన్నదానం వంటి అనేక కార్యక్రమాలు కూడా నిర్వహించబడతాయి. డాక్టర్ సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ – "దేవీ నవరాత్రి ఉత్సవాలు మన సమాజానికి ఆధ్యాత్మికత, ఐక్యత, శక్తి సంకేతాలు.



అన్ని వర్గాల ప్రజలు ఈ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కటాక్షం పొందాలని కోరుకుంటున్నాము" అని తెలిపారు. నవరాత్రి మహోత్సవాలు వచ్చే తొమ్మిది రోజుల పాటు కొనసాగుతాయి. చివరి రోజు విజయదశమి సందర్భంగా మహాపూజలు, ప్రత్యేక అలంకరణ, శోభాయాత్ర ఘనంగా నిర్వహించబడనరు.

# గ్రామీణ వైద్య శిబిరానికి విశేష స్పందన



**టెక్కలి, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** మండలం లో నీలాపురం గ్రామం పాఠశాల ప్రాంగణంలో స్వేచ్ఛ స్వచ్ఛంద సంస్థ సారథ్యంలో మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంప్ విజయవంతంగా జరిగింది.మెడికల్ క్యాంప్ లో భాగంగా మెడికవర్ హాస్పిటల్ నుండి డాక్టర్ చైతన్య,డాక్టర్ స్వాతి,ఫార్మసీస్టు,కోఆర్డినేటర్ చిరంజీవి పాల్గొని షుగర్,బిపి, ఇ సి జి మొదలగు పరీక్షలు చేసి మందులు అందించారు. మెడికల్ క్యాంప్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నీలాపురం పెద్దలు,యువత,ప్రజలు పాల్గొన్నారు.కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొనుటకు ప్రజలను గత వారం రోజులుగా ఉత్సాహపరిచిన యువజన సంఘ సభ్యులు సారిపల్లి రవీంద్ర,సాయి,శ్రీను,బొడ్డ వంశీ,మనోజ్,మణి,మనోజ్ కృషి చేసి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.ఇలాంటి మంచి పనులు గ్రామ ప్రజలు అందరు సద్వినియోగించుకోవాలి అని సంస్థ ప్రతినిధులు అనిల్ కుమార్ కుప్పిలి మరియు స్వాతి ప్రజలకు మనవి చేశారు.

## కిక్ బాక్సింగ్‌లో సత్తా చాటిన సిక్కోలు

### ఏయూలో క్రీడాకారులకు పతకాల పంట



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** ఆంధ్రా యూనివర్సిటీ వేదికగా విశాఖపట్నంలో ఇటీవల జరిగిన కిక్ బాక్సింగ్ పోటీల్లో సిక్కోలు క్రీడాకారులు ప్రతిభకనబరిచి పలు పతకాలు కైవసం చేసుకున్నారు. విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు నగరంలోని వైఎస్సార్ కళ్యాణ మండపం వద్ద సోమవారం సత్కరించి పతకాలు, ప్రశంసాపత్రాలను ఏపీడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కొంక్యాన వేణుగోపాల్, లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా చైర్మన్ నటుకుల మోహన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్, మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో సిక్కోలు క్రీడాకారులు ప్రతిభావంతులుగా నిలవడం అభినందనీయమని, క్రీడాకారులకు శిక్షణ అందిస్తున్న అసోసియేషన్ వ్యవస్థాపకులు వై.హేమంత్‌కుమార్ చీఫ్ కోచ్ హరీష్‌లను అభినందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది తాండ్ర శ్రీనివాస్, తిరుపతిరావు, వెంకటేష్, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సేవే లక్ష్యంగా హీలింగ్ హార్ట్స్ సేవ సొసైటీ...



**నరసన్నపేట, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** సేవే లక్ష్యంతో ఏర్పడ్డ హీలింగ్ హార్ట్స్ సేవ సొసైటీ సంస్థను సోమవారం శ్రీకాకుళంలో బ్రహ్మకుమారీస్ ఆశ్రమంలో సిస్టర్ శ్రీదేవి ప్రారంభించారు.ఈ సొసైటీ ముఖ్య ఉద్దశ్యం పేద విద్యార్థులకు విద్యను అందించేందుకు సహాయం అందించడం. కనీసం తిండికి నోచుకోలేని వారిని గుర్తించి భోజన సదుపాయానందించడం, పేదరికంతో సరైన వైద్య సదుపాయాలు అందించలేక ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించి వారికి అవసరమైన సహాయాన్ని అందించేందుకు ఈ సంస్థను స్థాపించేందుకు ఫౌండర్ కె. దిలీప్ , సెక్రటరీ కె. శాంతారావు, సభ్యులు బి. స్రవంతి ఇంకొంతమంది సహకారంతో ప్రారంభించినట్లు వీరు తెలియజేశారు. హీలింగ్ హార్ట్ సేవా సొసైటీ స్థాపనకు ముఖ్య ఉద్దేశాన్ని సంస్థ నిర్వాహకులలో ఒకరైన కే శాంతారావు మాట్లాడుతూ తమతో పని చేసే ఒక వ్యక్తి అవసరానికి వైద్య సహాయం అందక బాధపడుతున్న విషయం మనసుని కలిసి వేసిందని, వెంటనే కొంతమంది ఆర్థిక సహాయంతో 1,20,000 వరకు పోగుచేసి అందించగలిగామన్నారు. అయితే అప్పటికప్పుడు సహాయం అందించేందుకు కొంత ఇబ్బందులు ఏర్పడతాయని అందుకే ఒక సేవా సొసైటీ స్థాపించాలనే ఆలోచన కలిగిందని ఆ ఆలోచనే హీలింగ్ ఆర్ట్స్ సేవా సొసైటీ అని అన్నారు. ఈ సంస్థను ప్రభుత్వ గుర్తింపు పొందేందుకు అవసరమైన అన్ని సంస్థ తీసుకున్నట్లు తెలియజేశారు. సొసైటీ రిజిస్ట్రేషన్ నెంబర్ - 195 / 2025, శ్రీకాకుళం కొత్తరోడ్డు జంక్షన్, ఫస్ట్ ఫ్లోర్ సంస్థ కార్యకలాపాలు అందిస్తుందని నిర్వాహకులు తెలియజేశారు.

## సత్యవరంలో ప్రత్యేక వైద్య శిబిరం..



**నరసన్నపేట, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం సత్యవరం గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు వైద్యులు తెలియజేశారు. మహిళ ఆరోగ్యానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పథక ఉద్దేశాలను వివరిస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరము ప్రత్యేక వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## "ఇంటర్నల్ స్మార్ట్ ఇండియా హ్యాక్‌థాన్ 2025"




**టెక్కలి, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** ఐతం ఇంజనీరింగ్ కళాశాలలో రీసెర్చ్ అండ్ రిఫరెన్స్ ఇంటర్నల్ స్మార్ట్ ఇండియా హ్యాక్‌థాన్ 2025 కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి వి నాగేశ్వరావు తెలిపారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ కు సంబందించిన అన్ని బ్రాంచ్ ల విద్యార్థులకు ఇన్నోవేషన్ కౌన్సిల్ సెప్టెంబర్ 22,23తేదీలలో,ఇంటర్నల్ స్మార్ట్ ఇండియా హ్యాక్‌థాన్ 2025ను కొనసాగిస్తున్నారు. ఓఈ పోటీలకు 60 జట్లు కు గాను 400కు పైగా విద్యార్థులు హ్యాక్‌థాన్‌లో పాల్గొని తమ సృజనాత్మక ఆలోచనలు,సమస్యల పరిష్కార నైపుణ్యాలను ప్రదర్శించారు. కఠినమైన మూల్యాంకన ప్రక్రియ తర్వాత,50 జట్లను ఫైనల్ స్మార్ట్ ఇండియా హ్యాక్‌థాన్‌లో ఐతం ను ప్రాతినిధ్యం వహించడానికి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తో పాటు,ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ ఎస్ శ్రీనివాసరావు,స్పాక్ డాక్టర్ జి సతీష్ కుమార్, సి ఈ ఒ ఐతం రైజ్ జ్యూరీ మనోజ్ కుమార్ బడగరవాల,డాక్టర్ సంతోషకుమార్ డీన్ ప్లేసెమెంట్,అసిస్టెంట్ ప్రొఫెసర్ డి.రఘువీర్,కోఆర్డినేటర్ జె సురేష్ ,డి.గిరీష్ కుమార్ లు పాల్గొని విద్యార్థుల సృజనాత్మకత,జట్టు పని నైపుణ్యాలను ప్రశంసించారు.

## ప్రైవేట్ డిగ్రీ కళాశాలల, అధ్యాపకులు యాజమాన్యాల నిరసన..



**నరసన్నపేట, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని డిగ్రీ కళాశాలల యాజమాన్యాల ఆధ్వర్యంలో ఆధ్యాపకులు యాజమాన్య ప్రతినిధులు సోమవారం నిరసన తెలియజేశారు. విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అధ్యాపకులకు జీతభత్యాలు కూడా చెల్లించుకోలేని స్థితికి డిగ్రీ కళాశాలలు చేరుకున్నాయని ప్రభుత్వము మానవతా దృక్పథంతో ఆలోచించి డిగ్రీ కళాశాల మనుగడకు చేయూతని అందించాలని, ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ కళాశాల యూనియన్ పిలుపుమేరకు ప్రభుత్వ తీరుకు నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలో పాల్గొన్నారు. గత రెండేళ్లుగా విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం విడుదల చేయకపోవడం పట్ల నిరసన తెలియజేస్తూ ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు సోమవారం బంద్ పాటిస్తున్నారు. నరసన్నపేట మండలంలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాలల అధ్యాపకులు యాజమాన్య ప్రతినిధులు ఈ నిరసనలో పాల్గొన్నారు.

## కొండమ్మ తల్లికి ఘనంగా నవరాత్రి పూజలు



**హిరమండలం, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:**అక్టోబర్ 2 వ తేదీన దసరా సంబరాలు జరుపుకోనుండడం తో హిరమండలం లోని శుభలయ ఆర్ అండ్ ఆర్ కాలనీ లో వెలసిన కొండమ్మ తల్లి ఆలయంలో సోమవారం నుండి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిత్య పూజలు, కుంకుమార్చనలు జరుపబడుతున్నవి ఈ సందర్భంగా గ్రామంలోని దంపతులు,ఆడపడుచులు, చిన్నారులు తరలివచ్చి అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలాచరిస్తుండడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో సందడి వాతావరణం నెలకొంది.

## సీతానగరంలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ శిబిరం విజయవంతం



**సంతబొమ్మాళి , సెప్టెంబరు 22, మేజర్‌న్యూస్:** మండలంలో నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణిలు డాక్టర్ పరిమళ, డాక్టర్ నందిని ఆయుర్వేద వైద్యశాల ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నౌపడ పంచాయితీ సీతనగర గ్రామంలో సోమవారం మహిళలు, పురుషులకు మొత్తం 130 మంది కి బిపి, షుగర్, క్యాన్సర్, టిబి ఆరోగ్య పరీక్షలు, చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు , కిశోర బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు స్థాయి , వ్యక్తిగత పరిశుభ్రత పోషకాహార ప్రాముఖ్యత గురించి ఆరోగ్య విద్య అందించి వైద్య చికిత్సలు చేశారు. గర్భిణీలు, అధిక రక్తపోటు, బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్, ఓరల్ క్యాన్సర్ స్క్రీనింగ్, , క్షయ స్క్రీనింగ్ జ్వర కేసులు, కంటి పరీక్షలు తో పాటు వివిధ వ్యాధి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి లు డాక్టర్ పరిమళ, డాక్టర్ నందిని మాట్లాడుతూ వైద్య పరీక్షలు చేయడం వలన వ్యాధి లక్షణాలను ముందుగానే గుర్తించడం వల్ల చికిత్స చేయడం సులభతరం అవుతుందని, గర్భిణీ స్త్రీలు ప్రసూతి పరీక్షలు చేయించుకోవడం వల్ల ప్రసవ సమయంలో , ప్రసవానంతరం ఎలాంటి దుష్పరిణామాలు లేకుండా తల్లి బిడ్డ సురక్షితంగా ఉంటారని ఆమె తెలిపారు. స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాం మహిళల పాలిట ఆరోగ్య సంజీవిని లాంటిదని ఆమె అన్నారు. మహిళల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ శిబిరాలు అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే 23వ తేదీన భావనపాడు లో, 24వ తేదీన నౌపడ పరిధిలో ఈ శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ పి లు, ఆశలు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణలకు అద్భుత వేదిక 'స్మార్ట్ ఇండియా హ్యాకథాన్' - ఎంపీ



**ఎచ్చెర్ల, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** విద్యార్థులు తమ అద్భుతమైన సృజనాత్మకత, ఆవిష్కరణలతో వాస్తవ సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను కనుగొని దేశ ప్రయోజనానికి కృషి చేయాలని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పిలుపునిచ్చారు. ఇందుకోసం 'స్మార్ట్ ఇండియా హ్యాకథాన్' ఒక గొప్ప వేదికగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఆర్జీయూకేటీ-శ్రీకాకుళం వేదికగా జరిగిన "స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ - 2025"లో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమ నిపుణులతో కలిసి పనిచేసే అవకాశాన్ని అందిస్తుందని, తద్వారా వారి సాంకేతిక నైపుణ్యాలు గణనీయంగా మెరుగుపడతాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకువస్తున్న విద్యా సంస్కరణలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అభినందించారు. "డబుల్ ఇంజిన్ సర్కార్" లక్ష్యాలైన "వికసిత్ భారత్ %-% 2047" మరియు "స్వర్ణాంధ్ర - 2047" సాధనలో విద్యార్థులు భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీయూకేటీ డైరెక్టర్ ప్రొఫెసర్ బాలాజీ, పరిపాలనా అధికారి డాక్టర్ ముని రామకృష్ణ, డీన్ డాక్టర్ శివరామకృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్ డాక్టర్ వాసు, వెల్ఫేర్ డీన్ డాక్టర్ రవి గేదెల, పీఆర్ఓ మామిడి షణ్ముఖతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీకాకుళం డీసీఎంఎస్ చైర్మన్ చౌదరి అవినాష్, చౌదరి బాబ్జి, గాలి వెంకటరెడ్డి, నూకరాజు, తోటపాలెం అబ్బు, శ్రీరామ్, నాయుడు, కోటేశ్వరరావు తదితరులు హాజరయ్యారు.

## విద్యారంగంపై శ్వేత పత్రాన్ని ప్రకటించాలి...యూటీఎఫ్




**శ్రీకాకుళం, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** 2021 నుంచి ప్రపంచ బ్యాంకు అప్పుతో నడుస్తున్న సాల్ట్ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ లో చేస్తున్న విద్యారంగ సంస్కరణల వల్ల వచ్చిన లాభనష్టాలపై శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈరోజు శ్రీకాకుళం జిల్లా లో యుటిఎఫ్ కార్యాలయంలో జిల్లా మధ్యంతర కౌన్సిల్ జరిగింది .ఈ కౌన్సిల్ కు హాజరైన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రపంచ స్థాయి విద్యార్థి ,నాణ్యమైన విద్య ఇంగ్లీషు బోధన లక్ష్యంగా ప్రపంచ బ్యాంకు నుండి 1860 కోట్ల రూపాయలు గత ప్రభుత్వము తీసుకొచ్చుకున్నదని, దీని కనుగుణంగా విద్యారంగ సంస్కరణలు చేపట్టి0దని తెలిపారు. ఈ విద్యారంగ సంస్కరణలో ఆశించిన లక్ష్యం నెరవేరిందా లేదా అనే అంశంపై ఒక స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందని తెలిపారు. తెలుగు నేల, పోరాడి సాధించుకున్న మొట్టమొదటి భాషా సంయుక్త రాష్ట్రంలో తెలుగు మీడియం లేకుండా చేసి ఇంగ్లీష్ మీడియం ద్వారానే నాణ్యమైన విద్య వస్తుందని పాలకులు నమ్మవలకారని ఇది ఆచరణలో విఫలమైందని యుటిఎఫ్ చెబుతుందని,కాకుంటే వాస్తవాలను ప్రభుత్వం వెల్లడి చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చేరే విద్యార్థుల సంఖ్య ఈ ఆరు సంవత్సరాల కాలంలో గణనీయంగా తగ్గిందని దానికి కారణం ప్రభుత్వ ఉపాధ్యాయులు సరిగా బోధన చేయటం లేదని పాలకులు అధికారులు చెప్తున్నారు అని ఇది వాస్తవం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచ బ్యాంకు పథకానికి గణాంకాలు ఇచ్చే పని కోసం మాత్రమే ఉపాధ్యాయులను బోధనా సమయంలో వినియోగించుకుంటూ పిల్లలకు అక్షరాలు చెప్పకపోవటం వల్ల ప్రభుత్వ పాఠశాలలు బలహీనపడుతున్నాయి అని తెలిపారు. వాస్తవం పరిస్థితుల్ని ప్రజానీకానికి చెప్పటం కోసం విద్యారంగంపై శ్వేత పత్రాన్ని కచ్చితంగా రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గడం అనేది వాస్తవమా కాదా అనేది ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య ప్రతి సంవత్సరం ఎందుకు పెరుగుతుందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరారు . ప్రతి సంవత్సరం బడ్జెట్ లో నిధులు విద్యారంగానికి ఎందుకు తగ్గిస్తున్నారో చెప్పాలని కోరారు. గిన్నిస్ బుక్ రికార్డుల కోసం పాఠ్య పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులను వినియోగించుకుంటూ బెదిరించడం, కించపరచడం తగునా అని ప్రశ్నించారు. విద్యారంగ సంస్కరణల వల్ల ఉపాధ్యాయుల సంఖ్య ఎంత పెరిగిందో, విద్యార్థుల సంఖ్య ఎంత తగ్గిందో, బోధనా సమయాన్ని ఎంత హరిస్తున్నారో, విద్యార్థుల నాణ్యత ఎంత పెరిగిందో పూర్తి అంకెలతో శ్వేత పత్రాన్ని కచ్చితంగా విడుదల చేయాల్సిందేనని డిమాండ్ చేశారు.

# ఉత్తమ ఫలితాలతో తప్పనిసరి ప్రయోజనం..

**- విశ్రాంత డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. జ్యోతి ఫెడరిక్**



**నరసన్నపేట, సెప్టెంబరు 22, మేజర్‌న్యూస్:** విద్యార్థిని, విద్యార్థులు ఉత్తమఫలితాలు సాధిస్తే తప్పనిసరిగా ప్రయోజకులు అవుతారని, విశ్రాంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్. జ్యోతి ఫెడరిక్ అన్నారు. నరసన్నపేటలో ఎస్ వి సి టి, పడాల చారిటబుల్ ట్రస్టు సంయుక్తంగా సోమవారం నిర్వహించిన పేద విద్యార్థులకు, నూతన దుస్తులు పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. కళాశాల లెక్చరర్ గా, ప్రిన్సిపాల్ గా తనకు విద్యార్థులతో అనుబంధం ఎక్కువని వారికి పలు సూచనలు చేశారు కార్యక్రమంలో గౌరవ అతిధిగా పాల్గొన్న స్వామీబాబు మనుమడు టంకాల అర్జున్ మాట్లాడుతూ, ట్రస్టు ద్వారా ప్రయోజనం పొందే అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు ప్రధమ, ద్వితీయ, తృతీయ, స్థానల్లో ఉన్నవారికి తన తండ్రి జ్ఞాపకార్థం నగదు ప్రోత్సాహకాలు చెల్లిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో పాల్గొన్న అమ్మ ఆసరా సేవా సంస్థ అధ్యక్షులు సదాశివుని క్రిష్ణ మాట్లాడుతూ ఎస్ వి సి టి, పడాల ట్రస్టు వారు బాలికలకు సానిటరీ పాడ్స్ కూడా ఉచితంగా అందజేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రోగ్రాము కో ఆర్డినేటర్ దేవిరెడ్డి రమేష్ మాట్లాడుతూ, స్వామీబాబు వజ్రమ్మ చారిటబుల్ ట్రస్టు, పదాలా చారిరబుల్ ట్రస్టు లు సంయుక్తంగా ప్రోగ్రామే వారధిలో భాగంగా ఈ కార్యక్రమం తో పాటు పౌష్టికాహారం నోట్ పుస్తకాలు, కేరీర్ గ్యడెన్స్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైసిపి రాష్ట్ర ప్రచార కార్యదర్శి బంకుపల్లి లోకనాథ్ శర్మ మాట్లాడుతూ దసరా సందర్భంగా విద్యార్థులకు నూతన వస్త్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం, తల్లిదండ్రుల లేని విద్యార్థులకు చదువుకునేందుకు ప్రోత్సహించడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సాయి శ్రీనివాసశర్మ,కరుణ్, శ్రీదేవి, వి దివ్య, సాయి, సూరపు రామారావు, బొంగు లక్ష్మి నారాయణ, పి ఎల్ కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాలత్రిపుర సుందరీ దేవిగా అమ్మవారు.



**పాతపట్నం, సెప్టెంబ ర్ 22, మేజర్‌న్యూస్:** నేటి నుంచి ప్రారంభమైన దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు. మొదటి రోజు సోమవారం శ్రీ నీలమణి దుర్గ అమ్మవారు శ్రీ బాల త్రిపుర సుందరీ దేవిగా అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.స్థానిక ప్రజలు, భక్తులు తరలివచ్చి అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించు కున్నారు.

## విద్యుత్ స్తంభంలు ఏర్పాటు చేయాలి

**మున్సిపల్ కమిషనర్ రామారావును కోరిన కాలనీ వాసులు**



**పలాస, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం కాశీబుగ్గ రోటరీ నగర్ లో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు ను ఆ కాలనీ వాసులు కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఅర్ఎస్) కార్యక్రమాన్ని పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రామారావు అద్యక్షతన సోమవారం జరిగింది.ఈ కార్యక్రమంలో మొత్తం 11 దరఖాస్తులు రాగా అందులో కరెంటు స్తంభాలు కొరకు - 1, జనన, మరణ సర్టిఫికెట్లు కొరకు - 8, ఆస్తి పన్ను పేరు మార్పు కొరకు - 2 మొత్తం 11 దరఖాస్తులు వచ్చినట్లు కమిషనర్ రామారావు తెలిపారు. ఈ సందర్భంగా రోటరీ నగర్ 8 వ లైన్ లో నివసిస్తున్న ప్రజలు వీధిలో కరెంటు స్తంభాలు లేవని అందువలన క్రిమి కీటకాలు విష సర్పాలు వలన ఇబ్బందులు కలుగుతున్నాయి అని కనుక వెంటనే కొత్త కరెంటు స్తంభాలు వేసి రోటరీ నగర్ వాసులకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరినట్లు కమిషనర్ రామారావు తెలిపారు.

## నీలమణి దుర్గ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ఎంజీఆర్





**పాతపట్నం, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** ఉత్కలాంధ్రుళ ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గ అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ శరన్నవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజులు పాటు ఘనంగా జరగనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు పాతపట్నం శాసనసభ్యులు శ్రీ మామిడి గోవిందరావు గారు పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం జ్యోతి ప్రదీపన చేసి ఉత్సవాలు ప్రారంభించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మావిడి గోవిందరావు మీడియాతో మాట్లాడుతూ అమ్మవారి ఉత్సవాలు ప్రారంభించడం చాలా సంతోషకరమని అన్నారు. అలాగే ప్రతి దసరాకు అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులకు ఆలయం ప్రాంగణంలో వేలాది మందికి తన సొంత ఖర్చులతో అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో టి వాసుదేవరావు, ఆలయ సిబ్బంది, టిడిపి మండల అధ్యక్షులు పైల బాబ్జి, తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## జి యస్ టి తగ్గింపు నూతన శకానికి నాంది

**- బడుగు బలహీన వర్గాల ప్రజా నీకానికి అత్యంత ప్రయోజనం.**

**- తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ**



**కొత్తూరు, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** యన్ డి ఎ ప్రభుత్వం జి యస్ టి ని తగ్గించి మధ్యతరగతి మరియు పేదబడుగు వర్గాల ప్రజానీకానికి మేలుచేసే విధంగా యన్ డి ఎ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం నూతన శకానికి నాంది పలికినట్లు అని జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ అన్నారు. మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిన్నటి వరకు భారత దేశంలో క్లిష్ట పరిస్థితులు ఉండేవని, కొన్నింటి మీద పది, కొన్నింటి పై పన్నెండు శాతం తగ్గించారని,కొన్ని వస్తువులు పై పూర్తిగా జి యస్ టి తొలగించారని అన్నారు. దీనివలన నిత్యావసర వస్తువులు, హెూమ్ నీడ్స్ , గణనీయంగా ధరలు తగ్గాయని అన్నారు.ఇంత భారీగా పన్నులు తగ్గించడం భారత దేశ చరిత్రలో ఇదే ప్రధమమని ఆయన వెల్లడించారు. ఈ తగ్గింపు వలన ప్రతీ కుటుంబం ఆర్థికంగా చాలా బలోపేతం చెందుతాయని అన్నారు. జి యస్ టి తగ్గింపు వలన ప్రజలు సంతోషం జరుపుకొంటారని అన్నారు.ఈ తగ్గింపునకు కృషి చేసిన యన్ డి ఎ భాగస్వామ్య పక్షాలకు, ముఖ్యంగా కేంద్ర మంత్రి మండలి కి శ్రీకాకుళం జిల్లా ప్రజానీకం మరియు జిల్లా తెలుగుదేశం పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## ధర్మల్ క్రిటికల్ పవర్ ప్లాంట్‌తో ఉద్యోగ అవకాశాలు



**ఆమదాలవలస, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** ధర్మల్ క్రిటికల్ పవర్ ప్లాంట్ పై వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేయడం తగదని సరుబుజ్జిలి మండలం టీడీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి యండ రామారావు అన్నారు. సరుబుజ్జిలి మండల కేంద్రంలో టిడిపి నాయకులతో కలిసి సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ధర్మల్ పవర్ ప్లాంట్ వలన ఎటువంటి కాలుష్యం ఉండదని, దీనికి విజయవాడలో ఇబ్రహీంపట్నం పవర్ ప్లాంట్ నిదర్శనం అన్నారు. ధర్మల్ పవర్ ప్లాంట్ గురించి అవగాహన లేకుండా వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారని, నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకోవడం తగదన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం, నిరుద్యోగ యువత కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కూన రవికుమార్ ను విమర్శించే అర్హత వైసీపీ నాయకులకు లేదన్నారు. ధర్మల్ పవర్ ప్లాంట్ తో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగు పడడంతో పాటు జిల్లా అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే కూన రవికుమార్ కు మంచి పేరు వస్తుందనే భావనతో వైసీపీ నాయకులు కుట్రలు చేస్తున్నారని, ఇలాంటి కొట్టాలను ప్రజలు నమ్మవద్దని హేతవు పలికారు. ఈ సమావేశంలో మండల తెలుగుయువత అధ్యక్షులు డి.సింహాచలం, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈ.ప్రభాకర్, జిల్లా తెలుగు యువత కార్యవర్గ సభ్యులు కూన సంజీవ్, నియోజకవర్గం కార్యవర్గ సభ్యులు కోటి, సూర్యనారాయణ, రవికుమార్, రామచంద్రరావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# 688 పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణా టీకాలు

**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా సంయుక్త సంచాలకులు డా.బి. రాజగోపాల్ పర్యవేక్షణలో, సహాయ సంచాలకులు డా.ఎమ్.లోకనాధము , పశు వైద్యాధికారి డా.లఖినేని కిరణ్ కుమార్, డా.మెండ ప్రజ్ఞ చైతన్య ఆధ్వర్యంలో మండలంలో కమలనాభపురం, రేగులపాడు , చిన్నసాన గ్రామాలలో సుమారు 688 పశువులకు టీకాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధి సంక్రమిస్తే తీసుకోవాల్సిన నివారణ చర్యలను, వాటి వల్ల వచ్చే నష్టాలను పాడి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్థక శాఖ సిబ్బంది, శ్రీను, శంకర్, రాంబాబు, భూమిక, రోహిత్, నారాయణ, రైతులు తదితరులు బాగున్నారు.



# వినియోగదారులకు జీఎస్టీ కొత్త పన్నులపై అవగాహన కలిగి ఉండాలి

**: రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య వైస్ చైర్మన్ ఎల్ వీ చలం**



**పలాస, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** వినియోగదారులకు జీఎస్టీ కొత్త పన్నులపై అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య వైస్ చైర్మన్ లఖినాన వెంకటాచలం కోరారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న వస్తు సేవల పన్ను( జీఎస్టి) నేటి నుండి తగ్గింపు పట్ల వినియోగదారుల కి అవగాహన తప్పనిసరి అని అన్నారు.పేద,మధ్యతరగతి వినియోగదారులు కొనుగోలు చేసే దాదాపు 375 రకాల ఉత్పత్తులపై పన్ను రేట్లు తగ్గించడం వినియోగదారులకు కొంత ఊరట లభించిడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వంటగది సరుకులు కొన్ని,విద్యార్థి వినియోగించే పుస్తకాలు,పెన్నులు,స్టేషనరీ తదితరాలపై అలాగే ఇన్సూరెన్స్ కి సంబంధించి జీరో పన్ను విధించడం ఉపయోగకరమైనదని అన్నారు.రైతులు వినియోగించే ఎరువులు,పురుగు మందులు, ట్రాక్టర్లు పై 12 శాతం నుండి ఐదు శాతం తగ్గించడం నిత్యవసర సరుకులు 18 శాతం నుండి 5 శాతం తగ్గించడం ఔషధాలకు సంబంధించి 12 శాతం నుండి 5 శాతం తగ్గించడం,క్యాన్సర్ వంటి సంక్లిష్ట వ్యాధులకు వినియోగించే 36 ఔషధాలపై పూర్తి జీఎస్టీ తొలగించడం చాలా ఉపయోగకరమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి అమలు చేయనున్న నూతన విధానం పకడ్బందీ గా అమలు చేసేందుకు ఆదేశాలు జారీ చేయడం పట్ల వినియోగదారులు హర్షం తెలుపుతున్నారన్నారు.అయితే కొత్తగా టాక్స్ కి మార్పులను వినియోగదారులు విక్రయించేటప్పుడు అమ్మకపుదారులు టాక్స్ కు సంబంధించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.పాత ధరలకే అమ్మే విధంగా జరిగితే సంబంధిత జీఎస్టీ అధికారులకు వినియోగ దారులు ఫిర్యాదులు చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా షాపింగ్ మాల్స్,స్థానిక దుకాణ దారులు వినియోగదారుల సందేహాలపై అవగాహన కల్పించాలే తప్ప వారిపై అనుచితంగా వ్యవహరించరాదన్నారు.సంబంధిత శాఖల అధికారుల పర్యవేక్షణ చేసి వినియోగదారులకు బాసటగా నిలవాలని వెంకటా చలం కోరారు.

# షార్ట్ సర్క్యూట్ వలన గ్యాస్ సిలిండర్ పేలుడు

**వ్యక్తులకు తీవ్ర గాయాలు**







**గోపాలపట్నం, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** మేజర్ న్యూస్ జీవీఎంసీ 90 వార్డ విమాన నగర్ ప్రాంతంలో సంపంగిస్ సిగ్నేచర్ అపార్ట్మెంట్ ఫ్లాట్ నెంబర్ 302,మూడో అంతస్తు లో నివాసముంటున్న గృహిణి రాధ ఇంటి పని నిమిత్తం వాషింగ్ మిషన్ ఆన్ చెయ్యగా దాని నుండి షార్ట్ సర్క్యూట్ ఏర్పడిన కారణంగా వచ్చిన మంటలను చూసి భయానికి లోనై ఆమె నివాసముంటున్న ఇంటి నుంచి కిందకు రావడం జరిగింది. ఇంతలోనే మంటలు పూర్తిగా చెలరేగటంతో బాల్కనీలో ఉన్న గ్యాస్ సిలెండరు కి మంటలు వ్యాపించడంతో పెద్ద పేలుడు సంభవించింది అని స్థానికులు తెలిపారు ఈ పేలుడికి పక్కనే నివాసముంటున్న కొప్పిలి నవీన్ కుమార్ అనే వ్యక్తి హటావుటీన అపార్ట్మెంట్ కి చేరుకొని మంటలు ఆర్పే క్రమంలో నవీన్ కుమార్ కి తీవ్ర గాయాలయ్యాయి ఈ క్రమంలో ఆయనను స్థానికులు క్రిందకు తీసుకొని వచ్చి కేజీహెచ్ హాస్పిటల్ కి తరలించారు .అనంతరం స్థానికుల ఫిర్యాదు మేరకు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని వెంటనే అపార్ట్మెంట్ కరెంటును నిలిపివేశారు ఈ మేరకు అగ్నిమాపక సిబ్బంది పి. బాలకృష్ణ ,పడాలు , అర్జున్, లోనికి వెళ్లి పరిశీలించగా గ్యాస్ సిలిండర్ పేలడంతో ఇంట్లో పలు వస్తువులు ధ్వంసం అయ్యాయని తెలిపారు అంతేకాకుండా ఐదవ అంతస్తులో నివాసముంటున్న ఒక వ్యక్తిని సిబ్బంది కిందకు తీసుకు రావడం జరిగింది.ఈ ఘటనలో గాయపడిన మరియొక వ్యక్తిని ఆర్.వి .పాత్రుడిని సెవెన్ హిల్స్ కి తరలించారు ఘటన లో గాయపడిన వ్యక్తులను హాస్పిటల్ కి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించిన పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే గణబాబు తనయుడు మౌర్యసింహ, స్థానికులు తదితరులు.

## ఘనంగా ప్రారంభమైన

# దేవీ నవరాత్రులు



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో కోటబొమ్మాళిలో కళింగవైశ్య సంఘం అద్వర్యంలో సోమవారం నుండి దుర్గనవరాత్రుల పూజా మహెూత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఈ తొమ్మిది రోజులు పాటు ఉదయం, సాయంత్రం వేళల్లో భక్తులందరికి అమ్మవారు దర్శిన భాగ్యం కలుగుతుంది. అలాగే ప్రత్యేక పూజలు స్థానిక పురోహితులచే నిర్వహిం చబడునని నిర్వా హకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాధాలు స్వీకరించాలని సంఘం సభ్యులు కోరాడ ప్రసాద్ గుప్త, సకలాభక్తుల గణపతి, అనిల్, లాడి చిన్నబాబు, అందవరపు వినీత్‌కుమార్, తంగుడు మణికంఠలు కోరారు.

# కొత్తమ్మతల్లి ఉత్సవాలకు పటిష్ట పోలీసు బందోబస్తు

**- సీసీ,డ్రోన్ కెమెరాలుతో పటిష్ట నిఘా వ్యవస్థ**

**- శ్రీకాకుళం జిల్లా ఎస్పి కె.వి.మహేశ్వర రెడ్డి**



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** కొత్తమ్మతల్లి అమ్మవారి ఉత్సవాలకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి తెలిపారు. నేటి నుండి మూడు రోజులు పాటు జరిగే కొత్తమ్మతల్లి అమ్మవారి ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు కావున క్యూ లైన్ నిర్వహణ, భక్తుల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేసింది అని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి వెల్లడించారు.మూడు రోజులపాటు జరిగే కొత్తమ్మ తల్లి అమ్మవారి ఉత్సవాలు బందోబస్తు విధులు నిర్వర్తించడానికి వచ్చిన పోలీస్ అధికారులు, సిబ్బందికి సోమవారం సాయంత్రం కోటబొమ్మాళిలో జిల్లా ఎస్పీ విధి విధానాలు పై పై దిశ నిర్దేశాలు చేశారు. మూడు రోజులు పాటు జరిగే ఉత్సవాలకు ఎంతో విశిష్టత ఉందని,అమ్మవారు దర్శనం నిమిత్తం, జిల్లా,రాష్ట్రంలో పలు జిల్లాల తోపాటు, పక్క ఒడిషా రాష్ట్రం నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారని ప్రతి అధికారి,సిబ్బందికి కేటాయించిన విధులు నిబద్ధత,అప్రమత్తుతో నిర్వర్తించాలన్నారు.క్యూ లైన్ నిర్వహణ సక్రమంగా చేసి, భక్తులు తో మర్యాద పూర్వకంగా మాట్లాడి దర్శనానికి అవకాశం కల్పించాలని,సామాన్య భక్తులకు మొదటి ప్రాధాన్యత గా దర్శనం చేయించాలన్నారు.ముఖ్యంగా ట్రాఫిక్ విధుల్లో పాల్గొన్న సిబ్బంది ట్రాఫిక్ రద్దీ లేకుండా, భక్తులు వాహనాలు నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశాల్లో పార్కింగ్ చేసుకునేలా చూడాలన్నారు. శోభాయాత్ర,గ్రామీణ క్రీడలు,ఎగ్జిబిషన్, హెలికాప్టర్ టూరిజం,సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణలో అప్రమత్తంగా విధులు నిర్వహించి,జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బందోబస్తులో నిర్దేశించిన ప్రదేశంలో విధులు నిర్వహించడంతో పాటు రిలీవర్ వచ్చే వరకు పాయింటు వదలి వెళ్ళకూడదని తెలిపారు.సెకార్డ్ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.కామాండ్ కంట్రోల్ నుండి సి.సి.కెమెరాల, డ్రోన్ కెమెరాలు ద్వారా పర్యవేకించడం జరుగుతుంది.కావున అప్రమత్తంగా వ్యవహరిస్తూ విధులు నిర్వహించాలన్నారు. అమ్మవారి ఉత్సవాలు ప్రశాంతంగా, విజయవంతంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగేందుకు అన్ని శాఖల సమన్వయంతో విధులు నిర్వర్తించాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ ఉత్సవాలు మూడు రోజులపాటు జరుగుతున్న నేపథ్యంలో టెక్కలి డిఎస్పి లక్ష్మణరావు ఆధ్వర్యంలో అదనంగా మరో ఇద్దరు డీఎస్పీలు,సిఐలు,ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, క్రైమ్ టీమ్ పోలీసులు,స్పెషల్ పార్టీ పోలీసులు బృందాలతో సుమారు 800 మంది పోలీసు సిబ్బందితో ముందెన్నడూ లేనంతగా పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు. అంతే కాకుండా సీసీ కెమెరాలు, లైవ్ డ్రోన్లు, ఎల్ఈడి తెరలతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి జాతర ముఖ్య ప్రాంతాలలో నిఘా కట్టుదిట్టం చేస్తున్నట్లు తెలిపారు.

## తొమ్మిది రోజులు అన్నదాన కార్యక్రమాలు ప్రారంభించిన శ్యామల దీపికా



**అక్కయ్యపాలెం, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** ఉత్తర నియోజకవర్గం 24వ వార్డులో సాయిబాబా గుడి వద్ద శరన్నవరాత్రుల సందర్భంలో తొమ్మిది రోజులపాటు అన్నదాన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని శ్రీమతి శ్యామల దీపికా , శ్రీ సునీల్ అగర్వాల్ కొబ్బరికాయ కొట్టి శుభారంభం చేశారు. ఆలయ ఈవో ప్రసాద్ రావు మరియు పలువురు ప్రముఖులు పాల్గొని భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శరన్నవరాత్రి తొమ్మిది రోజులపాటు ఈ అన్నదాన కార్యక్రమం నిరంతరంగా కొనసాగనున్నది.

## ప్రకృతి సాగుతో వ్యవసాయం బాగు..



**నరసన్నపేట, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వ్యాజారి.నత్యనారాయణ సారధ్యంలో నరసన్నపేట మండలం దేవాది గ్రామంలో ధర్మాన .జగన్నాథరావు, ధర్మాన.అనిరినాయుడు, మెంద.శశిభూషణ్, భగిలేటు . రామారావు ప్రకృతి వ్యవసాయ రైతుల వరి పొలాలో సామూహికంగా 20 ఎకరాలు జిల్లేడు ద్రావణం డ్రోన్ తో స్ప్రేయింగ్ చేయడం జరిగింది. జిల్లేడు ద్రావణం పిచికారి చేయడం వల్లన వరి పంటలో రసం పిలిచే పురుగుల నివారిస్తాయి. అలాగే పంట గ్రోత్ పెరిగి, చేను నల్లగామారి ,గింజ నాణ్యత పెరిగి మొక్కకి నత్రజని, భాస్వరం పొటాషియం అందిస్తుంది. ముఖ్యంగా రసాయన ఎరువుల లేని లోటు తీరుస్తుంది. అలాగే డ్రోన్ వల్ల రైతుకు ఖర్చు తగ్గుతుంది. తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో డ్రోన్ సహాయంతో స్ప్రేయింగ్ చేయవచ్చుఅని ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ తోట. రమణ రైతుకు ప్రకృతి వ్యవసాయంపై సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కే రాజేశ్వరమ్మ, కమలమ్మ, రమాదేవి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## శ్రీ బాలా త్రిపురసుందరి అమ్మవారి అవతరణ



**అక్కయ్యపాలెం, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** శ్రీ శ్రీ శ్రీ దేవి నవరాత్రులు సందర్భంగా సోమవారం రేసపువానిపాలెం గ్రామం శాంతి స్వరూపిణి దేవి ఆలయంలో శ్రీ బాలా త్రిపురసుందరి అమ్మవారి అవతరణ అలంకరించడం జరిగినది, ఆలయమంతా అలంకారాలతో తీర్చిదిద్దబడింది. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేయబడినవి. గ్రామ ప్రజలందరూ విచ్చేసి అమ్మవారి దివ్య ఆశీస్సులు ప్రసాదములు స్వీకరించి, అమ్మవారి దివ్య అనుగ్రహాన్ని పొందడం జరిగింది.

## డాక్టర్ కృష్ణంరాజుకు ఘన సన్మానం



**అగనంపూడి, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** సీనియర్ వైద్య నిపుణులుగా డిసెంబరు 2006 నుండి అగనంపూడి లో పేద, గొప్ప అనే తారతమ్యం లేకుండా వృత్తే దైవంగా భావించి అందరికీ సమానంగా రుసుముతో సంబంధం లేకుండా, రోగిని ప్రేమిస్తే సగం రోగం తగ్గిపోతుంది అన్న ఆర్యోక్తికీ సంపూర్ణంగా కట్టుబడిన డాక్టర్ కృష్ణంరాజు. వైద్య సేవలు విస్తృతంగా అందించి, ఎన్నో ప్రాణాలు కాపాడిన డాక్టర్ వేటుకూరి కృష్ణంరాజును సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. హస్తవాసి వైద్యులుగా పెద్దలు, పేదలందరి మన్ననలను పొందిన డాక్టర్ వేటుకూరి కృష్ణంరాజు కొద్ది రోజుల్లో తను వైద్యం నేర్చుకున్న భీమవరం దరి కోపల్లె గ్రామ వాసులకు వైద్య సేవలు అందించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయం సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ తెలుసుకుని 19 సం. అగనంపూడి మరియు చుట్టుప్రక్కల వున్న ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు వైద్య సేవలు అందించి ముఖ్యంగా పేదల పాలిట పెన్నిధి గా పేరుగాంచిన డాక్టర్ వేటుకూరి కృష్ణంరాజు దంపతులకు కృతజత భావంతో అగనంపూడి సి డబ్ల్యు సి లో సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ సేవలు పొందిన అనేక మంది హాజరై అభినందించి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు గుదే సుశీల గజేంద్ర రావు, పట్వా రామ అప్పారావు మరియు సద్భావన సేవా సమితి అధ్యక్షులు పూర్ణానంద శర్మ, డాక్టర్ రామారావు, మడుగుల నరసింగరావు, నెల్లి శ్రీను, కొలుపాక అప్పారావు, నెల్లి తులసి, కరణం పైడిరాజు, సాయిన సన్యాసిరావు, సాలాపు అచ్చిబాబు, వంకర రాము,చిత్ర గణేష్,బి భాస్కర రాజు, ట్రస్ట్ ప్రతినిధులు, పెదమడక శివాలయం కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్ని, శాలువ లతో కృష్ణంరాజు దంపతులకు సన్మానం చేశారు. డాక్టర్ కూడా తనపై ఇంతటి ప్రేమ చూపిన అగనంపూడి వాసుల మనస్సులో స్థానము సంపాదించడం ఆనందంగా ఉందని సంతృప్తి తో మా కోపల్లె వెళ్తున్నాను అని అన్నారు.

## చదువుతోపాటు లోకజ్ఞానం అందించండి..



**నరసన్నపేట, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు పేడాడ దాలినాయుడు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నరసన్నపేట మండలంలోని ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రైవేటు పాఠశాలలన్నీ దసరా సెలవుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించవద్దని సూచించారు. తప్పనిసరిగా ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని అన్నారు. డ్రాప్ అవుట్ డేటాను, ఆపార్ పెండింగ్ డేటాను త్వరగా ఆన్లైన్లో పూర్తిచేయాలని తెలియజేశారు. విద్యార్థుల ప్రగతికి చదువుతోపాటు లౌకిక జ్ఞానాన్ని కూడా అందజేయాలని, సామాజిక స్పృహ రగిలించే విధంగా పాఠశాలలో కార్యక్రమాలను రూపకల్పన చేయాలని సూచించారు.

## దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



**హిరమండలం, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. కలశ పూజతో ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. ఉత్సవాల్లో భాగంగా స్థానిక పెద్ద కోరాడ వీధి నీలమణి దుర్గా దేవి ఆలయంలో అమ్మవారిని శ్రీబాల త్రిపుర సుందరి దేవి రూపంలో అర్చకులు అలంకరించారు. రమా సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో108 మంది మహిళలు లలితా సహస్రనామ పారాయణాన్ని పఠించారు. రామాలయంలో మహాలక్ష్మి దేవి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అలాగే అభయాంజనేయ స్వామి ఆలయం, పాత బస్టాండ్ , సుభలయ ఆర్ ఆర్ కాలనీ వద్ద కొండమ్మ తల్లి ఆలయం వద్ద కుంకుమ పూజలు నిర్వహిస్తున్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్తమ్మ తల్లి ఉత్సవాల వేడుకలకు సర్వం సిద్ధం

**- సామాన్య భక్తులకు సులభతరంగా దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు**

**- ఉత్సవాలు ఏర్పాట్లపై జిల్లా అధికారులకు మంత్రి దిశా నిర్దేశం**

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** కొత్తమ్మ తల్లి ఉత్సవాలకు ఈ ఏడాదితో వందేళ్లు. ఈ వందేళ్ల చరిత్ర నూ గుర్తుంచుకునే విధంగా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు. చరిత్రలో నిలిచిపోయేలా ఏర్పాట్లు ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఎప్పటికప్పుడు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూనే ఉన్నారు. ముఖ్యంగా చిన్నారులకూ, మహిళలకూ, వృద్ధులకూ ఏ ఇబ్బందీ రానివ్వకూడదు అని, వీఐపీలు వచ్చిన వేళ క్యూలైన్లు గంటల తరబడి నిలిచిపోకుండా అదే సందర్భంలో అసౌకర్యంకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే పోలీసు సిబ్బంది స్పష్టమయిన సూచనలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఇక్కడ గ్రామీణ క్రీడా పోటీలు ప్రారంభం అయ్యాయి. అలానే సాంస్కృతిక కార్యక్రమాలకూ కార్యాచరణ సిద్ధం అయింది. ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం కొత్తమ్మతల్లి అమ్మవారు కావడంతో.. మొక్కుల చెల్లింపునకు వచ్చే భక్తులకు ఏ అసౌకర్యం తలెత్తనివ్వవద్దని మంత్రి అచ్చెన్నాయుడు క్షేత్ర స్థాయిలో ఉన్న అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వైద్య – ఆరోగ్య శాఖ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోటబొమ్మాళి శ్రీ శ్రీ శ్రీ కొత్తమ్మతల్లి ఉత్సవాలకు ఉత్తరాంధ్రలోనే కాదు పొరుగు రాష్ట్రాలలో కూడా ఎంతో పేరుంది. అమ్మవారి ఉత్సవాలకు ఈ ఏడాదితో వందేళ్ళు పూర్తవుతున్నాయి. వేడుకలు రేపటి నుంచి మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఉత్తరాంధ్రుల కల్పవల్లిగా పేరున్న, ఇలవేల్పుగా పూజలు అందుకుంటున్న అమ్మవారిని దర్శించుకునేందుకు శ్రీకాకుళం జిల్లా నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు తరలి వస్తారు. ఈ నేపథ్యాన సులభ తర రీతిలో అమ్మవారిని దర్శించుకునేందుకు వీలుగా ఎక్కడికక్కడ క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. వ్యవసాయ శాఖామాత్యులు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలతో ఈ సారి వేడుకలకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేశారు.



## గుంటపల్లిలో ప్రారంభమైన కనకదుర్గ అమ్మవారి విజయదశమి మహోత్సవాలు



**పాయకరావుపేట, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** కనకదుర్గ అమ్మవారి విజయ దశమి మహోత్సవాలు గుంటపల్లి గ్రామంలో సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ప్రతి ఏడాది మాదిరిగా ఈ సంవత్సరం కూడా జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ గెద్దం బుజ్జి ఇంటి వద్ద నుండి అమ్మవారి పంచలోహ విగ్రహాలను పల్లకిలో భారీ ఊరేగింపుతో బాణసంచా పేల్చుకుంటూ అమ్మవారి ఆలయం వద్దకు తీసుకొచ్చారు.అనంతరం ఆలయ పండితులు అమ్మవారి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గెద్దం సుజాత,నామవరం పిఎసిఎస్ చైర్మన్ గెద్దం కన్నబాబు,గెద్దం చైతన్య,గెద్దం ఆకాష్,జనసేన ఉమ్మడి విశాఖ జిల్లాల సంయుక్త కార్యదర్శి పల్లి దుర్గారావు,కరెడ్ల దొరబాబు,సుంకర సూరిబాబు,కక్కల శ్రీను గ్రామస్తులు పాల్గొన్నారు

## దుర్గా మల్లేశ్వరి దేవాలయంలో దసరా నవరాత్రుల కలశ స్థాపన చేసిన స్పీకర్ సతీమణి పద్మావతి



**నర్సీపట్నం, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** దుర్గా మల్లేశ్వరి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి సతీమణి, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి కలశ స్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మావతి గారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కలశ స్థాపన చేశారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ దసరా మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు దేవదాయ శాఖ మరియు ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. నూతన ఆలయ కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కమిటీ కి సూచించారు. ఆలయ కమిటీ చైర్మన్ జంపా నాగేంద్ర రాజు మాట్లాడుతూ శ్రీ శ్రీ దుర్గా మల్లేశ్వరి అమ్మవారి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈరోజు మొదలుకొని అక్టోబర్ 4వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం సూర్యనమస్కారాలు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, సహస్రలింగార్చన, సోమవారం జ్యోతిర్లింగార్చన, మంగళవారం అభయాంజనేయ స్వామి పంచామృతాభిషేకం జరుగనున్నట్లు తెలిపారు. అమ్మవారి మూలా నక్షత్రం రోజున విద్యార్థులకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే ప్రతిరోజూ అన్నప్రసాదం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయశాఖ జిల్లా ఇన్స్పెక్టర్ ఉమాదేవి, ఈవో సాంబశివరావు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకులు పి వి ఎన్ మూర్తి , తదితరులు పాల్గొన్నారు.

## మొట్టమొదటిసారిగా జెడ్. బెన్నవరం లో యూరియా పంపిణీ



**రావికమతం, సెప్టెంబర్‌వి, మేజర్‌న్యూస్:** మండలంలో జెడ్. బెన్నవరం రైతు సేవ కేంద్రంలో మొట్టమొదటిసారిగా సోమవారం రైతులకు యూరియా పంపిణీ చేశారు.. ఈ కేంద్రానికి 15 టన్నుల యూరియాను కేటాయించడంతో సోమవారం చేరుకుంది. పంచాయతీలో కిత్తంపేట రైతులకు ఒకరోజు, మరుసటి రోజు జెడ్. బెన్నవరం, గంపవానిపాలెం రైతులకు యూరియా సరఫరా చేయాలని వ్యవసాయ అధికారి రమేష్ బాబు ఆదేశించారు. నిన్నటి వరకు ఈ సచివాలయ పరిధిలోని రైతులు యూరియా కోసం దొండపూడి రైతు సేవ కేంద్రం, కొత్తకోట పిఎసిఎస్ లకు వెళుతూ ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ విషయాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లారు . దీనికి స్పందించిన ఆయన జెడ్. బెన్నవరం రైతు సేవా కేంద్రంలో యూరియా పంపిణీకి చర్యలు తీసుకున్నారు. దొండపూడి, జెడ్. బెన్నవరం రైతు సేవా కేంద్రాలు ఒకే క్లస్టర్ లో ఉన్నందున గత కొంతకాలంగా దొండపూడి రైతు సేవ కేంద్రానికి యూరియా కేటాయించి రెండు సచివాలయాల రైతులకు పంపిణీ చేసేవారమని రైతులు ఇబ్బందుల దృష్ట్యా గన్నవరంలోనే యూరియా పంపిణీకి చర్యలు తీసుకున్నమని వ్యవసాయ శాఖ అధికారి రమేష్ బాబు తెలిపారు. తమ విజ్ఞప్తి మన్నించి గ్రామంలో యూరియా సరఫరాకు చర్యలు తీసుకున్న అధికారులకు మండల టిడిపి పార్టీ ఉపాధ్యక్షుడు సాలాపు రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## దుర్గాదేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభం



**దేవరాపల్లి, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్:** మండలంలోని ఏ. కొత్తపల్లి, రైవాడ, దేవరాపల్లి తదితర గ్రామాల భక్తులు సోమవారం దుర్గాదేవి శరన్నవరాత్రులు ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. గ్రామ పొలిమేరల నుండి డప్పు వాయిద్యాలు నడుమ భవాని మాలాదారులు, మహిళలు అమ్మవారి శరణు ఘోషను వినిపిస్తూ దుర్గాదేవి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి ఆయా గ్రామాల ఆలయాలు, మండపాల్లో ప్రతిష్టించి వైభవంగా పూజలు జరిపారు. దీంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. విజయదశమి అక్టోబర్ 2 వరకు అమ్మవారిని రోజుకో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం దుర్గాదేవి విగ్రహాలను నిమజ్జనం చేసి శరన్నవరాత్రులకు ముగింపు పలుకుతారు. రైవాడలో స్థానిక ఏరకాలమ్మ తల్లి ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేసి భవాని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.దేవరాపల్లి లోని నాయుడు వీధి, రైవాడ అతిథి గృహం సమీపంలోని వరసిద్ధి వినాయక ఆలయంలో దుర్గాదేవి విగ్రహాలను నెలకొల్పారు. ఏ. కొత్తపల్లిలో చెంచయ్య యూత్ ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహం ఏర్పాటు చేసి పూజలు జరిపారు. దేవి శరన్నవరాత్రులు ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక ఉమామహేశ్వరి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసేందుకు ఆయా గ్రామాల ప్రజలు సన్నాహాలు చేస్తున్నారు

## జీఎస్టీ పన్నుల తగ్గింపునకు మోడీ, నిర్మల సీతారామన్ లకు పాలాభిషేకం

**: బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కూండ్రపు నాయుడు బాబు**



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం :నిత్యావసరాలు, ఆహార పదార్థాల పైన పన్ను 18 శాతం 12% నుంచి, ఐదు శాతం, జీరో శాతం తగ్గింపు తీసుకురావడం అనేది గొప్ప విషయమని, మండల కేంద్రంలో సోమవారం బీజేపీ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కూండ్రపు నాయుడు బాబు ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాజాన సన్యాసినాయుడు, భాజపా నాయకులు ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయుడు మాట్లాడుతూ మధ్యతరగతి, దిగువ మధ్యతరగతిని దృష్టిలో పెట్టుకొని తీసుకువచ్చిన ఈ పన్ను తగ్గింపులు, స్వతంత్ర భారతదేశంలో వచ్చిన గొప్ప పన్ను సంస్కరణలో ఒకటిగా నిలబడుతుంది అన్నారు.ఈ విప్లవాత్మక సంస్కరణలు తెచ్చిన మోడీకి, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బండారు నాయుడు, కర్రీ వెంకటస్వామి నాయుడు, మట్టా నూకరాజు,పీలా శ్రీను, జోగినాయుడు, పార్టీ నాయుకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర పద్ధతులు తప్పనిసరి

**– అనవసరంగా పురుగుమందులు వాడొద్దు**

**– వ్యవసాయ పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి భవాని**

**అచ్చుతాపురం, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** ప్రస్తుతం వరి మవిళ్ళులో ఆకుముడత పురుగు ఆశించిందని, కొన్ని పొలాల్లో పొటాషియం లోపం గమనించామని అనకాపల్లి ప్రాంతం వ్యవసాయ పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్. బి. భవాని అన్నారు. సోమవారం కొండకర్ల, తిమ్మరాజుపేట, హరిపాలెం, జగ్గన్నపేట గ్రామాలలో, శాస్త్రవేత్తల బృందం, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పర్యటించింది. బీసీటీ–కృషి విజ్ఞాన కేంద్రం సస్యసేద్య



శాస్త్రవేత్త డా. వాన ప్రసాదరావు, వ్యవసాయ అధికారి శంకర గోవింద్ లతో కూడిన బృందం ప్రస్తుత వరి పంటలను పరిశీలించారు. ముదురు ఆకులు అంచుల నుంచి పసుపు రంగుకు మారడం ద్వారా పొటాషియంలోపం గమనించామని, సవరణకు 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ అలాగే 10 కిలోల యూరియా ఎకరాకు చల్లాలని సూచించారు. ఆకు ముడత పురుగు ఆశించిన చోట ఆకుల మధ్యలో పురుగు ఉండి ఆకుపచ్చని పదార్థాన్ని గోకితిని వేయడం వలన ఆకులు తెల్లగా మారిపోతున్నాయని వివరించారు. నియంత్రణకు క్లోరోపైరీఫాస్ 2.5 మీ. లీ , ప్రొఫెనోఫోస్ 2 మీ. లీ లేదా ఎసిఫేట్ 1.5 గ్రా.మందును లీటర్ నీటిలకి కలిపి పొలంలో నీటిని తీసివేసి బాగా తడిచేలా పిచికారి చేసుకోవడం ద్వారా నియంత్రించవచ్చునని తెలిపారు. అక్కడక్కడ పాము పొడ తెగులు గమనించడం జరిగింది. దీని నివారణకు హెక్సా కొనజోల్ 2 మీ లీ. లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అని తెలిపారు మోతాదుకు మించి ఎరువులను వాడడం ద్వారా చీడపీడల ఉధృతి పెరిగే అవకాశం ఉందని, అలాగే నియంత్రించటం కూడా కష్టమవుతుందని, కాబట్టి నిర్దేశించిన మోతాదులో మాత్రమే ఎరువులు వాడాలని రైతులకు వివరించారు. క్షేత్ర సందర్శనలో అభ్యుదయ రైతులు, శరగడం పరశురాం పాల్గొన్నారు.

## అచ్చన్న చెరువులో రాత్రి సమయంలో మట్టితోవ్వుతున్న వారిపై చర్యలు తీసుకోండి అంటూ

# అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఆఫీసులో ఫిర్యాదు

**అచ్చుతాపురం, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** మండలములో ఎర్రవరంలో ఉన్న అచ్చన్న చెరువు తవ్వకాలు నిలుపుదల చేయాలని కోరుకుంటూ జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన ఎర్రవరం గ్రామానికి చెందిన కర్రీ సాయి మండలంలో ఎర్రవరం గ్రామంలో ఉన్నటువంటి అచ్చన్న చెరువు సర్వే నెంబరు 148 వన్ బి లో 5 ఎకరాల 80 సెంట్లు ఎల్పీ నెంబర్ 1603 149 సీలో 7 ఎకరాల 20 సెంట్లు ఎల్పీ నెంబర్ 18 66 ఇందులో మా గ్రామానికి చెందిన సుమారుగా 200 మంది కుటుంబాలు ఈ యొక్క చెరువుపై ఆధారపడి జీవిస్తున్నారు ఇదివరకే జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి సంవత్సరం ఉపాధి పొందుతూ జీవనం సాగిస్తున్నారు 2014 అప్పటి తెలుగుదేశం పార్టీ హయంలో నీరు మీరు కార్యక్రమం ద్వారా అచ్చన్న చెరువును 10 లక్షలతో తీసి ఉన్నారు 2003 సంవత్సరం ఏషియన్ పెయింట్స్ పరిశ్రమ సిఎస్ఆర్ నిధులతో 19 లక్షలతో అచ్చన్న చెరువుని గుట్టలు కట్టడం జరిగింది.చేసి దానికి అనుగుణంగా క్లోజ్ ఏర్పాటు చేసే రైతులకు ఎప్పుడు కావాలంటే అప్పుడు ఉపయోగపడే విధంగా నిర్మాణం చేశారు రైతులకు చెరువు వ్యాపారం రీత్యా అన్ని విధాల ఉపయోగపడేలా ఉంది ప్రస్తుతం ఉన్నటువంటి గ్రామానికి చెందిన స్థానిక కూటమి నాయకులు అక్రమంగా అచ్చన్న చెరువు మట్టిని రాత్రి సమయంలో తరలిస్తున్నారు ఈ విధంగా మట్టి తరలించి పోవడం కారణంగా ప్రమాదకరంగా లోతు ఏర్పడేలా పెద్దపెద్ద గోతులు ఏర్పడ్డాయి పశువులు మేకలు గొర్రెలు అందులో దిగినట్టయితే తిరిగి బయటకు రాణి పరిస్థితి ఏర్పడుతుంది ఏషియన్ పెయింట్ పరిశ్రమ సి ఎస్ ఆర్ నిధులు అలాగే ప్రభుత్వం నిధులతో లక్షల రూపాయలు ఖర్చు చేసి రైతులకు ఉపయోగపడే టైం పడుతుంది అభివృద్ధి చేసినప్పటికీ కూటమి ప్రభుత్వం అక్రమంగా తరలించి పెద్దపెద్ద గుంతలు పెట్టి రైతులకు చెరువు నీరు నీరు ఉపయోగంగా చేస్తున్నారు ఈ విషయమై పలుమార్లు. స్థానిక తాసిల్దార్ కి వినిపించుకున్నాము అలాగే గ్రామంలో రాత్రి సమయంలో లారీలు నడుపుకొని తాసిల్దార్ కి తెలిపిన ప్రయోజనం లేకపోయింది అలాగే ప్రతి రోజు రాత్రి సమయంలో మట్టిని తరలించక పోవడానికి రెండు ప్రోక్లైన్ మిషన్లు అక్కడే ఉంచారు వాటిని వెంటనే అక్కడి నుంచి తరలించాలని కోరుతున్నాను కావున కలెక్టర్ మా గ్రామంపై దయుంచి మా గ్రామానికి చెందిన అచ్చన్న చెరువును కాపాడి రైతులకు వ్యవసాయానికి మాత్రమే ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అందరూ ఏకమై కోరుకుంటున్నాము.




## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ గెద్దం బుజ్జి



**పాయకరావుపేట, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట మండలం మాసాహెబ్ పేట గ్రామానికి చెందిన గెడ్డమూరి నాగేశ్వరరావు ఇటీవలె అనారోగ్య కారణాలతో శస్త్ర చికిత్స చేయించుకున్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ నుండి రూ.101595 గెడ్డమూరి నాగేశ్వరావుకి మంజూరు కాగా ఆ చెక్కును సోమవారం జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి అందించారు.ఈ కార్యక్రమంలో నామవరం పిఏసిఎస్ చైర్మన్ గెడ్డం కన్నబాబు,పల్లి దుర్గారావు,కూటమి నేతలు సుంకర సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ పై చోడపల్లి సచివాలయంలో అవగాహన కార్యక్రమం



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 22, మేజర్స్‌న్యూస్:** అచ్చుతాపురం మండలంచోడపల్లి సచివాలయంలో ఉన్న చోడపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో స్వస్థ నారి స్వష్ట పరివార్ అభియోగ కార్యక్రమం సోమవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ మాట్లాడుతూ శ్రీ ఆరోగ్య భద్రత గురించి తెలిపారు తీసుకోవలసిన జాగ్రత్తలు ముఖ్యముగా ఎదుర్కొంటున్న నోటి రొమ్ము గర్భం కు వచ్చే క్యాన్సిల్ గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు సమస్యలపై ఆహారం గురించి వివరించారు గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమం మరియు బీపీ షుగర్ హెచ్ పి పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచులు గండిపోయిన భాను వెంకట్ ధర్మ రెడ్డి డ్రీమ్స్ నాయుడు పంచదారుల పైడ్రాజు డాక్టర్ లిఖిత డాక్టర్ శ్రావ్య పంచాయతీ కార్యదర్శులు మరియు వైద్య సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఎటువంటి అనుమతి లేకుండా రాత్రి సమయములో మద్యం నాట్ సార అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**అచ్చుతాపురం, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం పూడిమడక శివారు కడ పాలెం గ్రామస్తులు ఎరిపిల్లి కాసులు జిల్లా కలెక్టర్కు రాసుకున్న ఫిర్యాదులు పూడిమడక వైన్ షాప్ దగ్గరలో ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసి మద్యం సిట్టింగ్ లకు ప్రోత్సహించి గ్రామంలో అల్లరిలకు ప్రోత్సహిస్తున్న ఎరుపెల్లి గంటల రావు అనే వ్యక్తిపై చర్య తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.ఎరుపెల్లి గంటల రావు తండ్రి రాజయ్య అనే వ్యక్తి పూడిమడక గ్రామంలో వైన్ షాప్ దగ్గరలో దుకాణం ఏర్పాటు చేసి నాశరకం వస్తువులను ఉపయోగించి ప్రజలకు అమ్మడంతో ప్రజలు అనారోగ్యం పాడిన పడుతున్నారు ఇదే కాకుండా వైన్ షాప్ పక్కన మద్యం తాగించేందుకు సిట్టింగ్ ఏర్పాటు చేసి గ్రామంలో ఎటువంటి పర్మిషన్ లేకుండా అమ్మకాలు జరిగే విధంగా ప్రోత్సహిస్తున్నారని సీత పొలంలో ఉన్న తన భూములో జీడి తోటలో గుట్టు చప్పుడు కాకుండా రాత్రులు పగలు లేకుండా గ్యాస్ స్టవ్ పైన నాటు సారవంట చేస్తూ పక్కనే ఉన్న కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు అలాగే తన షాపులో నాటు సారా అమ్ముతున్నరని ఈ వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుకుంటూ సోమవారం అనకాపల్లి జిల్లా కలెక్టరేట్లో వందనాలు.




## వీరభద్ర పేటలో త్రాగునీటి కోసం గిరిజనుల ఆందోళన



**దేవరాపల్లి, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** మండలంలోని తామరబ్బా పంచాయతీ శివారు వీరభద్ర పేట గ్రామంలో తాగునీటి కోసం గిరిజనులు ఆందోళన చేపట్టారు. సోమవారం గిరిజనులు చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి బి టి దొర మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 15 కుటుంబాలు నివసిస్తున్న ఆ గ్రామంలో ఇటీవల ఆర్ బ్ల్యూ ఎస్ అధికారులు ఇంటింటి కొళాయిలు ఏర్పాటు చేశారన్నారు. వీరభద్ర పేట గ్రామానికి రోడ్డు పనులు జరుగుతుండడంతో త్రాగునీరు పైప్ లైన్ పైకి తేలిపోయి ఆ గ్రామానికి నీరు వెళ్ళే మెయిన్ పైప్ లైన్ కట్ అయింది. దీంతో గిరిజనులకు త్రాగు నీరు రాకపోయేసరికి వీరభద్ర పేట గ్రామం నుంచి త్రాగునీరు ట్యాంకు వద్దకు వెళ్లి ఆ గ్రామస్తులు బిందెలతో తెచ్చుకోవడం జరుగుతుందన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు జలజీవన్ మిషన్ పథకాన్ని పునరుద్ధరించే వీరభద్ర పేట గ్రామానికి తాగునీరు అందించాలని గిరిజనులు కోరారు. ఈ సమస్యను పరిష్కారం చేయకపోతే మండలంలో ఎంపీడీవో ఆఫీస్ ఎదుట ధర్నా చేస్తామని గిరిజన సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జరత ఈశ్వరరావు, తామర్ల బుచ్చిబాబు, మహిళలు పాల్గొన్నారు.

## దేవరాపల్లిలో భారీ వర్షం

**దేవరాపల్లి, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లో సోమవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలన్ని జలమయంమయ్యాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు కారణంగా రైవాడ జలాశయంలో వరద నీరు భారీగా వచ్చి చేరుతుంది. దీంతో జలాశయంలో పుష్కలంగా నీటి నిల్వలు పెరిగాయి. జలాశయం అత్యధిక నీటిమట్టం 114 మీటర్లు కాగా సోమవారం నాటికి 113.30 మీటర్లు వద్ద నమోదయింది. జలాశయంలోకి 1800 క్యూసెక్కులు వరద నీరు వచ్చి చేరుతుంది. రెగ్యులేటింగ్ గేటు ద్వారా శారదా నదిలోకి 900 క్యూసెక్కుల నీటిని యధావిధిగా విడుదల చేస్తున్నట్లు జలాశయం డిఈ ఆర్. సత్యం నాయుడు తెలిపారు.



## గొలుగొండ ఎమ్మార్వో శ్రీనివాసరావు భూ అక్రమలపై చర్యలు తీసుకోవాలి అంటూ భారీ ర్యాలీ

**నర్సీపట్నం, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** ఏపీ ఆదివాసి సంఘం. ఆదివాసి సంఘర్ష మోర్చా సంయక్తంగా గొలుగొండ ఎమ్మార్వో శ్రీనివాసరావు భూ అక్రమములపై చర్యలు తీసుకోవాలంటూ ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి అబిద్ సెంటర్ మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు గిరిజనులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనకాపల్లి జిల్లా పరిధిలోగల షెడ్యూల్డ్ ప్రాంతాలకు రక్షణ లేదని భూములకు విలువ పెరిగిపోవడంతో భూమాపియా రంగంలోకి దిగి అవినీతిపరులైన రెవిన్యూ అధికారులకు భారీగా లంచాలు ఆశ చూపి రికార్డులు మార్చేస్తున్నారని అన్నారు. గొలుగొండ ఎమ్మార్వో శ్రీనివాసరావు పాత మల్లంపేట రెవెన్యూ గ్రామ పరిధిలో గదవ కులానికి చెందిన ఆదివాసీల సాగు అనుభవంలో ఉన్న 36 ఎకరాలను రికార్డు మార్చేశారని పాత మల్లంపేట శివారు బుడ్డడు పాడు గ్రామంలో 26 రకాల భూమిని రంగారెడ్డి జిల్లాకు చెందిన వ్యక్తికి సాగులో ఉన్నట్లుగా దొంగ పంచనమ ఇచ్చారని తెలిపారు. నెలలు తేడాలోని ఆదివాసీల సాగులో ఉన్న 62 ఎకరాలు భూమికి నష్టం కలిగించారని అన్నారు. అడ్డగోలుగా రికార్డులు మార్చేస్తున్న ఎమ్మార్వో వీఆర్వో ఆర్ఐ సర్వేర్లు పై చర్యలు తీసుకోవాలని ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందజేసి న్యాయం కోర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘం నాయకులు రైతులు భారీగా హాజరయ్యారు.

# మహిళ ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**– పి హెచ్ సి వైద్యాధికారిణి ఈ. పూజ్య మేఘన**



**దేవరాపల్లి, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహిళా ఆరోగ్య వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని దేవరాపల్లి పీహెచ్సీ వైద్యాధికారిని ఈ. పూజ్య మేఘన అన్నారు. స్వస్తి నారి స్వసక్తి అభియాన్ మెడికల్ ప్రోగ్రాం ను మండలంలోని మారేపల్లి గ్రామంలో సర్పంచ్ ఆవుగడ్డ కన్నతల్లి ఆధ్వర్యంలో సోమవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 161 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. దేవరాపల్లి పీహెచ్సీ వైద్యాధికారి పూజ మేఘనాతో పాటు ఆయుష్ వైద్యాధికారిణి జి గిరిష్మా రోగులకు వైద్య పరీక్షలు చేశారు. ఇందులో గర్భిణీలకు, కిషోర్ బాలికలకు ఆరోగ్యాన్ని పరిశీలించారు. గుండె జబ్బులు, నోటి క్యాన్సర్, మధుమేహం, గర్భాశయం క్యాన్సర్ వంటి సమస్యలకు తగిన వైద్య సలహాలు చికిత్సలు అందించారు. రక్తహీనత, సికిల్ సెల్ అనీమియా, హిమోగ్లోబిన్ పరీక్షలు చేశారు. అదేవిధంగా పోషకాహారం పై అవగాహన, ఆయుర్వేద వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ఆవుగడ్డ రామ్మూర్తి నాయుడు, కోటిపల్లి నాయుడు, సి హెచ్ ఓ ఎం. ఆనంద్, సూపర్వైజర్ జి. కె పుష్పరాజు, ఎంఎల్ హెచ్పి విజయ భార్గవి, అన్ని గ్రామాల ఎంఎల్ హెచ్ పి లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాడ్రాపల్లి లో దుర్గాదేవి భక్తులకు మల్ల రాజేష్ ఆధ్వర్యంలో అన్న సమారాధన



**మునగపాక, సెప్టెంబర్ 23, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో దుర్గాదేవి నవరాత్రుల మహోత్సవం సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్,ఉత్తరాంధ్ర జనసేన ఇంచార్జ్ సుందరపు వెంకట సతీష్ కుమార్ దివ్య ఆశీస్సులతో గత ఏడాది నుండి భవాని భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం సోమవారం నుండిప్రారంభించడం జరిగినది, అలాగే ప్రతి ఏటా శ్రీ పారిపెల్లమ్మ తల్లి పండు గ సమయంలో అన్న సమారాధన,నిర్వహించడం,మల్ల రాజేష్ . ఇచ్చిన మాట ప్రకారం మన దుర్గామాత ఆశీస్సులతో ఈ ఏడాది కూడా అన్న సమారాధన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అయినటువంటి పెతకం శెట్టి రామజోగి నాయుడు,, మల్ల అప్పలనాయుడు,సూరిశెట్టి రాము, పెద్దకంశెట్టి లీల భాస్కర రావు,కాండ్రేగుల రామారావు,, కాండ్రేగుల శ్రీను,దుంగ గణేష్ మరియు వాడ్రాపల్లి యూత్, దేవి సంఘంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర రహదారుల అభివృద్ధి చైర్మన్ ప్రగడ నాగేశ్వరావు



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుని విశాఖపట్నం నావెల్ కోస్టల్ బ్యాటరీ లో మర్యాదపూర్వకంగా రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరావు కలవడం జరిగింది. కలిసి ఆయనతో ఎలమంచిలి నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై వివరించారు సమస్యలను త్వరలోనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు అని అన్నారు.

# నాగులపల్లి లో అభయాన్ ఆరోగ్య శిబిరం



**మునగపాక, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** మండలం, లో నాగులపల్లి గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, ఆరోగ్య ఉప కేంద్రంలో స్వస్థ నారీ ససక్త్ పరివార్ అభియాన్ఆరోగ్య శిబిరం సోమవారం జరిగింది,. ఈ కార్యక్రమంలో మునగపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. ఎన్.విమల గిరి, స్త్రీల వైద్య నిపుణులు డా. ఎం.నాగలక్ష్మి స్త్రీలకు వైద్య సేవలు అందజేశారు. స్త్రీలందరికీ రక్తపోటు, మధుమేహం, నోరు, బ్రెస్ట్, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ పరీక్షలు చేయడం జరిగింది. విధిగా మహిళలు అందరూ తరచుగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకొని, వ్యాయామం వంటి వాటిని మన దైనందిక జీవితంలో ఒక భాగం చేసుకోవాలని తెలియజేశారు. వివిధ దశలలో తీసుకోవలసిన పోషకాహారం గూర్చి, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ( అంగన్వాడీ) వారు, వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జామి చిన్నమ్మలు, ఉప సర్పంచ్ గోసాల గోవిందా,పిఎసిఎస్ చైర్మన్ ఎల్లపు భాస్కర్ రావు స్థానిక కూటమి నాయకులు ఆడారి నాయుడు , మునగపాక పి హెచ్ సి, సిహెచ్ఓ,ఆర్.దేవకాంత, ఏఎన్ఎం సౌజన్య, రాములమ్మ, శోభారాణి, స్వాతి, ఎం.ఎల్ హెచ్పి, ఆశ జ్యోతి, భవాని,ఆశా కార్యకర్తలు, కుమారి, అరుణ,అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# దుర్గ భవాని ఆలయంలో అన్న సమారాధన కార్యక్రమం



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 22 ,మేజర్‌న్యూస్:** మండలంలో మోసయ్య పేట గ్రామంలో వెలిసి యున్న శ్రీ గౌరీ పరమేశ్వరుల ఆలయం వద్ద ఉన్న శ్రీ దుర్గా భవాని ఆలయంలో సోమవారం నుండి నవరాత్రి పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యే కావున సోమవారం నుండి అమ్మవారు ఆలయం వద్ద రెండో తారీకు వరకు మాలధారణ చేసిన దుర్గ భవాని లకు స్వామీలకు గురుస్వామి ఎల్లపు వెంకట్రావు ఆధ్వర్యంలో నిత్య అన్నసమ్రాధన కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు.

# బొడ్డపాడులో గోకులం షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**దేవరాపల్లి, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** మండలంలోని తామరబ్బా పంచాయితీలో గోకులం షెడ్ల ఉపాధి హామీ నిధులతో గోకులం షెడ్ నిర్మాణానికి స్థానిక టిడిపి నాయకులు సోమవారం శంకుస్థాపన చేశారు. మాడుగుల నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి కృషితో మాజీ ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, రైవాడ ప్రాజెక్టు చైర్మన్ పోతల పాత్రు నాయుడు సహకారంతో గోకులం షెడ్లు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని గిరిజన నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. తామరబ్బ గ్రామ పంచాయతీలో బొడ్డపాడు గ్రామంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ టోకూరు రాజబాబు, గ్రామ శాఖ అధ్యక్షులు శెట్టి మంగరాజు, టిడిపి సీనియర్ నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు మొసలి తమ్మయ్య, జనసేన పార్టీ రంగిసింగి పెద్ద ప్రసాద్ (మండల గిరిజన సంఘ అధ్యక్షులు) వంతు సోమన్నదొర (స్కూల్ కమిటీ చైర్మన్ బొడ్డపాడు) టిడిపి కార్యదర్శి నాయకులు జడ్డేటి రాము, కథరాజు ప్రసాద్, కడారి శ్రీను, టిడిపి నాయకులు మొసలి పైడి రాజు, గ్రామ వి ఆర్ పి అప్పలరాజు, కోసూరు ఈశ్వరరావు, కోసూరి రవి తదితరులు పాల్గొన్నారు.

# రైవాడలో ఏడు అడుగుల గిరి నాగు పట్టివేత

**దేవరరాల్లి, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** మండలంలో రైవాడ కాలువ సమీపంలో సోమవారం సాయంత్రం సుమారు 7 అడుగులు పొడవున్న గిరినాగు సంచరించింది. దానిని గమనించిన స్థానికులు భయాందోళన చెందారు. సమాచారం అందుకున్న ఈస్టర్న్ ఘాట్స్ వైల్డ్ సొసైటీ బృంద సభ్యుడు కృష్ణ ఘటన స్థలానికి చేరుకొని గిరి నాగును బంధించారు.



దానిని సమీప అటవీ ప్రాంతంలో విడిచిపెడతామని కృష్ణ వివరించారు. ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

# కళ్యాణపులోవ రిజర్వాయర్ పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రావికమతం, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** మండలంలో చీమలపాడు పంచాయతీ కళ్యాణపులోవ రిజర్వాయర్ పరిసరాల ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ అంబేద్కర్ సోమవారం తెలిపారు. రిజర్వాయర్ గరిష్ట నీటిమట్టం 464 అడుగులు కాగా ఇటీవల కురుస్తున్న వర్షాలకు రిజర్వాయర్లో ప్రస్తుత నీటిమట్టం 457.20 అడుగుల స్థాయిలో ఉందన్నారు. ఇన్ ఫ్లో 300 క్యూసెక్కులు ఉన్నందున 100 క్యూసెక్కులు నీటిని కాలువల ద్వారా విడుదల చేస్తున్నామని ఆయన చెప్పారు.



భారీ వర్షం కురిసిన పక్షంలో రిజర్వాయర్ నీటి మట్టాన్ని స్థిరీకరించేందుకు కాలువల్లోకి మరింత ఎక్కువ క్యూసెక్కుల నీరును విడుదల చేసే అవకాశం ఉందన్నారు. ఈ కారణంగా రిజర్వాయర్ పరివాహ ప్రాంత ప్రజలు , రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఈ విషయాన్ని 10 గ్రామాల్లో దండోరా వేయించాలని పంచాయతీ కార్యదర్శిలకు ఆదేశించారు.

# యంగ్ మెన్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వైభవంగా దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

పరవాడ, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్: గ్రామంలో యంగ్ మెన్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గ దేవి నవరాత్రులు మహోత్సవాలు సందర్భంగా దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం పరవాడ మాజీ సర్పంచ్,అసోసియేషన్ వ్యస్థాపకులు చుక్కా రాము నాయుడు దంపతులు చేతులు మీదుగా నిర్వహించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా చుక్కా రామునాయుడు మాట్లాడుతూ దుర్గ మాత ఆశిశులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంకు ముఖ్య అతిథిగా పరవాడ వైకాపా రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు విచ్చేసి అమ్మవారి దర్శనం చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో పరవాడ మాజీ సర్పంచ్ పైల అప్పారావు, వార్డు మెంబెర్స్ పోతల అప్పలనాయుడు,గండి ఈశ్వరరావు,చుక్కా వెంకటలక్ష్మి, పయిల అప్పలనాయుడు సత్యవేణి,టీడీపీ నాయుకులు పైల రామచంద్రరావు, అసోసియేషన్ పెద్దలు రొంగలి అప్పలనాయుడు,గండి శ్రీనివాసరావు,కుంద్రపు చినబాబు, పరవాడ జగదీష్,చుక్కా నోమో,గండి సన్యాసిరావు,రెడ్డి నారాయణరావు బీజేపీ నాయుకులు కుంద్రపు సోమునాయుడు,గండి నమోబాబు,కూటమి



నాయుకులు రెడ్డి శ్రీనివాసరావు,బొద్ధపు అయ్యాబాబు,చీపురుపల్లి సన్యాసిరావు, గండి గోవింద్,గండి మహేష్,బొడ్డు కోటిబాబు,బండారు రాజు, అసోసియేషన్ సభ్యులు గండి సురేష్,బొడ్డు బుజ్జి,చుక్కా వాసు,బండారు ఆనంద్,చుక్కా గోపి,ద్వారపూడి శ్రీనివాసరావు,రెడ్డి సింహాచలం,సిద్ధనాతి దేముడు, చుక్కా అప్పలనాయుడు,బొడ్డు శ్రీధర్,తేలు రమణాజీ,రాజాన రమణ,గండి అప్పారావు,చుక్కా పైడిం నాయుడు, రాజాన దివాకర్,చుక్కా కుమార్ తదితరులు మరియు అధిక సంఖ్యలో భవానీలు,మహిళలలు పాల్గొన్నారు.

# తానం లో దేవి నవరాత్రులు ప్రారంభం



**పరవాడ, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** దుర్గాదేవి నవ రాత్రుల్లో భాగంగా ఈరోజు తానాంగ్రామంలో ఆదర్శ మోటార్ వర్కర్స్ యూనియన్ వారి ఆధ్వర్యంలో దుర్గా దేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తానం గ్రామ సర్పంచ్ కన్నూరు దేవి వెంకటరమణ దంపతులు తొలి పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పైల జగన్నాథ రావు , ఎంపీటీసీ సభ్యురాలు రొంగలి సునీత గోపాలకృష్ణ, వైస్ సర్పంచ్ వర్రి వసంతరావు, మాజీ సర్పంచ్ పైల రామారావు , పైల చంద్ర , వార్డ్ మెంబర్స్ వర్రి వెంకటరమణ, రొంగల అప్పారావు, గొరుపూటి సన్యాసిరావు, చీపురుపల్లి శ్రీనివాసరావు, వర్రీ పరదేశి నాయుడు, డి ఎం ఎల్ నాయుడు, జివిస్ నాయుడు, ఆదర్శ మోటార్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ కూంద్రపు పరమేష్, చీపురుపల్లి పరశురాములు, గొరుపూటి ముత్యాల నాయుడు, బి విశ్వేశ్వర రావు, రొంగల రమణ, పైలా అచ్చం నాయుడు, కే కోటేశ్వరరావు, జి చంద్రశేఖర్, మరియు యూనియన్ సభ్యులు తానం గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

# వెన్నెల పాలెం లో ఘనంగా దేవి నవరాత్రు ఉత్సవాలు ప్రారంభం

**పరవాడ, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** దేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా పరవాడ మండలం వెన్నెలపాలెం గ్రామంలో స్థానిక రామాలయం వద్ద టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రివర్యులు, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో స్థానిక రామాలయం వద్ద సోమవారం శ్రీ దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. టిడిపి యువ నేత,రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు అమ్మవారి విగ్రహ ప్రతిష్ట లో పాల్గొని ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వెన్నెల ఏకుల అప్పారావు,మాజీ ఎంపీటీసీ పైల రతాల సన్యాసిరావు, లోకిరెడ్డి అభి నాయుడు,పైల ప్రసాద్,భోజంకి నాయుడు,గొంప మారునాయుడు,బండారు వీరునాయుడు,వాసిరెడ్డి ఈశ్వర్రావు,పైల వరలక్ష్మి,ఉప సర్పంచ్ వెన్నెల సన్యాసిరావు,పైల అప్పలనాయుడు( నవత), తదితర నాయకులు,గ్రామ పెద్దలు,యూత్ సభ్యులు, మహిళలు,భవానీలు పాల్గొన్నారు.



# నూకాలమ్మ ఆలయంలో ఘనంగా ప్రారంభమైన దేవీ నవరాత్రులు

**- ప్రత్యేక పూజలు పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 22 ,మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ మండపంలో గణపతి పూజ పుణ్యా వచనం దీక్ష సంకల్పం కలశ స్థాపన, అగ్ని ప్రతిష్ట, హోమాలు అమ్మవారు కుంకుమ పూజలు ప్రారంభించారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను జిల్లా కలెక్టర్ విజయకృష్ణ్ ప్రారంభించారు. ముందుగా ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ సహాయ కమిషనర్ సుధారాణి, ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ పీలా నాగశ్రీలు (గొల్ల బాబు) ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రులు మొదటి రోజు ఉచిత భోజనం విరాళ దాత దాడి ఆది శివ నూకరాజు, కాంద్రేగుల యోగ వినోద్ కుమార్ అన్న సమారాదాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో. ఆలయ ధర్మకర్తలు భక్తులు పాల్గొన్నారు.

# అర్జీదారుల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించరాదు

**- క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీలు పరిష్కరించాలి**

**- అర్జీల సమాచారం కోసం అర్జీదారులు 1 1 0 0 కాల్ చేసి తెలుసుకోవాలి**

**- పి.జి.ఆర్.ఎస్ కు 241 అర్జీలు**

**: కలెక్టర్ విజయ క్రిష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్:** ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.అర్.ఎస్.) లో వచ్చిన అర్జీలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, డిఆర్ఓ వై.సత్యనారాయణ రావు, ప్రత్యేక ఉప కలెక్టర్ (ఏ పీ ఐ ఐ సి) అనిత లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి సత్వరమె చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని అధికారులకు సూచించారు. అనంతరం పరిస్కారం కాని అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని ఆమె తెలిపారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని అర్జీల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా, తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. పి జి ఆర్ ఎస్ అర్జీలు జిల్లా అధికారి లాగిన్ లో ఉంటే జిల్లా అధికారి మండల అధికారి లాగిన్ లో ఉంటే మండల అధికారి నేరుగా క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లి, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నిర్ణిత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు, సమర్పించిన అర్జీల సమాచారం కోసం అర్జీదారులు తమ అర్జీల సమాచారం కోసం 1100 కాల్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ అర్జీదారులకు సూచించారు. ఈ రోజు జరిగిన పి.జి.అర్.ఎస్.లో 241 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బొంకుల దిబ్బ యూత్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రులు

పరవాడ ,సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్: బొంకులదిబ్బ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రులు మహోత్సవ సందర్భంగా



దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి , మాదుగుల, పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలికులు పైల శ్రీనివాసరావు , పరవాడ మాజీ సర్పంచ్ పైల అప్పారావు %o% నీలిమ దంపతులు చేతులు మీదుగా నిర్వహించడం జరిగింది. అనంతరం అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ దేవి నవరాత్రులు మహోత్సవ సందర్భంగా దుర్గ మాత ఆశీశులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు., దానిలో భాగంగా బొంకులదిబ్బ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గ దేవి లక్కీ డ్రా బుక్ ల ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఐ మల్లికార్జునరావు,పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు , మాజీ సర్పంచ్ చుక్క రాము నాయుడు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, మాజీ ఆర్ఇసిఎస్ చైర్మన్ చల్ల కనకరావు, వై.సి.పి యూత్ నాయకులు చీపురుపల్లి శ్రీనివాసరావు, పరవాడ వార్డ్ మెంబెర్లు పైల అప్పల నాయుడు సత్యవేణి, పైల వెంకట్రావు, వర్రీ లక్ష్మీ, పైల హరీష్, గెద్దం రామారావు, టి.డి.పి జిల్లా సాంస్కృతిక విభాగ అధికార ప్రతినిధి పైల రామచంద్రరావు, పైల రాధాకృష్ణ, బొద్దపు అయ్యబాబు, వర్రీ భాస్కరావు, పైల పైడం నాయుడు, పైల లక్ష్మణ రావు, చుక్క శివ , రెడ్డి భార్గవ్, పైల సురేష్, గండి నమో, గండి మహేష్, రెడ్డి చిన్న, బొంకులదిబ్బ యూత్ సభ్యులు , ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణా అరికట్టడంలో భాగంగా డ్రోన్ నిఘా

**- చెక్‌పోస్ట్ సిబ్బందికి అప్రమత్తం సూచనలు చేసిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా , ఐపీఎస్**



అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీతుహిన్ సిన్హా ఆదేశాల మేరకు గంజాయి అక్రమ రవాణా నిరోధానికి అనకాపల్లి జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. సోమవారం అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి తాటిపర్తి పోలీస్ చెక్‌పోస్ట్‌ను సందర్శించి సిబ్బందిని అప్రమత్తం చేశారు. అదే విధంగా గొలుగొండ పోలీస్ స్టేషన్ ఎస్సై ఎం.రామారావు భీమవరం చెక్‌పోస్ట్‌లో గంజాయి రవాణా నిరోధక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ సిబ్బందికి ప్రతి వాహనంపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలని, అనుమానాస్పద కదలికలపై నిశితంగా నిఘా పెట్టాలని సూచించారు. అదనంగా అక్రమ రవాణా మార్గాలను గుర్తించేందుకు డ్రోన్ సర్వైలెన్స్‌ను వినియోగించాలని జిల్లా ఎస్పీ ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పోలీసులు చట్టవ్యతిరేక కార్యకలాపాలను కఠినంగా అరికట్టి, ప్రజల భద్రతను కాపాడడమే తమ ప్రధాన ధ్యేయమని తెలిపారు.

### సాంకేతికతను ప్రజలకు చేరువ చేయాలని

# సీఎం చంద్రబాబు పిలుపు

**- పాలనలో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్**

**- సాంకేతికతతోనే ప్రజలకు పాలన మరింత చేరువ**

**-వాట్సప్ గవర్నెన్సు ద్వారా ఏపీలో 751 పౌరసేవలు**

**-విశాఖలో జరిగిన ఈ-గవర్నెన్సు జాతీయ సదస్సులో సీఎం చంద్రబాబు**



విశాఖ సిటీ, సెప్టెంబర్ 21, మేజర్‌న్యూస్: ప్రజా పాలనలో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అత్యంత ముఖ్యమైన అంశమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. విశాఖపులోని నవోటెల్ హోటల్ లో సోమ, మంగళ వారం రెండు రోజుల పాటు జరిగే 28వ ఈ గవర్నెన్స్ జాతీయ సదస్సును సిఎం ప్రారంభించారు. అనంతరం జరిగిన సదస్సులో మాట్లాడుతూ సాంకేతికతతోనే ప్రజలకు పాలను మరింత చేరువ చేసే అవకాశం ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. కేంద్ర ఐటీ సమాచార మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ ఈ-గవర్నెన్సు సభకు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సివిల్ సర్వీసెస్ -డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ థీమ్ తో జరుగుతుందన్నారు. ప్రభుత్వ శాఖల ద్వారా అందే పౌర సేవలను మరింత సమర్ధంగా నిర్వహించేందుకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ లాంటి సాంకేతికత కీలకమని సీఎం స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఐటీ, ఈ -గవర్నెన్సు అంశాలతో పాలనలో మార్పులు వచ్చాయని ముఖ్యమంత్రి అన్నారు. కమ్యూనికేషన్ సంస్కరణల ద్వారా ప్రజా జీవనంలోనూ విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని స్పష్టం చేశారు. సాంకేతికతను అందిపుచ్చుకుని గతంలోనే ఉమ్మడి ఏపీలో ఈ-సేవ, మీ-సేవ ద్వారా ప్రభుత్వ శాఖలు అందించే పౌర సేవలను ప్రజల దగ్గరకు తీసుకెళ్లామన్నారు. ఈ-ఫైల్స్, ఈ-కేబినెట్ లాంటి అంశాలతో వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఏర్పడిందన్నారు. ఈ వ్యవస్థలను అమలు చేసే సమయంలో సైబర్ సెక్యూరిటీ కూడా అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ఐటీతో వచ్చిన విస్తృత ప్రయోజనాలను అందిపుచ్చు కోగలుగుతున్నామని అన్నారు. ఈ ప్రక్రియను మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు మనమిత్ర వాట్సప్ గవర్నెన్సును అమలు చేస్తున్నామని సీఎం వివరించారు. మొత్తం 751 పౌరసేవల్ని వాట్సప్ ద్వారా పౌరులకు అందిస్తూ పాలనను వారి మొబైల్ ఫోన్ల వరకూ తీసుకెళ్లామని స్పష్టం చేశారు. మరోవైపు సాంకేతికత కారణంగా పొరుగు రాష్ట్రాలతోనూ పోటీ పెరిగిందని అన్నారు.

**దేశవ్యాప్తంగా సంజీవని ప్రాజెక్టు అమలుకు అవకాశం**

ఆంధ్రప్రదేశ్ లో ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలతో కలిసి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. క్వాంటం కంప్యూటర్ సేవలను ప్రభుత్వాలు, విద్య, వైద్య సంస్థలు వినియోగించుకునే అవకాశం ఉందని సీఎం సూచించారు. క్వాంటం వ్యాలీతో ఇక్కడ ఎకో సిస్టం ఏర్పాటు అవుతోందని తెలిపారు. క్వాంటం కంప్యూటర్లు, పరికరాల తయారీ సంస్థలు కూడా పెట్టుబడులతో ముందుకు వచ్చాయని ముఖ్యమంత్రి వివరించారు. టెక్నాలజీ పరంగా సేవలు, ఉద్యోగాలు, ఉత్పాదన తదితర రంగాలు కూడా వేగంగా మారుతున్నాయని ఈ పరిస్థితుల మధ్య వచ్చే 10 ఏళ్ల కాలం మన దేశానికి అత్యంత కీలకమని తెలిపారు. ప్రధాని మోదీ ఇచ్చిన స్వదేశీ ఉత్పత్తుల నినాదాన్ని స్వాగతిస్తున్నట్టు తెలిపారు. దానికి అనుగుణంగా దేశంలో తయారయ్యే ఉత్పత్తులు గ్లోబల్ బ్రాండ్స్ గా మారాలన్నారు. ఏపీలో వైద్య సేవలను టెక్నాలజీతో అనుసంధానం చేసే సంజీవని ప్రాజెక్టు చేపట్టామని ముఖ్యమంత్రి వెల్లడించారు. బిల్ గేట్స్ ఫౌండేషన్ తో కలిసి డిజిటల్ హెల్త్ రికార్డులను రూపొందిస్తున్నామని త్వరలో ఈ వ్యవస్థను మొత్తం దేశానికీ అమలు చేసేందుకు ఆస్కారం ఉందని అన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రజలకు ఏమేరకు ఈజ్ ఆఫ్ లివింగ్ ను చేరువ చేశామన్న అంశాన్ని దృష్టిలో ఉంచుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. గతంలో బీపీఓ విధానాన్ని అందిపుచ్చుకోవటం ద్వారా పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాయని ఇప్పుడు కొన్ని యాప్ ల ద్వారా వచ్చే ఆర్థిక ప్రయోజనాలు విదేశాలకు వెళ్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. దీనిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. టెక్నాలజీలో మరో కీలకమైన అంశంగా సెమికండక్టర్ల పరిశ్రమ పైనా దృష్టి పెట్టాలని అన్నారు. ఓ సెమీ కండక్టర్ పరిశ్రమను ఏపీకి కేటాయించటంపై ప్రధానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. సమీప భవిష్యత్తులో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్ సిటీ, మెడ్ టెక్ పార్కుల ద్వారా జాతీయ అభివృద్ధిలో ఏపీ కూడా ప్రధాన భాగస్వామి అవుతుందని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిజిటల్ ఏపీ సంచికను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ కె.విజయానంద్ తో పాటు కేంద్ర ఐటీ మంత్రిత్వశాఖ, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు



అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 22, మేజర్‌న్యూస్: గౌరీ పంచాయతన దేవస్థానం నందు గౌరీ సేవా సంఘం లో నూతన గా నిర్మించిన కర్రి రమేష్ కళావేదికను వర్తకసంఘం కార్యదర్శి కొణతాల లక్ష్మీనారాయణ (పెద్దబాబు) ప్రారంభించారు. అనంతరం కళావేదిక దాత కర్రి సన్యాసి నాయుడు ను పెదబాబు, ఆలయ సభ్యులు ఘనంగా సత్కరించారు. సామూహిక దంపతులచే శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్ , ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, ఆళ్ల ప్రసాద్ మరియు పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మొక్క జొన్న పంటలో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధ్యం

**- మొక్క జొన్న పంట కోత ప్రయోగాన్ని పరిశీలించిన విశాఖ పట్నం జాతీయ సీనియర్ గణాంక అధికారి డేవిడ్ రాజు.**



చింతపల్లి సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్: మొక్క జొన్న పంట పై మెలకువలు పాటించినట్లు యితే అధిక దిగుబడులు సాధించవచ్చునని విశాఖ పట్నం సీనియర్ జాతీయ గణాంక (స్టాటిస్టికల్) అధికారి ఎన్ డేవిడ్ రాజు అన్నారు.. సోమవారం చింతపల్లి మండ లంలో స్థానిక మండల వ్యవ సాయ అధికారి టి మధు సూదన రావు ఆధ్వర్యంలో చౌడుపల్లి గ్రామంలో పర్య టించారు. ఈ మేరకు మొక్క జొన్న పంట ప్లాట్ వెరిఫికేషన్, పంట కోత ప్రయోగాన్ని ఆయ న పరిశీలించారు. ఈ సంద ర్భం ఆయన మాట్లాడుతూ మొక్క జొన్న పంట సాగు లో రైతులు వ్యవసాయ అధికా రుల సలహాలు, సూచనలు పాటించాలని, తద్వారా పంట కు సంబంధించిన మెలకువలు పాటించాలన్నా రు. మొక్క జొన్న పంట సాగును 5 %క్ష% 5 ప్లాట్ విస్తీర్ణం లో సాగు చేయా లని సూచించారు.ఈ క్రమంలో ఎకరానికి 26.05 కిలోల విత్త నం వేసినట్లయితే సుమారుగా ఎకరానికి సుమారు 4,220 కిలోలు పంట దిగుబడి సాధిం చవచ్చునని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో చింతపల్లి ఏ ఎస్ ఓ జి రాంబాబు, ఎస్ బి ఐ ఇన్సూరెన్స్ సూపర్ వైజర్ ఆర్ శివ , వి హెచ్ ఏ, ఏ శోభన్ బాబు, రాజు, రైతు కంట వెంకట రమణ తో పాటు గ్రామస్తులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు